జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 25 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 229 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:10 AM , సూర్యాస్తమయం : 05:56 PM. దిన ఆనందాది యోగము : అమృత యోగము, ఫలితము: కార్యసిద్ధి , నూతన ఆభరణ వస్త్ర లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది

**ఐక్యరాజ్య సమితి పనితీరు అందుకు తగ్గట్లుగా లేదు**
**భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్**

న్యూఢిల్లీ,అక్టోబర్24(ప్రజాజ్యోతి): ప్రస్తుతం ప్రపంచం క్లిష్ట పరిస్థితుల్లోకి వెళ్తుందని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. ఐక్యరాజ్య సమితి నిర్ణయాలపై అసంతృప్తి వ్యక్తం

మిగతా1 2లో..

## ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా అదనపు కలెక్టర్లు

**తెలంగాణ ప్రభుత్వంమరో కీలక నిర్ణయం**

హైదరాబాద్,అక్టోబర్24(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వంమరో కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని జిల్లాల్లో అదనపు కలెక్టర్లని ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లు గా నియమిస్తూ రేవంత్‌రెడ్డి సర్కార్

మిగతా 2లో..



# కర్నూలు శివారులో ఘోర బస్సు ప్రమాదం

- మంటల్లో కాలి బూడిదయిన బస్సు
- ప్రమాదంలో 19 నిండు ప్రాణాలు బుగ్గి
- బైకును ఢీకొని తగులబడ్డ బస్సు
- ప్రమాదం గుర్తించని డ్రైవర్లు
- బతికిబయటపడ్డ 22మంది ప్రయాణికులు
- పలువురికి గాయాలు.. ఆస్పత్రిలో చికిత్స

కర్నూలు,అక్టోబర్24(ప్రజాజ్యోతి): శుక్రవారం తెల్లవారుజాము సుమారు 2-3 గంటల సమయం. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తోంది. తాము వెళ్లాల్సిన చోటుకి సురక్షితంగా చేరుకుంటామనే నమ్మకంతో ప్రయాణికులు అంతా గాఢ నిద్రలో మునిగిపోయారు. ఒక్కసారిగా అనుకోని ప్రమాదం.. బైక్‌ను ఢీకొనడంతో బస్సులో మంటలు చెలరేగాయి. ప్రయాణికులు తేరుకునేలోపే మంటలు వ్యాపించి పొగ కమ్మేసింది. ఏం చేయాలో పాలుపోని స్థితిలో బస్సులోని అద్దాలు పగలగొట్టి మిగతా 2లో..

**యాటకందని విషాదం..తెల్లవారు జామున ఏం జరిగిందో తెలుసుకునే లోపే 19 నిండుప్రాణాలు బుగ్గిగా మారాయి. నిద్రలోనే ప్రాణాలు హరీమన్నాయి. మంటల్లో బస్సు తగులబడుతోందన్న విషయం తెలిసే లోపు ప్రాణాలు అనంతవాయువుల్లో కలిశాయి. ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. మరెందరో ఆశలను బుగ్గి చేసింది. కర్నూలు జిల్లాలో జరిగిన ట్రావెల్ బస్సు దుర్ఘటన కనీవినీ ఎరుగని విషాదాన్ని నింపింది. బస్సుకు మంటలు అంటుకుని బూడిదయ్యింది. బస్సులోనే ఈ 19మంది సజీవ దహనం అయ్యారు. తాము ఎక్కిన బస్సే శ్మశానవాటికి అవుతుందని...అందులో తాము సజీవ దహనం అవుతామని ఊహించని ఘటన ఇది.**

# బతుకులు బుగ్గిపాలు

## ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

**మృతుల కుటుంబాలకు 2లక్షలు, క్షతగాత్రులకు 50వేల పరిహారం**

- కర్నూలు బస్సు దుర్ఘటనపై చంద్రబాబు సీరియస్
- ప్రమాదానికి నిర్లక్ష్యం కారణమైతే చర్యలు తప్పవు
- అధికారులు, మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్
- బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీపై చర్యలకు ఆదేశం

న్యూఢిల్లీ,అక్టోబర్24(ప్రజాజ్యోతి): కర్నూల్ జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం ఘటనపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ టూ బెంగళూరుకు వెళ్తోన్న కావేరీ ట్రావెల్స్ బస్సు చిన్నటేకూరులో బైకును ఢీకొనడంతో మంటలు చెలరేగాయి. ప్రమాదం సమయంలో బస్సులో 40 మంది మిగతా 2లో..

## కర్నూలు బస్సు ప్రమాదంలో ఇద్దరు టెక్కీల మృతి

**ఒకరు ఎపివాసి కాగా.. మరొకరు తెలంగాణ వాసి**
**ఇద్దరు అమ్మాయిలూ బెంగుళూరులో ఉద్యోగం**
**కర్నూలు జిల్లా బస్సు ప్రమాదం**
**మెదక్‌కు చెందిన తల్లీకూతుళ్ల దుర్మరణం**

హైదరాబాద్,అక్టోబర్24(ప్రజాజ్యోతి): కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదం తీవ్ర విషాదం నింపింది. ప్రమాదంలో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు మృతిచెందారు. ఏపీలోని బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం పూసపాడుకు చెందిన గన్నమనేని ధాత్రి (27), తెలంగాణలోని యాదాద్రి జిల్లా గుండాల మండలం వస్తకొండూరుకు చెందిన అనూషరెడ్డి చనిపోయారు. వీరిద్దరూ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తున్నారు.ధాత్రి ఇటీవల హైదరాబాద్‌లోని పెదనాన్న మిగతా 2లో..




# జూబ్లీహిల్స్ బరిలో 58మంది

**తుది జాబితా ప్రకటించిన ఎన్నికల అధికారి**
**నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు**

హైదరాబాద్,అక్టోబర్24(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక బరిలో అభ్యర్థుల తుది జాబితా ఖరారైంది. నవంబర్ 11న పోలింగ్ జరిగే ఉప ఎన్నికలో 58 మంది అభ్యర్థులు పోటీపడుతున్నట్లు రిటర్నింగ్ అధికారి సాయిరాం ప్రకటించారు. మొత్తం 211 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 81 మంది అభ్యర్థులు అర్హత పొందారు. వారిలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, పలువురు స్వతంత్రులు మొత్తం 23 మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా.. 58 మంది పోటీలో ఉన్నట్లు ఆర్వో వెల్లడించారు. ఇంత మంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి. 2009 ఎన్నికల్లో 13 మంది, 2014 ఎన్నికల్లో 21 మంది, 2018 ఎన్నికల్లో 18 మంది పోటీపడగా.. 2023లో జరిగిన మిగతా 2లో..

## రాజన్న హుండీ ఆదాయం రూ.2 కోట్ల 19 లక్షలు

వేములవాడ,అక్టోబర్24(ప్రజాజ్యోతి): రాజరాజేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం భారీగా వచ్చింది. 36 రోజుల హుండీ ఆదాయం రూ.2 కోట్ల 19 లక్షల 35 వేల 165 రూపాయలు వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. 124 గ్రాముల బంగారం, 10 కిలోల 500 గ్రాముల వెండి వచ్చినట్టు వెల్లడించారు.ఆలయ ఓపెన్ స్లాబ్ లో పోలీసు భద్రత నడుమ అధికారులు, సిబ్బంది హుండీ ఆదాయం లెక్కించారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని దర్శించుకునేందుకు తెలంగాణతో పాటు మిగతా 12లో..

## అంగన్‌వాడీ కేంద్రాలకు సక్రమంగా సరకులు

**సంక్షేమశాఖ అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు**

హైదరాబాద్, అక్టోబర్24(ప్రజాజ్యోతి): అంగన్వాడీ కేంద్రాలకు సరకుల సరఫరా నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని మంత్రి సీతక్క ఆదేశించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి సీతక్క శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా

మిగతా 12లో..



## గురుపురబ్ ఉత్సవానికి సీఎం రేవంత్‌కు ఆహ్వానం

హైదరాబాద్,అక్టోబర్24(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన పంజాబ్ మంత్రులు సంజీవ్ అరోరా, గుర్మీత్ సింగ్ ఖుడియన్‌లు కలిశారు. పంజాబ్‌లో జరిగే 350వ 'గురుపురబ్' ఉత్సవానికి పంజాబ్ ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రుల ప్రతినిధి బృందం ఆహ్వానం అందచేసింది. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తదితరులు ఉన్నారు. మంత్రుల బృందానికి సిఎం స్వాగతించి శాలువా కప్పి సన్మానించారు.

## నిరుద్యోగుల ప్రశ్నలకు సమాధానం చెప్పగలవా?

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గట్టిగా బుద్ధిచెప్పాలి**
**బాకీ కార్డు విడుదల సందర్భంగా హరీష్ విమర్శలు**

# సెక్యూరిటీ లేకుండా చిక్కడపల్లికి రాగలవా?

హైదరాబాద్,అక్టోబర్24(ప్రజాజ్యోతి): సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే పోలీసులు లేకుండా ఒక్కసారి అశోక్‌నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి రావాలని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. బట్టలూడదీసి ఊడగొడుతారని అంటే ఘాటుగా హరీశ్‌రావు హెచ్చరించారు. కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి మిగతా 2లో..




## సాహితీ ఇన్‌ఫ్రా ఆస్తులు ఈడీ అటాచ్

హైదరాబాద్,అక్టోబర్24 (ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లోని సాహితీ ఇన్‌ఫ్రా ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ జప్తు చేసింది. రూ.12.65 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసిన చేసింది. ఫ్రీలాంచ్ ఆఫర్ పేరుతో సాహితీ ఇన్‌ఫ్రా మోసం చేసినట్లు గుర్తించిన అధికారులు.. కంపెనీ

మిగతా 12లో..

## సీఎం రేవంత్‌తో నారా రోహిత్ భేటీ

**పెళ్లికి ఆహ్వానిస్తూ పత్రిక అందచేత**



హైదరాబాద్,అక్టోబర్24(ప్రజాజ్యోతి): టాలీవుడ్ యంగ్ హీరో నారా రోహిత్ బ్యాచిలర్ లైఫ్ కు గుడ్ బై చెప్పనున్నారు. తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతున్నారు. నటి శిరీష లేళ్లతో వివాహ బంధంలో అడుగుపెట్టనున్నారు. నారా కుటుంబంలో పండుగ వాతావరణం నెలకొంది. పెళ్లి పనుల్లో బిజీగా ఉన్న మిగతా 12లో..

# సంపాదకీయం

## బంగారం ధరలను నిర్ణయించేదెవరు ?

బంగారం ధరలను ఎవరు నిర్ణయిస్తారు..ఇది అతి పెద్ద ప్రశ్న. సామాన్యుల నుంచి అసామాన్యుల వరకు ఉన్న భేతాళ ప్రశ్న. పెట్టుబడులు పెడుతూ పోతుంటే..అమ్మకాలు పెరిగితే ధరలు తగ్గాలి. కానీ తగ్గడం లేదు. ఇటీవల ఒక్కరోజులో 9వేలు తగ్గిందని తెగ ప్రచారం చేశారు. కానీ ఎంత పెరిగితే 9 వేలు తగ్గిందో చెబితే బాగుండేది. నిజానికి ఇప్పటికే సామాన్యులు వన్ గ్రామ్ గోల్డ్‌పై మోజు పెంచుకున్నారు. గిల్టు నగలకు ప్రాధన్యం పెరిగింది. బంగారంతో పోలిస్తే దీనిని అట్టే గుర్తించలేం. ప్రపంచ వ్యాప్తంగా బంగారం నిల్వలు, పెరుగుదలపై అన్నీ భేతాళ కథలే వినిపిస్తున్నాయి. నిజానికి బంగారం మీద మోజు తగ్గించుకుంటే జీవితాలు బగుపడతాయి. బంగారంపై పెట్టే పెట్టుబడులు ఇతరత్రా రంగాలపై పెడితే మంచిది. బంగారం ధరలు పెరగడం వల్ల మనిషి ప్రాణ్యాలకు విలువ లేకుండా పోతోంది. తులం బంగారం మెడలో వేసుకుని వెళ్లినా పుటుక్కున చంపేసి లాక్కెళ్లుతున్నారు. ఇటీవల వరుసగా జరిగిన ఘటనలు చూస్తుంటే బంగారం ధరలు పెరగడంతో దొంగలు ప్రాణాలు తీయడానికి కూడా వెనకాడడం లేదు. బంగారం, వెండి ఏది ఉన్నా ప్రాణాలమీదకు రావడం ఖాయం. బంగారం, వెండి ధరలు ఇలా అనూహ్యంగా పెరుగుతూ పోతుంటే సామాన్యులు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టక తప్పడం లేదు. బంగారానికి వన్ గ్రామ్ గోల్డ్ ఆర్నమెంట్లు వచ్చినట్లే ..వెండిలో జర్మన్ సిల్వర్ అందుబాటులోకి వచ్చింది. ఇది కూడా ఎవరు గుర్తించలేరు. అచ్చు వెండిలాగే ఉంటుంది. ఇప్పుడు పెళ్లిళ్లు పేరంటాల్లో జర్మన్ సిల్వర్ తళుక్కుముంటోంది. ఫోటో గ్రఫీ కోసం వన్ గ్రామ్ గోల్డ్ నగలు మెరిసిపోతున్నాయి. ప్రజలు తమవల్ల కానప్పుడు వ్యామోహం తగ్గించుకుంటారనడానికి ఈ రెండు లోహాల వాడకాన్ని గుర్తించవచ్చు. అయితే భారతదేశంలో బంగారం ధరలు గతంలో ఎప్పుడూ లేనంతగా మరొకసారి చరిత్ర సృష్టిస్తున్నాయి. ఆగస్టు నుండి బంగారం ధరలు ప్రతివారం మూడు నుండి నాలుగుసార్లు కొత్త రికార్డులు సృష్టిస్తూ, ఆకాశాన్నంటుతున్నాయి. వరుసగా ధరల పెరుగు దలతో బంగారం ధరలు ఆల్‌టైమ్ హైని తాకాయి. అంతర్జాతీయంగా పెరుగుతున్న జియోపాలిటికల్ ఉద్రిక్తతలు, అమెరికా–చైనా వాణిజ్య యుద్ధం ప్రభావం, అలాగే అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ పెట్టుబడి దారుల నమ్మకంపై దెబ్బతీస్తున్నాయి. ఈ నేపథ్యంలో బంగారం, వెండి ధరల కదలికలపై అందరి చూపు పడింది. భారతదేశంలో బంగారం ధరల నిరంతర పెరుగుదల అంతర్జాతీయ మార్కెట్‌లోనూ గోల్డ్ రేట్ల పెరుగుదలతో సమాంతరంగా కొనసాగుతోంది. పెట్టుబడిదారులు భద్రతా ద్రవ్యంగా బంగారాన్ని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. దీపావళి వారంలో రికార్డు స్థాయిలను తాకిన తర్వాత, అక్టోబర్ 24న భారతదేశంలో బంగారం మరియు వెండి ధరలు కొంత తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లలో లాభాల బుకింగ్,డాలర్ బలపడటం వల్ల ధరల్లో స్వల్ప సవరణ కనిపించింది. బంగారం మరియు వెండి ధరలు పరిశీలిస్తే తాజాగా 24 క్యారెట్ బంగారం గ్రాముకు 12,507, 22 క్యారెట్ బంగారం గ్రాముకు 11,464, 18 క్యారెట్ బంగారం గ్రాముకు 9,380 గా ఉంది. వెండి కిలో ధర 1.59 లక్షలుగా నమోదైంది. దీపావళి ర్యాలీ తర్వాత ఇది మార్కెట్ సాధారణ సవరణగా పరిగణించబడుతోంది. మొత్తంగా బంగారం ధరల పెరుగుదల ఇప్పుడు కొందరికి ఆనందంగానూ ఉంది. తరతరాలుగా ఇంట్లో మూలుగుతున్న బంగారం ఉన్న వాళ్లకు ఇదో ఆస్తిగా నిలుస్తోంది. తులం బంగారంపై బ్యాంకులు కూడా 70 నుంచి 80 వేల వరకు రుణాలను ఇస్తున్నాయి. సామాన్యులకు దూరమవుతున్న బంగారం సంపన్నులకు చేరువవుతోందని చెప్పలేం. ఇప్పుడు కనీవినీ ఎరుగని రీతిలో పసిడి ధరలు రికార్డుల్ని తిరగ రాస్తోంది. దేశీయ మార్కెట్లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు,పండగ, పెళ్లిళ్ల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తాంది. బుధవారం నాడు హైదరాబాద్లో రూ.1.30 లక్షలు దాటింది. మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3వేలు ఎగబాకింది. ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రస్తుత పరిస్థితుల్లో బంగారం మీద పెట్టే పెట్టుబడులకు మంచి భద్రత ఉందన్న మాట ఎవరూ కాదనలేరు. అలాగని బంగారం పెరుగుతుందో పెరగదో, ఒక వేళ తగ్గుతుందా, ఎలాంటి పరిస్థితుల్లో తగ్గుతుంది, ఎప్పుడు జాగ్రత్త పడాలి, ఎలా జాగ్రత్త పడాలన్న అంశాలపై పూర్తి అంచనా, విశ్లేషణలు అవసరం. ఎందుకంటే ఒక్కోసారి మనం కొన్న ధరలు అలాగే ఉంటాయని అనుకోవడానికి లేదు. ఏ క్షణమైనా ధమాల్ మని అనవచ్చు. అప్పుడే బంగారం లాంటి నిర్ణయాలు తీసుకోవచ్చు. వీటిపై ఎవరూ ఏమీ చెప్పలేకపోతున్నారు. బంగారం ధర పెరుగుతుందనో, తగ్గుతుందనో ఊహించడమంటే అదొక లాటరీగానే భావించాలి. మార్కెట్ విశ్లేషకుల అంచనా కూడా ఇదే. కొందరైతే సోషల్ మీడియాలో వస్తున్న కొన్ని విశ్లేషణలు గమనిస్తే కిలో బంగారం ఖరీదు బాగా తగ్గుతుందంటున్నారు. కనుక అంతవరకు ఆగితేమంచిదని విశ్లేషిస్తున్నారు. ఒకవేళ తగ్గితే ఆడవారికి ఊరటే. మరో పక్కన ఆకాశం పైకెగురుతున్న ధర నేలచూపులు చూసే అవకాశమే ఉందని, అంతర్జాతీయ స్థాయిలో మార్పులు వస్తే తగ్గడం ఖాయమంటున్నారు. ప్రధానంగా దుబాయ్ వంటి అరబ్ దేశాలలో, భారతదేశంలో మహిళలు బంగారాన్ని ఆభరణాలుగా చేయించుకుని ధరించేందుకు మోజు పడ తారు. అలా బంగారాన్ని దాచుకున్న వాళ్ళకి ఇప్పుడు అనూహ్యంగా ధనం వచ్చి చేరినట్లే. ఎందుకంటే కాస్త బంగారం ఉన్నా ప్రత్యామ్నాయ పెట్టుబడులకు ఉపయోగపడుతున్నాయి. వాటిపై బ్యాంకు రుణాలి స్తున్నాయి. మానవారి అవసరాలు తీరుతున్నాయి. ఏదైనా వ్యాపారాల్లో పెట్టుబడి పెట్టాలన్నా వారిని బంగారమే నిలబడుతోంది. అమెరికా షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, యూఎస్ చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణామాలతో బంగారంలో పెట్టుబ డులకు మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమం లోనే గోల్డ్ వెండికి గిరాకీ విపరీతంగా ఉంటోందని విశ్లేషణలు వస్తున్నాయి. భౌతిక రాజకీయ ఆర్థిక అనిశ్చిత పరిస్థితుల కారణంతో ఈ ఏడాది ఇంతవరకు బంగారం ధర 67 శాతం పెరిగింది. మార్కెట్ అనిశ్చితులు ఇలాగే ఉంటే బంగారం మోజు తగ్గించుకోవడమే శ్రేయస్కరం. ఒకప్పుడు షేర్ మార్కెట్ మీద ఇలాంటి అంచనాలతో జనం పెట్టుబడిపెట్టేవారు. అలా పెట్టుబడి పెట్టి మోసపోయిన వారూ ఉన్నారు. కాబట్టి ఈ పెరుగుదలతో ఆనందపడరాదు. మోసపోరాదు.

## కర్నూలు బస్సు ప్రమాదంలో ఇద్దరు టెక్కీల మృతి

మొదటిపేజీ తరువాయి..

ఇంటికి వచ్చారు. అక్కడి నుంచి బెంగళూరు వెళ్లేందుకు గురువారం రాత్రి వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ఎక్కి ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. విషయం తెలుసుకున్న ధాత్రి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మృతురాలి తల్లి వాణి, బంధువులు సంఘటనా స్థలానికి బయలుదేరి వెళ్లారు. ధాత్రి మృతికి పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. యాదాద్రి జిల్లాకు చెందిన అనూషరెడ్డి దీపావళికి స్వగ్రామానికి వచ్చి గురువారం రాత్రి బెంగళూరుకు బయల్దేరారు. ఖైరతాబాద్‌లో బస్సు ఎక్కి ఈ దుర్ఘటనలో మృతిచెందారు. అనూష మృతితో ఆమె తల్లిదండ్రులు కన్నీమున్నీరవుతున్నారు. బస్సు ప్రమాదంలో మృతిచెందిన మరికొందరిని గుర్తించాల్సి ఉంది. ఈ ప్రమాదంలో తెలంగాణలోని మెదక్ జిల్లాకు చెందిన తల్లీకుమార్తె కూడా మృతిచెందారు. మృతులను శివ్వాయిపల్లికి చెందిన సంధ్యారాణి (43), చందన (23)గా పోలీసులు వెల్లడించారు. కుమార్తె చందనను బెంగళూరులో డ్రాప్ చేసేందుకు సంధ్యారాణి వేమూరి కావేరి బస్సు ఎక్కింది. బెంగళూరులోని ఓ ప్రైవేట్ కంపెనీలో చందన ఉద్యోగం చేస్తోంది. సంధ్యారాణి.. తన భర్త ఆనంద్‌కుమార్‌తో కలిసి మస్కట్‌లో ఉంటున్నారు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా కుమార్తె చందన జాబ్ చేస్తున్నారు. అయితే పెళ్లి వేడుక కోసం సంధ్యారాణి దంపతులు గ్రామానికి వచ్చారు. బిజినెస్ దృష్ట్యా ఆనంద్‌కుమార్ వారం రోజుల క్రితం తిరిగి మస్కట్ వెళ్లిపోయారు. సంధ్యారాణి వెళ్లాల్సి ఉండగా.. ఆమెకు జ్వరం వచ్చింది. జ్వరం తగ్గాకా వెళదామని ఆమె నిర్ణయించుకుని తన ప్రయాణాన్ని ఆపేశారు. కుమార్తెను బెంగళూరులో విడిచిపెట్టి మస్కట్ వెళ్లాలనుకున్నారు. ఈ క్రమంలో బస్సులో వెళ్తుండగా ఊహించని ప్రమాదం ఎదురైంది.

## ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

మొదటిపేజీ తరువాయి..

ప్రయాణికులు ఉండగా, అందులో బైకర్‌తో పాటు 20మంది చనిపోయినట్లు సమాచారం. ఘటనలో బస్సు పూర్తిగా దగ్ధమైంది.అయితే, బస్సు ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ. 50వేల చొప్పున పరిహారం ప్రకటించారు. బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా స్పందించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ ఘటనపై



విచారం వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలిపారు. క్షతగాత్రులు వేగంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు వెల్లడించారు. ఘటన నేపథ్యంలో.. ఇతర రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు, అధికారులతో సమగ్ర విచారణకు ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల వివరాలు గుర్తించి కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో బస్సుల సాంకేతిక తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాదానికి గురైన ప్రైవేటు బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదికను కోరారు.అన్ని జిల్లాల్లో బస్సుల్లో సాంకేతిక తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖకు ఆదేశాలు జారీచేశారు. ప్రమాదానికి కారణం.. నిర్లక్ష్యమని తేలితే కఠిన చర్యలు తప్పవని ట్రావెల్స్ బస్సు యాజమాన్యానికి సీఎం హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రాధాన్యత, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం త్వరితగతిన అందిస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితి సమీక్షిస్తున్నారని సీఎంకు తెలియజేశారు మంత్రి. అలాగే ప్రమాదానికి గురైన ప్రైవేట్ బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల భద్రతపై ఎలాంటి రాజీ ఉండదని సీఎం చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# బ్రతుకులు బుగ్గిపాలు

మొదటిపేజీ తరువాయి..

కొందరు కిందకు దూకేశారు. మరికొందరు బస్సులోనే అగ్నికి ఆహుతైపోయారు. కర్నూలు శివారు చిన్నటేకూరులో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ దారుణమైన ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపింది. లీక్ అవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు తేరుకొని హాహాకారాలు చేస్తూ కొందరు బయటపడగా, పలువురు మంటల్లోనే చిక్కుకున్నారు.. పోలీసులకు సమాచారం రావడంతో



భయానకమైన ఘటనా స్థలి దృశ్యాలు ప్రమాద స్థాయిని కళ్లకు కడుతున్నాయి. కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం తెలుగు రాష్ట్రాలను ఉలిక్కిపడేలా చేసింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగాయి. కర్నూలు శివారు చిన్నటేకూరులో జాతీయ రహదారి 44పై శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో ఇద్దరు డ్రైవర్లు, 41 మంది ప్రయాణికులు కలిపి మొత్తం 43 మంది ఉన్నారు. వీరిలో 19 మంది సజీవ దహనం కాగా.. 22 మంది స్వల్పగాయాలతో బయటపడ్డారు. డ్రైవర్లలో ఒకరు పరారవగా.. మరొకరు పోలీసుల అదుపులో ఉన్నారు. బస్సు బైక్‌ను బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బస్సు ఢీకొన్న తర్వాత ద్విచక్రవాహనదారుడు కిందపడిపోయాడు. బైక్ మాత్రం బస్సు కిందకు చొచ్చుకుపోయింది. ఆ సమయంలో బైక్‌లోని పెట్రోల్ హుటాహుటిన అక్కడికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించారు. బస్సు మొత్తం పూర్తిగా కాలిపోయింది. ప్రయాణికుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం నుంచి రామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీలక్ష్మి, నవీన్‌కుమార్, అఖిల్, జష్మిత, అకీర, రమేష్, జయసూర్య, సుబ్రహ్మణ్యం బయటపడ్డారు. హిందూపూర్‌కు చెందిన నవీన్ అనే యువకుడు బస్సు ప్రమాదంలో గాయాలైన వారిని ఆరుగురిని తన కారులో కర్నూలు ఆసుపత్రికి తరలించారు. పుట్టపర్తి నుంచి హైదరాబాద్‌కు వస్తున్న హైమారెడ్డి బస్సులో మంటలు చెలరేగడాన్ని చూసి ఆగారు. పోలీసులకు ఆమె సమాచారం అందించడంతో వెంటనే వారు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

## ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది

మొదటిపేజీ తరువాయి..

చేశారు. దాని నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యాలను ప్రతిబింబించలేవని వ్యాఖ్యానించారు. ఈక్రమంలో యూఎన్‌లో అంతా సరిగా లేదన్నారు. ఐరాసలో అర్థవంతమైన సంస్కరణలు జరగాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది అత్యవసరమైనప్పటికీ.. యూఎన్‌లో మార్పులు జరిగేలా ఆ సంస్కరణలు ఉండాలన్నారు. ఐరాసకు భారత్ ఎప్పుడూ బలమైన మద్దతుదారుగానే ఉంటుందని.. అలాగే కొనసాగుతుందని తెలిపారు. కానీ.. యూఎన్ నిర్ణయాలు దాని సభ్యత్వాన్ని, ప్రపంచ ప్రాధాన్యాలను ప్రతిబింబించవని వ్యాఖ్యానించారు. ఐరాస 80వ వార్షికోత్సవం నేపథ్యంలో పోస్టల్ స్టాంపు విడుదల చేసిన సందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడారు. వివాదాల యుగంలో శాంతి అనేది అవసరమని జై శంకర్ పేర్కొన్నారు. ఇటీవల మైనారిటీల రక్షణకు, భావ ప్రకటన, మీడియా స్వేచ్ఛా హక్కులు కాపాడేందుకు భారత్ సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలంటూ ఐరాస మానవ హక్కుల కమిషన్ ప్రస్తుత ఛైర్మన్‌గా ఉన్న స్విట్జర్లాండ్ వ్యాఖ్యానించింది. దీనికి భారత్ దీటుగా బదులిచ్చింది. ఆ దేశం జాత్యహంకారం, క్రమబద్ధమైన వివక్ష, విదేశీయులపై విద్వేషం వంటి అంతర్గత సవాళ్లను ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రస్తావించింది. ముందు వాటిని పరిష్కరించుకోవడంపై దృష్టిపెట్టాలని సూచించింది. మరోవైపు.. పహల్గాంలో పౌరులపై జరిగిన ఉగ్రదాడిని ప్రపంచవ్యాప్తంగా ఖండించినప్పటికీ.. పాకిస్థాన్ తన వక్రబుద్ధిని మార్చుకోలేదు. యూఎన్ సమావేశాల్లో పదేపదే కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించడంతో పాటు భారత్‌పై నిందలు మోపే ప్రయత్నాలు చేస్తుంది. అయితే, భారత్ వీటిని ఎప్పటికప్పుడు తిప్పికొడుతుంది. ఈ పరిణామాల నేపథ్యంలో జై శంకర్ తాజా వ్యాఖ్యలు చేశారు. ఇక, గురువారం యూఎన్‌లో జరిగిన సమావేశాల్లో పాక్ దౌత్యవేత్తలు ఉగ్రవాదులను స్వాతంత్ర్య సమరయోధులుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. అయితే, భారత్ వీటిని తీవ్రంగా వ్యతిరేకించింది.

## ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా అదనపు కలెక్టర్లు


మొదటిపేజీ తరువాయి..

ఉత్తర్వులు జారీ చేసింది. జాయింట్ కలెక్టర్ పదవి రద్దు చేసి.. కొత్త బాధ్యతలని అదనపు కలెక్టర్లకు అప్పగించింది. ఈ క్రమంలో అడవి భూసర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్‌మెంట్ పనులు వీరి పరిధిలోకి రానున్నాయి. 1967 ఫారెస్ట్ యాక్ట్ కింద ఉత్తర్వులు జారీ చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ పర్యవేక్షణలో అమలు చేయనుంది. అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించింది.

## జూబ్లీహిల్స్ బరిలో 58మంది

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల్లో 19 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. వారిలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. అయితే, ఆయన మరణంతో ఉప ఎన్నిక రావడంతో ఈసారి పోటీలో ప్రధాన పార్టీలతోపాటు పెద్ద సంఖ్యలో స్వతంత్రులు, విద్యార్థి సంఘాల నాయకులు, రైతులు బరిలోకి దిగారు. పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలవ్వడం చర్చనీయాంశంగా మారింది. నామినేషన్ల పరిశీలనతోపాటు ఉపసంహరణ వరకు క్షణక్షణం ఉత్కంఠను రేకెత్తిస్తున్న ఈ ఉపఎన్నికలో చివరకు 58 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.
పలువురు అభ్యర్థులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను తమ ఉద్యమానికి వేదికగా మలచుకునేందుకు, తమ సమస్యలను ఫోకస్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వివిధ కారణాలు పేర్కొంటూ నామినేషన్లు దాఖలు చేశారు. దాఖలుకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు, ఇతరులు రూ.10 వేలు చెల్లించిమరీ నామినేషన్లు వేశారు. ప్రధానంగా ప్రాంతీయ రింగు రోడ్డు భూసేకరణ నిర్వాసితులు ప్రభుత్వ తీరును



నిరసిస్తూ.. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వేశారు. 12 మంది ప్రస్తుతం రంగంలో ఉన్నారు. యాచారం ఫార్మాసిటీ భూ నిర్వాసితులు 10 మంది దాఖలు చేశారు. తగిన పరిహారం ఇవ్వలేదని, భూములు తిరిగి అప్పగించాలనేది వారి డిమాండ్. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఒక సామాజిక వర్గం తరఫున 10 మంది నామినేషన్ వేశారు. ఉద్యోగ నియామక ప్రకటనలు లేవని నిరసిస్తూ నిరుద్యోగ జేఏసీ తరఫున 13 మంది నామినేషన్లు సమర్పించారు. పింఛన్లు సక్రమంగా రావడం లేదని పెన్షన్‌దారుల తరఫున 9 మంది సీనియర్ సిటిజన్లు నామినేషన్లు వేశారు. తెలంగాణ ఉద్యమకారుల తరఫున ఒకరు సమర్పించారు. ఇదిలావుంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాను జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ ప్రకటించారు. ఉపఎన్నికపై శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 2,08,561 మంది పురుషులు, 1,92,779 మంది మహిళలు. ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత జూబ్లీహిల్స్‌లో 2,383 మంది ఓటర్లు పెరిగారు. తనిఖీల్లో భాగంగా ఇప్పటి వరకు రూ.2.84 కోట్లు స్వాధీనం చేసుకున్నాం. రూ.3.69 లక్షల విలువ చేసే 512 లీటర్ల మద్యం పట్టుబడింది. ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు ఉన్నందున ఒక్కో పోలింగ్ బూత్‌లో.. నాలుగు బ్యాలెట్ యూనిట్స్, ఒక వీవీ ప్యాట్ వినియోగిస్తాం అని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

## సెక్యూరిటీ లేకుండా చిక్కడపల్లికి రాగలవా?

మొదటిపేజీ తరువాయి..

హరీశ్ రావు మాట్లాడారు. ఇచ్చిన మాట నిలుపుకో అని బాకీ కార్డులు రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాయి. ఎన్నికల ముందు వేడుకున్నడు, వాడుకున్నడు. అధికారంలోకి వచ్చాక వదిలేసారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో అశోక్ నగర్, సరూర్ నగర్ స్టేడియంలో మీటింగులు పెట్టించారు. ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అని మాయ మాటలు చెప్పారు. మోసం చేసారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు గానీ, రెండు నెలల ముందే మద్యం నోటిఫికేషన్లు ఇచ్చిండు. జాబ్ క్యాలెండర్ అని జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేసారు. జాబ్ క్యాలెండర్‌లో చెప్పినట్లు ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చారా రేవంత్ రెడ్డి. 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ బోగస్. రాజీవ్ యువ వికాసం వికసించకముందే వాడిపోయింది. జూన్ 2 నాడు 5 లక్షల మంది నిరుద్యోగులకు యువ వికాసం కింద సాయం చేస్తం అన్నడు. మాటలు బోగస్ హామీలు బోగస్ అయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించేందుకు మీ చేతిలో అవకాశం ఉంది. కొంతమంది నిరుద్యోగులు కూడా నామినేషన్లు వేసారు. కాంగ్రెస్ పార్టీని చిత్తుగా జూబ్లిహిల్స్‌లో ఓడించాలె. ఆనాడు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు బస్సు యాత్ర చేసారు. కాంగ్రెస్‌కు సురుకు పుట్టాలంటే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు నిరుద్యోగులు దండు కట్టాలె. నిరుద్యోగ యువకులే కాంగ్రెస్‌ను ఓడించారనే విషయం రాహుల్ గాంధీకి అర్థం కావాలె. తనతప్పు తాను తెలుసుకునేందుకు మనం కాంగ్రెస్‌ను ఓడించాలె అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. విద్యా శాఖ మంత్రిగా, మున్సిపల్ మంత్రిగా, హోం మంత్రిగా, ముఖ్యమంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యాడని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. కలెక్షన్ల మంత్రిగా, వసూళ్ల మంత్రిగా మాత్రం పాస్ అయిపోయిండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.జీవో 29, జీవో 55పై నేను ఆనాడు అసెంబ్లీలో గట్టిగా మాట్లాడాను. భట్టి గారు దళిత మంత్రిగా ఉన్నారు మీరైనా పట్టించుకోండి అంటే పట్టించుకోలేదు. జాబులు నింపండి అంటే జేబులు నింపుకుంటున్నరు. గల్లా పెట్టెలు నింపుకుంటున్నరు. విద్య రాని వ్యక్తి విద్య శాఖ మంత్రి. అతి ఎక్కువ క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తి హోం మంత్రిగా ఉన్నారని హరీశ్‌రావు విమర్శించారు. మా ప్రభుత్వం టీఎస్ ఐపాస్ ద్వారా పెద్ద ఎత్తున




పెట్టుబడులను ఆకర్షించింది. నేడు ఈ ప్రభుత్వం మంత్రులు, ముఖ్యమంత్రి గన్నులు పెట్టి బెదిరిస్తున్నరు. రేవంత్ రెడ్డి గన్ ఇచ్చి పంపించాడు అని మంత్రి కుమార్తె చెప్పింది. ఐఏఎస్ ఆఫీసర్ వీఆర్‌ఎస్‌తో మధ్యలోనే వెళ్లిపోతున్నడు. లక్షా 64వేల ప్రభుత్వ ఉద్యోగాలను బిఆర్ఎస్ ఇచ్చింది. గ్రూప్ 1, గ్రూప్ 2 ఆలస్యం అయ్యింది. 5 శాతం లోకల్ రిజర్వేషన్ సాధించాం. నోటిఫికేషన్లు ఇచ్చింది బిఆర్ఎస్, పరీక్ష పెట్టింది బిఆర్ఎస్, ఫిజికల్ టెస్టు పెట్టింది బిఆర్ఎస్, ఎంపిక చేసింది బిఆర్ఎస్. నియామకపత్రాలు ఇచ్చింది రేవంత్. దీంతో 60వేల ఉద్యోగాలు ఇచ్చినా అని ప్రచారం చేసుకుంటున్నడు రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు మండిపడ్డారు. అందులో 15400 ఎస్సై కానిస్టేబుల్ నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. 9 వేల గురుకులాల ఉద్యోగాల నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. 8 వేల గ్రూప్ 4 నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. హెల్త్ డిపార్టుమెంట్‌లో 7 వేల ఉద్యోగాలు ఇచ్చింది బిఆర్ఎస్. జేఎల్ 1300, ఆరు వేల టీచర్ల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. అచ్చంగా కాంగ్రెస్ నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేసింది కేవలం 10 వేల ఉద్యోగాలు మాత్రమే అని హరీశ్‌రావు పేర్కొన్నారు.వెంటనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మేం హామి ఇస్తున్నాం. అసెంబ్లీ వేదికగా మీకోసం పోరాటం చేస్తం. మొన్న అడిగితే ఒక్కటే నాడు అసెంబ్లీ పెట్టి పారిపోయిండు. అసెంబ్లీ పెట్టడానికి కూడా భయమే. జెన్కో, జీపీవో, పోలీసు, డిప్యూటీ సర్వేయర్, ఇతర గ్రూప్స్ నోటిఫికేషన్ల కోసం బిఆర్ఎస్ పోరాటం చేస్తుంది. అన్ని జిల్లా కేంద్రంలో బాకీ కార్డులు పెట్టి యువతను ఏకం చేస్తం. ప్రత్యక్ష పోరాటం బిఆర్ఎస్ చేస్తుంది. మీకు అండగా ఉంటది అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## ఎస్టిపిపికి చేసిన సేవలు మరువలేనివి

### - ప్రభాకర్ రావుకు ఘన సన్మానం



**జైపూర్, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** ఇటీవలి సింగరేణి బదిలీలలో భాగంగా ఎస్టిపిపి (సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్) డిజిఎం (ఐఈడి) ఎం.ప్రభాకర్ రావు ఇల్లందు ఏరియాకు బదిలీపై వెళ్తుండగా, ఆయనకు ఎస్టిపిపి అధికారులు, ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి , జిఎం ఎం. నరసింహ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అధికారులు ప్రభాకర్ రావు సేవలను గుర్తుచేసుకుంటూ ఆయనతో కలసి పనిచేసిన అనుభవాలను పంచుకున్నారు. ఈడి సిహెచ్. చిరంజీవి మాట్లాడుతూ ప్రభాకర్ రావు విధినిర్వహణలో అత్యంత అంకితభావంతో పనిచేశారు. ఎక్కడ పనిచేసినా సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం కృషి చేస్తారు అని తెలిపారు. జిఎం ఎం.నరసింహ రావు మాట్లాడుతూ ప్రభాకర్ రావు ఎస్టిపిపిలో దాదాపు 14 సంవత్సరాలపాటు పనిచేసి, ప్లాంటు నిర్మాణ దశ నుండి పూర్తయ్యే వరకు కీలకపాత్ర పోషించారు. ఉద్యోగులతో స్నేహపూర్వకంగా, అధికారులతో సహకార వాతావరణంలో వ్యవహరించారని అన్నారు. తన వీడ్కోలు సందర్భంలో ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఎస్టిపిపిలో ఇంతకాలం పనిచేయడం గర్వకారణం. ప్రతి సహోద్యోగి అందించిన సహకారం మరిచిపోలేనిది అని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏజీఎం (పిసిఎస్) %ఇ% చీఫ్ (ఓ%ఇ%ఎం) మదన్ మోహన్, ఏఐటియుసి పిట్ సెక్రటరీ సిహెచ్. సత్యనారాయణ, సిఎంఓఎఐ బ్రాంచ్ సెక్రటరీ సంతోష్ కుమార్, ఏజీఎం (సోలార్) ఎస్. శ్రీనివాస్, డిజిఎం (సివిల్) ఆజాజుల్లా ఖాన్, డిజిఎం (1%ఒ%800 ఎం డబ్ల్యూ ) వేణుగోపాల్, డిజిఎం (పర్సనల్) డి. కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 24(ప్రజాజ్యోతి) :** మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు, మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి వివరాలు, పారిశుధ్య నిర్వహణ అంశాలను మున్సిపల్ కమిషనర్ రాజుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణలో భాగంగా వార్డులలోని ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు తడి చెత్త, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని తెలిపారు. ప్రతి ఇంటికి ఎలాంటి అంతరాయం లేకుండా త్రాగునీరు సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నర్సరీలలో నాటేందుకు అవసరమైన మొక్కలను అభివృద్ధి చేయాలని, మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పెండింగ్ ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో రెండు పడకగదుల ఇండ్ల పథకంలో భాగంగా నిర్మించిన భవనాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న నీటి బ్యాంకుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ పథకం ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటిని సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో తగ్గిన గోదావరి నీటిమట్టం



**మంచిర్యాల, 24,అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల పట్టణంలోని గోదావరి లో రోజు రోజుకు నీటిమట్టం తగ్గిపోతున్నది. మొన్నటి భారీ వర్షాలకు దాదాపుగా ఒడ్డు దాటి పట్టణంలోకి ప్రవేశించిన నీరు రసం గోదావరి మధ్యలో ఒక పాయగా అదే విధంగా మంచాల గోదావరి అవతలి వైపు అనగా అంతర్గామ వైపు ఇంకోపాయగా పాడుతున్నది. మంచిర్యాల గోదావరిలో పుణ్య స్థానాలు ఆచరించడానికి ప్రతిరోజు భక్తులు పట్టణంలోని వారే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా వస్తుంటారు. ప్రస్తుతం రోజురోజుకు తగ్గుతున్న గోదావరి నీటిమట్టంతో రానున్న మహాశివరాత్రి అదేవిధంగా సమ్మక్క జాతరలకు వచ్చే భక్తులకు అసలు ఈ గోదావరిలో నీరు ఉంటుందా లేదా అని ప్రశ్న తలెత్తుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి సుందిళ్ళ తదితర వాటి గేట్లు ఎత్తి ఉంచడంతో నీరు కిందికి పాడుతూ సముద్రంలో కలుస్తున్నది.

అదేవిధంగా ఒకటి కూడా ఎండలు ఎక్కువ ఉండడంతో నీరు ఆవిరి అవుతున్నది. ఈ రెండు ముఖ్య కారణాలతో రానున్న రోజుల్లో గోదావరిలో నీటి నిలువ పరిస్థితి ఏంటి అనేది సంబంధిత అధికారులు లోతుగా ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. మరి ఈ మంచిర్యాలలో గోదావరి లో నిల్వ ఉండడానికి సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి







జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కొమరం భీం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 ప్రజాజ్యోతి :** నిరుపేదల సంక్షేమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కొమరం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం అడ గ్రామపంచాయతీలో కొనసాగుతున్న ఇం దిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు సందర్భంగా కొము రంభీం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. వర్షాకాలం ముగిసినందున నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, నిర్మాణ దశల వారీగా బిల్లులు సంబంధిత లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ఉచితంగా ఇసుకను అందిస్తుందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల పనులను పర్యవేక్షించాలని, ప్రతిరోజు లబ్ధిదారులతో మాట్లాడి పనుల పురోగతిపై సమీక్షించాలని తెలిపారు. జిల్లాలో లబ్ధిదారులకు మంజూరైన ప్రతి ఇందిరమ్మ ఇంటి పనులు మొదలుపెట్టే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పి.డి.వేణుగోపాల్, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత చేరువలో యూనియన్ బ్యాంక్ సేవలు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






**రామకృష్ణాపూర్, అక్టోబర్ 24(ప్రజాజ్యోతి) :** ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మందమర్రి మండలం గద్దెరాగడి ప్రాంతంలో ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ కార్యాలయాన్ని సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ హెడ్ (ఎ.జి.ఎం.) రాధాకృష్ణ, లీడ్ డిస్టిక్ మేనేజర్ తిరుపతి, శాఖ మేనేజర్ సంజీవ్ తలకోటి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గద్దెరాగడి శాఖ కార్యాలయాన్ని ప్రారంభించడం ద్వారా ప్రజలకు, బ్యాంకు వినియోగదారులకు బ్యాంకు సేవలను మరింత అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. పొదుపు, బీమా, పెన్షన్, పెట్టుబడులు ఇతర అనేక అంశాలలో ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని, ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని తెలిపారు. శాఖ కార్యాలయం అభివృద్ధికి బ్యాంక్ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తద్వారా జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వేదనతో కన్నబిడ్డతో సహా తల్లి బావిలో దూకి ఆత్మహత్య







**జన్నారం, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** మానసిక వేదనతో కన్న బిడ్డతో సహా తల్లి బావిలో దూకి ఆత్మహత్యకు పురికొల్పింది. ఎస్సై గొల్లపెల్లి అనూష తెలిపిన వివరాల ప్రకారం జన్నారం మండలం రేండ్లగూడ గ్రామానికి చెందిన చెటుపల్లి శ్రవణ్, జగిత్యాల జిల్లా సారంగపూర్ కు చెందిన స్పందన (24)తో నాలుగేళ్ల క్రితం వివాహం అయింది. వారికి ఇద్దరు కూతుర్లు సంతానం. చిన్న కూతురు జన్మిం చిన నుండి ఇద్దరు ఆడపిల్లలే పుట్టారని మానసికంగా కుంగిపోయింది. ఈ క్రమంలో పలుమార్లు తాను చనిపోతానని చెప్పేది. గత ఆరు నెలలుగా ఎప్పుడు మానసికంగా ఆలోచించేది. శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో చిన్న కూతురు వేధశ్రీ కి(9 నెలలు) అన్నం తినిపించుకుంటూ ఉంది. పాపతో పాటుగా వ్యవసాయ బావి వద్దకు వెళ్లి దూకింది. గంట పాటుగా స్పందన కనిపించకపోయే సరికి పరిసరాలు వెదికారు. అనుమానంతో బావిలో చూడగా మృత దేహమై కనిపించింది. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై అనూష సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. మృతురాలి తల్లి భూదారపు ఈశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పట్టించుకోని ప్రజాప్రతినిధులు అధికారులు



**జైపూర్, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** జైపూర్ మండల కేంద్రంలో ఉన్న ఒకే ఒక్క గ్రంథాలయాన్ని గత రెండు మూడు సంవత్సరాల కాలం నుండి తెరవకుండా ఉంటున్నారు, ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ అధికారికి అనేక సమస్యలు కలిగి ఉండడంతో అధికారులు ప్రజా ప్రతినిధులు అతని పైన చర్యలు తీసుకోకపోవడంతో అతడు దీనినే ఆసరాగా చేసుకుని కార్యాలయానికి రాకుండానే నెల నెల వేతనాలు పొందుతున్నాడు, దీనికి తోడు తాత్కాలికంగా ఇక్కడ అటెండర్ ని పెట్టినట్లు అతనికి నెలనెలా కొంత గౌరవ వేతనం ఇస్తున్నట్టు కూడా మండలంలో చర్చ జరుగుతుంది అయినా కానీ ఏ ఒక్క రోజున అటెండర్ కూడా కార్యాలయాన్ని తెరిచి ఉంచకపోవడంతో నిరుద్యోగస్తులు, విద్యార్థులు గ్రంథాలయం అంటేనే ఎక్కడుంది దానిని ఎప్పుడూ మూసే ఉంచుతున్నారన్న అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు, ఒకవైపు ప్రభుత్వం నిరుద్యోగుల కోసం అనేక ఉద్యోగ ప్రకటనలు విడుదల చేస్తూ ఉంటే మండలంలోని వివిధ గ్రామాల నిరుద్యోగస్తులు ఉద్యోగాలు సాధించడానికి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో పెద్దలు చెప్పినట్టు చినిగిన చొక్కా అయినా వేసుకో కానీ ఒక మంచి పుస్తకాన్ని కొనుక్కోవాలని ఒక మంచి పుస్తకం 100 మంది స్నేహితులతో సమానమనే సామెత కేవలం చెప్పుకోవడానికి ఉపయోగపడుతుంది గ్రంథాలయాలు అంటేనే విద్యార్థిని విద్యార్థులకు నిరుద్యోగులకు విజ్ఞానాన్ని అందించే దేవాలయాలుగా గతంలో అనుకునేవారు కానీ జైపూర్ మండలంలో ఉన్న గ్రంథాలయం మూల బడిన దెయ్యాల బంగ్లా లాగా ఉంది చుట్టుపక్కల ఉన్న వ్యక్తులు తమ వ్యవసాయ సామాగ్రిని తమ వాహనాలను పెట్టుకోవడానికి మాత్రమే వాడుకుంటున్నారు వెంటనే అధికారులు ప్రజాప్రతినిధులు ఈ గ్రంథాలయాన్ని జైపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు తరలించి నిరుద్యోగులకు ఉపయోగపడే పుస్తకాలను తదితర సామాగ్రిలను ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు, ప్రతిరోజు తీసేవిధంగా ఒక అటెండర్ ని కూడా ఏర్పాటు చేయాలని లేని పక్షంలో నిరుద్యోగస్తులందరూ కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చి నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు, గ్రంథాలయాన్ని ఎంత అభివృద్ధి చేస్తే అంతగా చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు నిరుద్యోగులకు విజ్ఞానాన్ని చైతన్యాన్ని తెలివితేటలను అందించేవారు అవుతారని ప్రజలు కోరుకుంటున్నారు, దీనిపైన వెంటనే స్థానిక శాసనసభ్యులు కార్మిక ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి స్థానిక పార్లమెంటు సభ్యులు వంశీకృష్ణ స్పందించి ఒక కొత్త గ్రంథాలయాన్ని మంజూరు చేయాలని మండలంలోని నిరుద్యోగస్తులు ప్రజలు వేడుకుంటున్నారు.

### హరితహారం ద్వారా

## మొక్కలు పెంచిన డబ్బులు చెల్లించండి

- దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి - మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు వినతి



**మంచిర్యాల, 24, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** హరితహారం ద్వారా మొక్కలు పెంచిన డబ్బులు చెల్లించాలని, హరితహారం మొక్కల పెంచిన డబ్బులపై విచారణ చేపట్టి బాదులపై తీసుకోవాలి మంచిర్యాల జిల్లా సీఐటీయు కార్యదర్శి రంజిత్ కుమార్ కోరారు. ఈ మేరకు సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు హరితహారం మొక్కల పెంపకం డబ్బులు పంపిణీ పై విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకొని మా డబ్బులు మాకు ఇప్పించాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలో హరితహారం మొక్కలు పెంచడానికి 12 ఎస్.హెచ్.జి గ్రూప్ సభ్యుల నుంచి మొక్కలు పెంచారని పెంచిన మొక్కలను మున్సిపల్ అధికారులు తీసుకున్నారని తెలిపారు. 2018 - 19, 2019- 20 సంవత్సరాలలో పెంచిన మొక్కలు తీసుకున్న అధికారులు వారి డబ్బులు ఎస్.హెచ్.జి గ్రూప్ సభ్యులకు చెల్లించలేదని, 2020 మాత్రమే నుంచి డబ్బులు చెల్లించారని, మాకు వచ్చే డబ్బులు చెల్లించాలని గతంలో ఉన్న మున్సిపల్ కమిషనర్లకు వినతి పత్రాలు ఇచ్చినా కూడా సమస్య పరిష్కారం చేయలేదని అన్నారు. పెంచిన మొక్కలకు సంబంధించి డబ్బులు మొత్తం ఎస్. హెచ్.జి సభ్యులకు ఇచ్చినట్లు అధికారులు తెలియజేశారని, కానీ ఆ డబ్బులు మాత్రం మొక్కలు పెంచిన ఎస్. హెచ్. జి సభ్యులకు ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు దాసరి రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, అనిత, సుజాత తదితరులు పాల్గొన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు కూడా 28, ఏప్రిల్,2025 న ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

## కోతుల నివారణకై ప్రత్యేక సమావేశం సమావేశం



**ఖానాపూర్ అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని సాయిబాబా టెంపుల్ ప్రాంగణంలో శనివారం కోతులనివారణ సమస్యపైప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు కోతుల నివారణ ఉద్యమ కర్త అమంద శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖానాపూర్ మండలం లోని ప్రజలు ఉదయం 10 గంటలకు సమావేశ స్థలానికి చేరుకోవాలని తెలిపారు. రోజురోజుకు కోతులతో ప్రాణ సంకట కలుగుతుందని ఇప్పటికే ఇద్దరు కోతుల దాడి వల్ల మరణించడంతోపాటు అనేక మందికి గాయాలయ్యాయని అన్నారు ప్రతి గ్రామాలతో పాటు మండల పట్టణ కేంద్రాల్లో హెచ్చురేగిపోతున్న కోతుల సమస్యను సంబంధిత అధికారులకు తెలియజేసి కోతుల ప్రమాద భారం నుండి ప్రజలు రక్షింపబడాలని కోరారు సమావేశానికి తప్పక రావాలని అమంద శంకర్ కోరారు.

## నేడు కడం, దస్తురాబాద్, మండలల వాసులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఖానాపూర్, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గంలోని కడం దస్తురాబాద్ మండలల ప్రజలకు రైతులకు విద్యుత్ వినియోగదారులకు మరమ్మత్తుల సందర్భంగా రెండవ శనివారం ఉదయం 9 గంటల నుంచి రెండు గంటల వరకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ అధికారి రాంసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు తెలియజేయునది అంతరాయం కలుగుతుందని విద్యుత్ అధికారి రాంసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ ఎస్ఎస్ కడం, బెలాల్ సబ్‌స్టేషన్ పరిధిలో గ్రామాలన్నిటికీ విద్యుత్ అంతరాయం ఉంటుందని అన్నారు మరమ్మత్తుల కోసం కడం టౌన్‌లోని 33 కెవి లైన్ ఆధునీకరణ, రెన్యూవేషన్, రోడ్డు క్రాసింగ్, డామేజ్ షార్ట్ పోల్స్ మార్చడం వల్ల విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. ఈ విషయాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు రైతులు విద్యుత్ సంస్థకు సహకరించలని కోరారు రైతులకు వ్యవసాయానికి సంబంధించిన విద్యుత్ సరఫరాలో అంతరాయాన్ని, రాత్రి సమయంలో ఇస్తామని విద్యుత్ అధికారి, ఎం రాంసింగ్ కడం తెలిపారు.

## కళ చేదిరిన మావాలా గ్రామపంచాయతి కార్యాలయం



**మావల, అక్టోబర్ 24 (ప్రజ్యాజ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా మావల గ్రామపంచాయతీ కార్యాలయం కళ చేదిరింది, రోజు నిత్యం ఉద్యోగ విధులు నిర్వహిస్తూ నెల వచ్చేసరికి జీతాలు మాత్రం పక్క వస్తాయ్ కానీ గుడిలాంటి గ్రామపంచాయతీ కార్యాలయానికి రంగులు దిద్ది ఎన్ని సంవత్సరాలు అవుతుందో చుస్తే చెప్పానక్కర్లేదు కనీసం కార్యాలయనికి వచ్చే నిధులతో అయినా కనీసం రంగులు వేసిన సరిపోతుంది కార్యాలయం కళ చేదిరిన అధికారులు ఏమ్ పటానట్లుగా వ్యవహరిస్తున్నారు, మన సొంత ఇంటిని సైతం చాలా శుభ్రంగా ఉంచుకుంటాం అలాంటిది అధికారుల కుటుంబాల జీవన మనుగడకు తొర్పడుతు వారి హోదాని చాటే కార్యాలయానికి కనీసం మరమ్మతులు చెప్పటల్సిన అవసరం ఉందని మావల గ్రామ కోరుతున్నారు.

## విద్యుత్ షాక్ తగిలి గేదె మృతి



**నిర్మల్, అక్టోబర్ 24, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్ పేట్ శివారులో గల పంట చేనులో మేతకు వెళ్లిన గేదె విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు తగిలి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆదుముల్ల నారాయణకు చెందిన గేదె ప్రతిరోజు లాగే మేతకు వెళ్ళింది. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌కు కంచె లేకపోవడంతో అటుగా వెళ్లిన గేదె తగిలి మృతి చెందినట్లు రైతు వాపోయాడు. ఈ విషయాన్ని విద్యుత్ అధికారులకు తెలియజేయడంతో అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. తన గేదె లక్ష రూపాయల విలువ ఉంటుందని, ప్రభుత్వం తనకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.

## పి.హెచ్.డి పట్టా అందుకున్న మండల వాసి





**జన్నారం, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని కలమడుగు గ్రామానికి చెందిన బొంతల మధుకర్ వ్యవసాయ అంశంలో పిహెచ్‌డి పట్టా సాధించారు. పంటపై వివిధ నీటిపారుదల పద్ధతులు, డ్రోన్ తో మందుల పిచికారి, కలుపు నియంత్రణ, తదితర అంశాలపై ఆయన పరిశోధన చేశారు. దీంతో శుక్రవారం యూనివర్సిటీలో ప్రొఫెసర్ డాక్టర్ వి.రాములు చేతుల మీదగా బొంతల మధుకర్ పి హెచ్ డి పట్టాను అందుకున్నారు. దీంతో బొంతల మధుకర్ ను పలువురు అభినందించారు.

## భగీరథుడి పట్టుదల అందరిలో ఉండాలి

**- నాకు భగీరథుడే ఆదర్శం**

**- పెద్దమందడిలో భగీరథుడి విగ్రహం ఆవిష్కరించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):
పట్టుదలలో భగీరథుడే ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా ఉండాలని ఎల్లవేళలా భగీరథ





మహర్షినే ఆదర్శంగా తీసుకుంటానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పెద్దమందడి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన భగీరథుడి విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సగరుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుబడి ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా బీసీ రిజర్వేషన్ తెలంగాణలో అమలుపరిచి దేశానికే రోల్డ్ మాడల్ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నిలిచారని ఎమ్మెల్యే అన్నారు. రిజర్వేషన్ల ప్రకారం సగరులకు అవకాశం ఉన్నచోట గుర్తింపుని ఇస్తామన్నారు. పెద్దమందడి మండల కేంద్రంలో 20 లక్షల రూపాయలతో సగరుల సామూహిక భవనాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సగర సంగం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ లో ప్రసవం.. తల్లీ బిడ్డ క్షేమం


కల్వకుర్తి, అక్టోబర్ 24 ( ప్రజా జ్యోతి ) :
108 అంబులెన్స్ లో గర్భిణీ పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చిన ఘటన శుక్రవారం కల్వకుర్తి



మండలంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామానికి చెందిన మహేశ్వరి (25)కి నెలలు నిండాయి. శుక్రవారం మధ్యాహ్నం పురిటి నొప్పులు వచ్చాయి. ఎలాంటి వాహనాలు లేకపోవడంతో గర్భిణీ కుటుంబ సభ్యులు 108 కి సమాచారం ఇచ్చారు. దీంతో 108 వాహనంలో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న దారిలో పురిటి నొప్పులు అధికం అయ్యాయి. దాంతో మార్గ మధ్యలో కుర్మిద్ద శివారులో అంబులెన్స్ ఆపి అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వరప్రసాద్, పైలట్ అశోక్ లు గర్భిణీ కుటుంబ సభ్యుల సహకారంతో అంబులెన్స్ లోనే సుఖ ప్రసవం చేశారు. మహేశ్వరి పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. వారిని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు తల్లి,బిడ్డను పరీక్షించి తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు.

## ఈ నెల 30న ఉచిత కంటి చికిత్స శిబిరం

నాగర్ కర్నూల్, అక్టోబర్ 24(ప్రజా జ్యోతి):



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు అంధత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 30 (గురువారం) ఉదయం 9:00 8నుండి 11:30 వరకు పట్టణంలోని పాత కలెక్టరేట్ భవనం లోని గది నెంబర్ 102 లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి శిబిరంలో కంటి పరీక్షలు,సాధారణ పరీక్షలు చేసి అవసరమైన వారికి మహబూబ్నగర్ లోని రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆసక్తి గలవారు ముందుగా బి.పి,షుగర్ పరీక్షలు చేయించుకొని రిపోర్టులు వెంట తెచ్చుకోవాలని తెలిపారు.ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు,ఏదేని గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీ,ఫోన్ నెంబర్ తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు.వివరాలకు 9440876556, 7386940480 లో సంప్రదించాలన్నారు.

## ధన్వాడ పెద్ద చెరువు లో చేప పిల్లల విడుదల

ధన్వాడ అక్టోబర్ 24(ప్రజా జ్యోతి):
ధన్వాడ మండల కేంద్రంలోని పెద్ద చెరువులో ముదిరాజ్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నిరటి నర్సింహా నాయుడు ధన్వాడ మత్స్య పారిశ్రామిక సహకార



సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో రెండు లక్షల 18 వేల చేప పిల్లలను విడుదల చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో చిట్టెం మాధవరెడ్డి నారాయణ పేట ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు సదాశివరెడ్డి నారాయణపేట మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఆళ్లగడ్డ కాంత్ కుమార్ జిల్లా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మరియు బ్రహ్మానందం ధన్వాడ మండల ప్రత్యేక అధికారు ల చేతులమీదుగా చేప పిల్లలను చెరువులో వదలడం జరిగింది ఈ కార్యక్రమం లో ధన్వాడ ఎమ్ ఆర్ ఓ సిందూజ ధన్వాడ ఎమ్ పి డి ఓ వెంకటేశ్వర్ జట్రం లక్ష్మయ్య గౌడ్ నారాయణపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ వర్ధన్ ఫీల్డ్ ఆఫీసర్ అనిల్ కుమార్ ఫీల్డ్ ఆఫీసర్ గుండ్లకుంట నర్సింలు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యదర్శి ధన్వాడ శ్రీనివాసరావు సెక్రటరీ ధన్వాడ సంద లక్ష్మయ్య సంద బాల్ రాజు గువ్వలపల్లి వెంకట రాములు టప్ప భాస్కర్ నీరటి అశోక్ కుమార్ నీరటి బాబా ఎద్దుల రాఘవేందర్ పటేల్ రాములు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):
జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లకు మంజూరి



పత్రాలు అందుకుని ఇంకా ప్రారంభించని వారు త్వరగా ప్రారంభించి, నిర్మాణాలను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ వనపర్తి మండల పరిధిలోని చందాపూర్, చిట్యాల గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లకు మంజూరి పత్రాలు అందుకుని ఇంకా ప్రారంభించని వారు త్వరగా ప్రారంభించి, నిర్మాణాలను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి దశల వారీగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు. గ్రౌండింగ్ ప్రారంభించిన ఇళ్లు బెస్‌మెట్ లెవల్‌కు చేరితే మొదటి విడత చెల్లింపులు జరుగుతుందని అన్నారు. ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని లబ్ధిదారులకు సూచించారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతోందని, పనులను నాణ్యవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు పర్యవేక్షణను క్రమం తప్పకుండా కొనసాగించాలని కలెక్టర్ అన్నారు. పెండింగ్ లేకుండా లబ్ధిదారులకు నగదు పడే విధంగా చూసుకోవాలని, పెండింగ్ సమస్యలు ఏమైనా ఉంటే నివేదిక సమర్పించాలని కలెక్టర్ సూచించారు నివేదిక సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే లబ్ధిదారులకు ఇసుకకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్



ఆదేశించారు. చందాపూర్ గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల గణితం మార్కుల నివేదికతో పాటు ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ గురించి ఆరా తీశారు. గణితంలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, గృహ నిర్మాణ శాఖ డి ఈ విఠోబా, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఎంపీడీవో, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## బస్సు ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

**రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

గద్వాల అక్టోబర్ 24(ప్రజా జ్యోతి ప్రతినిధి):
కర్నూలు జిల్లాలో జరిగిన ప్రైవేట్ ట్రావెల్



బస్సు ప్రమాదంలో మృతి చెందిన,గాయపడ్డ తెలంగాణ ప్రాంతానికి చెందిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం ప్రమాద ఘటనా స్థలాన్ని జోగులాంబ గద్వాల జిల్లా అధికారులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,బస్సు ప్రమాద ఘటనలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆరుగురు మృతి చెందారని,పదిమంది గాయాలతో బయటపడ్డారన్నారు. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామన్నారు. మృతి చెందిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారికి సీఎం రేవంత్ రెడ్డి రూ. 5లక్షలు,గాయపడ్డ వారికి రూ. 2లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించారన్నారు. ఈ ప్రమాదం బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో జరిగిందని,భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ బస్సుల యాజమాన్యాలు సుశిక్షకులైన డ్రైవర్లను నియమించుకునేలా,రవాణా శాఖ నియమ,నిబంధనలను కచ్చితంగా పాటించేలా ఆదేశాలు జారీ చేస్తామన్నారు.
మృతుల వివరాలు:జె. ఫిలోమిన్ బేబీ(64),కిషోర్ (64),ప్రశాంత్,(32)ఆర్గా బందోపధ్యాయ(23),యువన్ శంకర్



రాజా(22),మేఘనాథ్ (25),ధాత్రి(27),అమృత్ కుమార్(18),చందన మంగ(23),అనూష(22),గిరి రావు (48),కేనుగు దీపక్ కుమార్ (24),జి. రమేష్,జి అనూష,మనిత,కేశనాథ్,సంధ్యారాణి,కర్రీ శ్రీనివాస రెడ్డి,పంచాల శివశంకర్(ద్విచక్ర వాహనదారుడు),బస్సు ప్రమాద ఘటనలో మృతి చెందిన ఒకరి పేరు తెలియాల్సి ఉంది. మంత్రితోపాటు తెలంగాణ జెన్కో సిఎండి హరీష్,అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్,ఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ మొగిలయ్య,ఆర్డీవో అలివేలు,ఉండవెల్లి ఎమ్మార్వో ప్రభాకర్,తదితరులున్నారు.

## గోరక్షక్ పై దాడి చేసిన ఎంఐఎం గుండాలను ఉరితీయాలి

**– బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ**

వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో శాంతి



భద్రతలు పూర్తిగా క్షీణించాయని, గోరక్షక్ పై దాడి చేసిన ఎంఐఎం గుండాలను ఉరితీయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ అన్నారు. గోరక్షక్ ప్రశాంత్ సింగ్ పై ఆవుల అక్రమ రవాణా మాఫియా హత్యాయత్నానికి నిరసనగా బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో హిందూ వాహిని, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ దుర్గా వాహిని నాయకులు భారీ ర్యాలీ నిర్వహించి గాంధీ చౌక్ నుండి శంకర్ గంజ్ వివేకానంద చౌరస్తా మీదుగా బస్ డిపో రోడ్ వరకు భారీ ర్యాలీతో రాజీవ్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని అన్నారు. నిత్యం వందలాది ఆవులను కంటెయినర్ లలో తెచ్చి గోవధ చేస్తున్న మజ్లీస్ పార్టీ ఎమ్మెల్సీ డ్రైవర్ ఇబ్రహీం ఖురేషి కంటైనర్లను అనేకమార్లు ప్రశాంత్ సింగ్ పోలీసులకు పట్టించడం జరిగిందన్నారు. నిందితులు ప్రశాంత్ సింగ్ ను తుపాకితో కాల్చి నేరుగా చంపే ప్రయత్నం చేశారని బుల్లెట్ గాయాలతో చావు బతుకులో కొట్టుమిట్టాడుతున్నాడని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎమ్ ఐ ఎం తో రహస్య ఒప్పందం ప్రకారం ఆ వర్గ ఓట్ల కొరకై డిజిపి ఐజి చే గోరక్షక్ డబ్బులు డిమాండ్ చేస్తున్నాడనీ చెప్పించి



హిందువుల మనోభావాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం దెబ్బతీస్తుందని హిందూ సమాజం చేతిలో కాంగ్రెస్ కు తగిన గుణపాఠం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మెజార్టీ వర్గంగా ఉన్న హిందువులు కాంగ్రెస్ పాలకుల మతతత్వ ఓట్ల రాజకీయంలో మైనారిటీగా బాధలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో రాజధాని నగరంలోని ముత్యాలమ్మ గుడిలో రాంనగర్ లో విగ్రహాల ధ్వంసం చేస్తుంటే ఆ సంఘటనలకు సైకోలు కారణమని చూపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మరి అదే సైకోలు ఇతర ప్రార్థన మందిరం కి పోకపోవడానికి కారణం ఏంటో ప్రభుత్వ పెద్దలు స్పష్టం చేయాలని కోరారు. హైదరాబాద్ గడ్డ ఎంఐఎం అడ్డ అని బీరాలు పలికే ఓవైసీ సోదరులు పోటీ చేయాల్సింది బీహార్లో కాదు జూబ్లీహిల్స్ లో నేనని గతంలో పోటీ చేసి ఇప్పుడు ఎందుకు పోటీ చేయకుండా కాంగ్రెస్ కు అమ్ముడుపోయారని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఓట్ల రాజకీయాలను తెలంగాణ ప్రజలు ముఖ్యంగా జూబ్లీహిల్స్ ప్రజలు గమనిస్తున్నారని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కు హిందువులు కర్రగాల్సి వాతపెట్టనున్నారని, గోరక్ష ప్రశాంత్ సింగ్ పై దాడి చేసిన ఎంఐఎం గుండాలను అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్షించాలని లేనిచో బిజెపి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, సబిరెడ్డి వెంకటరెడ్డి, మున్నూరు రవీందర్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, కల్పనా, హిందు వాహిని అభిలాష్, అరుణ్ గౌడ్, విశ్వహిందూ పరిషత్ హర్షవర్ధన్ బజరంగ్ దళ్ సాయి ముదిరాజ్, సీనియర్ నాయకులు ఏ రామన్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు, జిల్లా ఉపాధ్యక్షులు బాశెట్టి శ్రీను, రాఘవేందర్ గౌడ్, జిల్లా కార్యదర్శులు కాటమోని కృష్ణ గౌడ్, కందూరు రామ్ రెడ్డి, సరోజ, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధా, ఎస్సీ మోర్చా అధ్యక్షులు గంధం ప్రవీణ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు అరవింద్ రెడ్డి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సూగూరు లక్ష్మి, మండలాల అధ్యక్షులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):
వనపర్తి మినీ ట్యాంక్ బండ్ నల్లచెరువు కట్టపై గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఆయనకు మత్స్యకారులు ఘనంగా స్వాగతం పలికారు. వనపర్తి నియోజకవర్గం పరిధిలోని మత్స్యకారుల అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణం త్వరలోనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ మత్స్య సహకార సంఘసభ్యులు, మత్స్యకారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ శ్రామికులందరికీ ఈ కేవైసీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):
ఉపాధి హామీ పథకంలో శ్రామికులందరికీ ఈ కేవైసీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ డి ఆర్ డి ఓ ఉమాదేవి తో కలిసి అన్ని మండలాల ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో శ్రామికులందరికీ ఈ కేవైసీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. వచ్చే సోమవారం నాటికి ఈ కేవైసీ పూర్తి చేసేందుకు గడువు ఉందని, ఆలోగా అన్ని మండలాల వారీగా ఉపాధి హామీ శ్రామికులందరికీ ఈ కేవైసీ






పూర్తిచేయాలని సూచించారు. ఈ కేవైసీ నిర్వహించడంలో వెనుకబడిన కొత్తకోట ఎంపీడీవో ఏపీవోకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి గ్రామాల వారీగా మంజూరి పత్రాలు అందుకుని ఇంకా గ్రౌండ్ చేయని లబ్ధిదారులతో సమావేశాలు ఏర్పాటు చేయించి గ్రౌండ్ చేసుకునే విధంగా ప్రోత్సహించాలని కలెక్టర్ ఎంపీడీవోలను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రారంభం చేసుకోకపోవడానికి గల కారణాలను తెలుసుకొని ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. ఆర్థిక సమస్యలు వల్ల ఇళ్ల నిర్మాణం ప్రారంభించని వారు ఎవరైనా ఉంటే గుర్తించి స్వయం సహాయక బృందాల ద్వారా రుణాలు ఇప్పించే సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన గ్రామపంచాయతీ, అంగన్వాడి భవనాలను నిర్మాణం చేపట్టేందుకు వేగంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్డిఓ పిడి ఉమాదేవి, గృహనిర్మాణ శాఖ డి ఈ విఠోబా, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి రఘునాథ్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## పడకేసిన ప్రభుత్వ వైద్యం!

**–దోపిడీకి తెగబడుతున్న ప్రవేటు వైద్యులు**
**–సీపీఐ రాష్ట్ర సభ్యుడు బాలనరసింహ**

నాగర్ కర్నూల్, అక్టోబర్ 24(ప్రజా జ్యోతి):
కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ వైద్యం పడకేసిందని,ఇక ప్రైవేటు ఆసుపత్రుల్లో నిలువు దోపిడీ చేస్తూ పేద ప్రజలను తీవ్రంగా దోచుకుంటున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం.బాల్ నర్సింహ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో లక్ష్మణాచారి భవన్ లో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల్ నర్సింహ




మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం రోగాల సీజన్ నడుస్తుందని టైఫాయిడ్,మలేరియా ఇతర రోగాలతో ప్రజలు సతమతమవుతున్నారని జిల్లాలో ఉన్న ప్రజలు ప్రభుత్వాసుపత్రులకు వెళితే సరైన వసతులు లేక రోజులతరబడి వేచి చూసినా వైద్యం అందని ద్రాక్ష గానే మారిందని,ప్రైవేటు ఆసుపత్రికి వెళ్తే ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం నిలువు దోపిడీకి పాల్పడుతున్నారని ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందేలా చర్యలు చేపట్టి,ప్రయివేటు ఆసుపత్రుల నిలువు దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలు జరుగుతాయని అందులో భాగంగా జిల్లాలో కూడా పెద్ద ఎత్తున సెమినార్లు సదస్సులు ప్రదర్శనలు,రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి జాతలు నిర్వహించాలని డిసెంబర్ 26న, దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు యోధులతో 100 సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ ఉత్సవాలు లక్షలాది మందితో ఖమ్మంలో నిర్వహిస్తున్నామని అన్నారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అత్యధిక స్థానాల్లో పోటీ చేసేందుకు సిపిఐ పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.ఎం.డి ఫయాజ్,కార్యవర్గ సభ్యుడు కొమ్ము భరత్,సిపిఐ కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్.ఆనంద్ జీ,నరసింహ,యేసయ్య, ఈర్ల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

- ఏవో యాదగిరి



**ఆత్మకూరు, అక్టోబర్ 20 (ప్రజాజ్యోతి) :** వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా ఎస్ఎంఏఎం-2025 పథకంలో భాగంగా ఆత్మకూరు మండల రైతులకు వివిధ వ్యవసాయ పరికరాలు ప్రభుత్వం సబ్సిడీపై కేటాయించిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పొనుగోటి యాదగిరి శుక్రవారం తెలిపారు. మొత్తం బ్యాటరీ స్ప్రేయర్ 134, పవర్ స్ప్రేయర్ 28, రోటావేటర్ 7, ఎరువు విత్తన డ్రిల్ 1, ఎంబి ప్లవు కల్టివేటర్ 9, పవర్ వీడర్ 1, స్ట్రా బెలరూ 1, పవర్ టిల్లర్ 1, బ్రష్ కట్టర్ 2, అందుబాటులో ఉన్నాయని తెలియచేశారు. ఎస్సీ, ఎస్టి మహిళల చిన్నకారు రైతులకు 50%సబ్సిడీ, మిగితా రైతులకు 40%సబ్సిడీ ఉందని తెలిపారు. రైతులు తమ వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారిని అక్టోబర్ 31లోగా సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## పరకాల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



**పరకాల, అక్టోబర్ 24, (ప్రజాజ్యోతి) :** పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల పట్టణ ప్రజల సౌకర్యం కోసం, భారీ వర్షాలు కారణంగా రోడ్లపైకి వరదనీరు రాకుండా ఉండేందుకు, ముంపు ఏరియాలలో వరదలు లేకుండా ఉండేందుకు పరకాల పట్టణంలో నూతన డ్రైనేజీల నిర్మాణం కోసం టి యు ఎఫ్ ఐడిసి నిధులతో డ్రైనేజీల నిర్మాణం పనులు జరుగుతుండగా శుక్రవారం ఒకటో వార్డులో మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ పనులను పర్యవేక్షించడం జరిగింది. 15 కోట్లు నిధులు మంజూరు చేయించిన స్థానిక శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డికి ఒకటో వార్డు ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన చల్లా జ్యోతి



**పరకాల, అక్టోబర్ 24, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు ఒంటేరు అనిల్ కుమార్ - ప్రతిభ దంపతుల కుమార్తె ఆశ్రుత నూతన వస్త్రఫల పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సబ్సిడీ యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**శాయంపేట అక్టోబర్ 24 ప్రజాజ్యోతి :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ ద్వారా వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారి గంగా జమున తెలిపారు. యాంత్రీకరణలో భాగంగా సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకనైజే షన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను శాయంపేట మండల రైతులకు వివిధ రకాల పనిముట్లను సబ్సిడీ కింద అందజేయడం జరుగుతుంది, కాబట్టి రైతులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. మండలానికి వచ్చినటువంటి వ్యవసాయ పనిముట్ల బ్యాటరీ స్ప్రేయర్లు 141, పవర్ స్ప్రేయర్లు- 29, రోటావేటర్లు 7,ఎరువు-విత్తన డ్రిల్ 2, కల్టివేటర్లు 10,బండ్ ఫార్మర్ 1, పవర్ వీడర్ 1, బ్రష్ కట్టర్స్ 2, పవర్ టిల్లర్ 1, స్ట్రా బేలర్ 2 ఈ వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎస్సీ ఎస్టీ మరియు మహిళా చిన్న సన్నకారు రైతులకు 50 శాతం సబ్సిడీ మరియు మిగతా రైతులకు 40 శాతం సబ్సిడీ అందించడం జరుగుతుంది. కావున వ్యవసాయ పరికరాలు పొందుట కొరకు రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి ని గాని లేదా మండల వ్యవసాయ అధికారిని గాని సంప్రదించి అక్టోబర్ 31 లోపు దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు కావలసిన పత్రాలు దరఖాస్తు ఫారం, ఆధార్ జిరాక్స్, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఉండాలన్నారు.

## ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన అదనపు కలెక్టర్

- పలు గ్రామపంచాయతీల తనిఖీ
- ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పరిశీలన



**పలిమెల అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం లోని పలు గ్రామపంచాయతీ లను శుక్రవారం రోజున అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. మండలంలోని లెంకలగడ్డ, పంకెన గ్రామపంచాయతీలను అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తో పాటు సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల నిర్వహణలో భాగంగా లెంకలగడ్డ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల బాగోగులను అడిగి తెలుసుకుని ప్రాథమిక అవసరాలను చర్చించారు. గ్రామపంచాయతీ పనితీరును అడిగి తెలుసుకుని పారిశుధ్యం పై నిర్లక్ష్యం వహించద్దని తెలిపారు. అనంతరం పంకెన గ్రామపంచాయతీ ని సందర్శించిన గ్రామంలో జరిగే రోజువారి గ్రామపంచాయతీ కార్యక్రమాలను అడిగి తెలుసుకుని కార్యదర్శులకు తగు సూచనలను సలహాలను ఇవ్వడం తో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులకు తగు సూచనలు సలహాలు ఇవ్వడంతోపాటు ఇంకా ఇండ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారు త్వరితగతిన ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, పి ఆర్ డి ఈ సాయి, ఎంపీడీవో ప్రకాష్ రెడ్డి, పలువురు మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు శ్రీధర్, పీటర్ పాల్, గ్రామపంచాయతీ సిబ్బంది, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వంగరలో పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య

జ్వరంతో ఇంటికి వెళ్లి తిరిగొచ్చిన మరుసటి రోజే మృతి






**భీమదేవరపల్లి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా వంగరలోని పీవీ రంగారావు గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఒక విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. వివరాల్లోకి వెళితే, కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన వనం తిరుపతి, మమత దంపతుల కుమార్తె (15) గత నాలుగేళ్లుగా వంగర గురుకుల పాఠశాలలో చదువుతోంది. ప్రస్తుతం పదో తరగతిలో విద్యనభ్యసిస్తున్న ఆమె స్కూల్ లీడర్‌గా ఉండడమే కాకుండా చదువులో కూడా టాపర్‌గా పేరుపొందింది.

ఇటీవల జ్వరంతో బాధపడడంతో తల్లిదండ్రులు ఆమెను ఇం టికి తీసుకెళ్లి విశ్రాంతి ఇచ్చారు. ఆరోగ్యం మెరుగు పడడంతో బుధవారం సాయంత్రం పాఠశాలకు తిరిగి వచ్చి చదువును కొనసాగించింది. శుక్రవారం ఉదయం తల్లిదండ్రులతో ఫోన్‌లో మాట్లాడిన విద్యార్థిని, కొన్ని గంటల తరువాత పాఠశాల ప్రార్థన అనంతరం డార్మిటరీ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్ప డింది. విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు స్పష్టంగా తెలియరాలేదు. పాఠశాల సిబ్బంది సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలిం చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో పాఠశాల వాతావరణం విషాదంలో మునిగిపోయింది. తల్లిదండ్రులు, సహ విద్యార్థులు కన్నీరుమున్నీరయ్యారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వంగర ఎస్సై దివ్య తెలిపారు.

## నిండు గర్భిణికి అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం

**కిడ్నీ సమస్యతో బాధపడుతున్న**
**ఎనిమిదో నెల గర్భిణిని**
**విజయవంతంగా కాపాడిన**
**వరంగల్ మెడికవర్ హాస్పిటల్**

MEDICOVER HOSPITALS WARANGAL

**వరంగల్ సిటీ, అక్టోబర్24 (ప్రజాజ్యోతి) :** అరుదైన కిడ్నీ సమస్యతో తీవ్రమైన పరిస్థితిలో ఉన్న ఎనిమిదో నెల గర్భిణిని వరంగల్ మెడికవర్ హాస్పిటల్ వైద్య బృందం సమన్వయంతో విజయవంతంగా కాపాడారు. 24 ఏళ్ల గర్భిణి ఒక్కసారిగా తీవ్రమైన కుడి ప్రక్క నొప్పితో పాటు రెండు రోజులుగా మూత్రంలో రక్తం రావడం వంటి లక్షణాలతో ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రాథమిక పరీక్షల అనంతరం డాక్టర్ అమిత అలుగోజు కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ నేతృత్వంలోని ప్రసూతి మరియు గైనకాలజీ వైద్య బృందం రోగిని సమగ్రంగా పరిశీలించింది. అత్యవసరంగా చేసిన అల్ట్రాసౌండ్ మరియు ఎంఆర్ఐ స్కాన్‌లలో రోగికి రైట్ రీనల్ వీన్ థ్రాంబోసిస్, భారీ కిడ్నీ మాస్ మరియు తీవ్రమైన రక్తహీనత ఉన్నట్లు గుర్తించారు. తక్షణమే రోగిని ఆసుపత్రిలో చేర్చి రక్తహీనతను సరిచేయడానికి చికిత్స ప్రారంభించారు. ఈ వ్యాధి గర్భిణుల్లో ప్రాణాపాయ పరిస్థితులకు దారితీసే ప్రమాదం ఉన్నందున, చాలా సందర్భాల్లో ముందస్తు ప్రసవం లేదా కిడ్నీ తొలగింపు (నెఫ్రెక్టమీ) అవసరమవుతుంది. మెడికవర్ హాస్పిటల్ నిపుణుల బృందం ఇంటెన్సివిస్ట్, ఫిజిషియన్, యూరాలజిస్ట్, నెఫ్రాలజిస్ట్ లతో కూడిన బహుళ వైద్య విభాగాల సమన్వయంతో రోగిని కన్జర్వేటివ్ మెడికల్ మేనేజ్‌మెంట్ ద్వారా అధునాతన ఐసీయూ సదుపాయంలో చికిత్స చేసింది. నిరంతర పర్యవేక్షణ మరియు సమగ్ర చికిత్స ఫలితంగా రోగి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడింది. రెండు వారాల తర్వాత ఆమె ఆరోగ్యవంతమైన బిడ్డకు సిజేరియన్ ద్వారా జన్మనిచ్చారు. తల్లి మరియు శిశువు ఇద్దరూ పూర్తిగా కోలుకొని ఎటువంటి శస్త్రచికిత్సాపరమైన సమస్యలు లేకుండా డిశ్చార్జ్ అయ్యారు.

## ములకనూరు ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించిన క్షయ వ్యాధి వైద్యులు





**భీమదేవరపల్లి అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ క్షయ వ్యాధి సలహాదారు డా. బ్లెస్సీ ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు జరిగిన కార్యక్రమ వివరాలను తెలుసుకున్నారు, అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలోని తేమడ పరీక్షలు చేసే ల్యాబ్ ను పరిశీలించి తెమడా పరీక్షలు జరుగుచున్న తీరును తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్ర పరిధిలోని క్షయ వ్యాధి గ్రస్తుల వివరాలు, వారికి అందుతున్న సేవలు, మందుల సరఫరా, సిబ్బంది పర్యవేక్షణ, ప్రతీ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, అన్ని రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా ప్రదీప్ రెడ్డి, టీబీ నోడల్ పర్సన్ రాజయ్య, ల్యాబ్ ఇంచార్జ్ సురేందర్, సిబ్బంది మల్లీశ్వరి, జ్యోతి, రత్న భారతి, రాజు,వనజ, స్వరూప, రాజేందర్, రవి, సంపత్ ఆశ పుల్లీ తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ జిల్లా మోడ్రన్ కబడ్డీ కమిటీ ఎన్నిక





**భీమదేవరపల్లి అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** మోడ్రన్ కబడ్డీ రాష్ట్ర అధ్యక్షులు కుంభం రాంరెడ్డి సూచన మేరకు. రాష్ట్ర బాద్యులు ఆరె తిరుపతి మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ఆఫ్ హన్మకొండ జిల్లా నియామక పత్రం సమర్పించారు. హన్మకొండ జిల్లాలో మాడ్రన్ కబడ్డీ గేమ్ అభివృద్ధి, జిల్లా కమిటీల నిర్వహణ,మాడ్రన్ కబడ్డీ రిఫరీ బోర్డు అభివృద్ధి, మోడ్రన్ కబడ్డీ పై క్రీడాకారులకు అవగాహన సదస్సు ల నిర్వాహణ పై పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు పైడిపెల్లి పృధ్వి రాజ్ జిల్లా కార్యదర్శిగా, పచ్చునురి కరుణకర్, ట్రేజరర్‌గా, సాతూరి చంటి లను నియమించడం జరిగింది. గౌరవ సలహాదారులుగా గాజుల వెంకటేశ్వర్లు, డబ్బా శంకర్ శాస్త్రవేణి స్వామి, పోలు రవీందర్, సహాయ కార్యదర్శి మార్పాటి ప్రవీణ్ రెడ్డి, బొల్లంపల్లి రాజ్ కుమార్, చాగంటి వెంకటేశ్వర్లు, బొల్లంపల్లి శ్యాం కుమార్ ఆర్గనై జరసెక్రెటరీ జోగు రాజు, కమిటీ నెంబర్లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనుల్లో వేగం పెంచాలి

జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి శుక్రవారం రోజున మహాదేవపూర్ మండలంలోని ఎలికేశ్వరం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఆమె మాట్లాడుతూ వేగవంతంగా ఇల్లు కట్టడం పూర్తి చేయాలని సూచించారు.ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి గృహప్రవేశం చేసేటట్లుగా వేగవంతంగా పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరయి ఇంక పని మొదలు చేయని లబ్ధిదారులు వెంటనే నిర్మాణం ప్రారంభించాలని లేనిచో వారికి మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు రద్దు పరచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రనాథ్, ఉపాధి హామీ ఏపీవో సునీత, ఎలికేశ్వరం గ్రామపంచాయతీ కార్యదర్శి గాయత్రి, ఫీల్డ్ అసిస్టెంట్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గబ్బెట రేనాను ఆసుపత్రిలో పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేత

- బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి అక్టోబర్ 24 ప్రజాజ్యోతి :** గబ్బెట రేణుకను ఆసుపత్రిలో పరామర్శించి ఆర్థిక సహాయం అందించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందినగబ్బేట దర్గయ్య భార్య గబ్బేట రేనా అనారోగ్యంతో కూకట్ పల్లి పద్మజా హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా వారిని హాస్పిటల్ లో పరామర్శించి, వైద్యుల తో మాట్లాడి మెరుగైన వైద్యం చేయాలని కోరారు మరియు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన.ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల పరుపటి శ్రీనివాస్ రెడ్డి .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, పీఏసిఎస్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య, ఫౌండేషన్ ప్రతినిధులు కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## గోరక్షకుడిపై కాల్పులు జరిపిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి



- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్
- గో రక్షణ చట్టాన్ని పక్కగా అమలు చేయాలి
- తెలంగాణలో గన్ కల్చర్‌కు చరమగీతం పాడాలి
- జిల్లా కలెక్టర్ సత్య శారదకు వినతి పత్రం అందజేత

**వరంగల్ సిటీ, అక్టోబర్ 24(ప్రజాజ్యోతి) :** గో సంరక్షకుడు సోను పై కాల్పులు జరిపిన దుండగుడు ఇబ్రహీం పై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే భూ సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరుతూ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ వద్ద ఈ నెల 22న గోవులను అక్రమంగా తరలిస్తుండగా అడ్డుకున్న గోరక్షకుడు సోను (ప్రశాంత్)పై ఎంఐఎం గుండాలు తుపాకీతో కాల్పులు జరిపిన ఘటన రాష్ట్రాన్ని కుదిపేసింది. గోవులను రక్షించేందుకు కృషి చేస్తున్న కార్యకర్తపై తుపాకీ కాల్పులు జరగడం హిందూ ధర్మంపై, హిందువుల మనోభావాలపై దాడిగా పరిగణిస్తున్నాం.

కాంగ్రెస్ పాలనలో ఎంఐఎం గుండాలు, అక్రమ మాంసం రవాణా మాఫియా దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. చట్టాన్ని కాపాడాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వమే నేరస్థులను కాపాడుతోంది. గోరక్షకుడిపై కాల్పులు చేసిన వ్యక్తి ఓల్డ్ సిటీకి చెందిన ఇబ్రహీం అని తెలిసినా ప్రభుత్వం మౌనం వహిస్తోంది. ఇది ఎంఐఎం, కాంగ్రెస్ మధ్య ఉన్న రాజకీయ స్నేహబంధానికి నిదర్శనం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం గుండాలను ఎలా ప్రోత్సహిస్తుందో, గోరక్షకులపై హింసకు ఎలా వంతపాడుతుందో అనేదానికి నిదర్శనాలు. వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులు, రియల్ ఎస్టేట్ రంగం, సాధారణ ప్రజలు అందరూ బెదిరింపులకు గురవుతున్నారు. ఎంఐఎం గుండాలకు లైసెన్స్ ఇచ్చిన సందర్భంలో తెలంగాణను గన్ కల్చర్ రాజ్యంగా మార్చింది. చట్టాన్ని కాపాడాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వమే నేరస్థులను కాపాడుతోంది. గోరక్షకుడిపై కాల్పులు చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి. దౌర్జన్యాలకు పాల్పడుతున్న ఎంఐఎం గుంపులపై కఠిన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా గోవులను అక్రమంగా తరలించే మాఫియాపై ప్రత్యేక దళం ఏర్పాటు చేయాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి విన్నవించుకోగా కలెక్టర్ రాబోయే రోజుల్లో ఇటువంటి అక్రమ చర్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ జరగనివ్వమని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్, జిల్లా నాయకులు అంబాల రాంగోపాల్ గౌడ్, దువ్వ నవీన్, వంచనగిరి రాజ్ కుమార్, జెట్లింగ్ శివప్రసాద్ మరియు నాయకులు పాల్గొన్నారు.

## అమరవీరుల వారోత్సవాల సందర్భంగా పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమం



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ జడ్పీ ఎస్ హెచ్ విద్యార్థులతో శుక్రవారం రోజున పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పి.ఎస్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని విద్యార్థులతో రోజు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.


ఎస్సై పవన్ కుమార్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ లో జరిగే రోజు వారి విధులు, కేసుల గురుంచి మరియు స్టేషన్‌లో మైంటైన్ అయ్యే రికార్ధుల గురుంచి మరియు, డయల్ 100 ప్రాముఖ్యత, సైబర్ నేరాలు జరిగినపుడు 1930 ఎలా సంప్రదించాలి అనే విషయాల మీద అవగాహనా కల్పించటం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పవన్ కుమార్, 2వ ఎస్.ఐ, సాయి శశాంక్ మరియు పి.ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్సారెస్పీ కాలువను ఆక్రమించి ప్లాట్లు చేసి అమ్మిన గనులే ఇప్పుడు మళ్ళి తెరపైకి..

- గత 20 సంవత్సరాలుగా గ్రామకంఠం భూమిపై జరుగుతున్న గొడవలు - కాంగ్రెస్ పార్టీ నాయకుల పై బురద చల్లితే ఊరుకునే ప్రసక్తే లేదు
- గ్రామ కంఠం భూమో, వ్యక్తిగత భూమో రెవెన్యూ అధికారులు తేలుస్తారు..- కల్లెడ గ్రామ పార్టీ అధ్యక్షులు ముదురకోల రమేష్







**పర్వతగిరి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామంలో గ్రామకంఠం భూమికి సంబంధించి గ్రామస్తులు గ్రామకంఠం భూమి గ్రామానిది అంటుండగా కొందరు వ్యక్తులు సమూహంగా మారిన గ్రామస్తులకు కాంగ్రెస్ పార్టీ సపోర్ట్ చేస్తుందని కాంగ్రెస్ నాయకులు కావాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించడం లేనిపోని అపవాదులు వేసి అసత్య ప్రచారాలు చేయించడం ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేయించడం వారి విజ్ఞతకే వదిలేయడం జరుగుతుందని కల్లెడ గ్రామ పార్టీ అధ్యక్షులు ముదురకోల రమేష్ అన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో గ్రామకంఠం భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు స్థానిక గ్రామస్తులు ఆరోపిస్తున్నారని, గత 20 సంవత్సరాలుగా గ్రామకంఠం భూమిపై జరుగుతున్న గొడవలను ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీపై రుద్దడం ఉద్దేశపూర్వకంగానే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదని హితవు పలికారు. భూమి వ్యవస్థ రికార్డుల వ్యవస్థ పరిశీలించాల్సింది కాంగ్రెస్ పార్టీ కాదని రెవెన్యూ అధికారులు అని మరోసారి గుర్తు చేశారు. గ్రామ కంఠం భూమో, వ్యక్తిగత భూమో స్థానిక రెవెన్యూ అధికారులు మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని సంబంధిత భూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు సరైన న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికైనా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీపై బురద జల్లితే చూస్తూ ఊరుకునేది ఉండదని హెచ్చరించారు. గతంలో కల్లెడ గ్రామంలోని ఎస్సారెస్పీ కాలువను కూడా ఆక్రమించి ప్లాట్లు చేసి అమ్మిన గనులే ఇప్పుడు మళ్ళీ తెరపైకి మరో కొత్త వివాదాన్ని తీసుకువచ్చి ప్రజలకు లేనిపోని అపోహలను సృష్టిస్తూ కాంగ్రెస్ పార్టీపై అబద్దాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నారని వారు చేసే అన్యాయాలు అక్రమాలు మండల వ్యాప్తంగా ప్రతి ఒక్కరు గమనిస్తూనే ఉన్నారని, చట్టానికి ఎవరు చుట్టం కాదని చట్టపరిధిలో ఉన్న విషయాన్ని రెచ్చగొట్టే విధంగా బద్నాం చేస్తే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చూస్తూ ఊరుకోమని అన్నారు.

## దీపావళికి వచ్చి వెళ్తుండగా సజీవదహనం



గుండాల అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి) : గుండాల మండలం వస్తాకొండూరు గ్రామానికి చెందిన మహేశ్వరం అనూష బెంగళూరులో సాఫ్ట్వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్నారు దీపావళికి ఇంటికి వచ్చిన ఆమె నిన్న రాత్రి బెంగళూరు వెళ్లేందుకు ఖైరతాబాద్ లో వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ఎక్కారు బస్సు దగ్ధమైన ఘటనలో మహేశ్వరం అనూష సజీవ దహనం అయ్యారు దీంతో అనూష తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు.

## వీర్లపాలెం దేవాలయంలో స్వాములకు అన్నప్రసాద వితరణ ప్రారంభం

దామరచర్ల, అక్టోబర్ 24,( ప్రజాజ్యోతి ): మండలంలోని వీర్లపాలెం శ్రీ రాజరాజేశ్వరి స్వామి ఆలయంలో చక్ర టీవీ ఎం. డి, సామాజికవేత్త కొండా లక్ష్మణ్ గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో శు



క్రవారం మాలధారణ స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకొని వివిధ రకాల దీక్ష మాలధారణ చేసిన స్వాములకు 41 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగించనున్నట్లు తెలిపారు. నిత్యం భగవన్నామ స్మరణతో ఉండే స్వాములకు అన్నదానం చేయటం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని వీర్లపాలెం చుట్టుపక్కల తండాలకు చెందిన స్వాములు వినియోగించుకోవాలని కోరారు.

## కోదాడ 18వ వార్డులో ప్రమాదకరంగా కల్వర్టు

### కల్వర్టు నిర్మించి సమస్యను పరిష్కరించాలని స్థానికుల వేడుకోలు

కోదాడ టౌన్, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు 18 వ వార్డు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ పక్క వీధి మొదట్లో డ్రైనేజీపై నిర్మించిన కల్వర్టు




సగభాగం కూలిపోయి తేలిన ఇనుప చువ్వలతో ప్రమాదకరంగా మారింది. కల్వర్టు శిథిలావస్థకు చేరడంతో పాఠశాల, కళాశాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు స్థానికంగా నివసించే ప్రజలు ఏ క్షణాన ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళలో ఇప్పటికీ అనేకమంది డ్రైనేజీ కాలువలో పడి గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందారని ఎటువంటి ప్రమాదం జరగకముందే మున్సిపల్ అధికారులు కల్వర్టును నిర్మించి సమస్యను పరిష్కరించాలని ఆ వీధిలో నివసించే స్థానికులు కోరుతున్నారు.

## స్నాక్స్ వితరణ..

రామన్నపేట అక్టోబర్ 24 ప్రజా జ్యోతి: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజు 10వ తరగతి విద్యార్థిని వేముల పల్లవి పుట్టిన రోజు సందర్భంగా అమ్మ పేరుతో ఒక చెట్టు కార్యక్రమంలో భాగంగా మొక్క నాటడం జరిగింది. తదుపరి ప్రత్యేక స్టడీ అవర్స్ లో ఉన్న 9వ,10వ తరగతులు 70 మంది విద్యారులకు తన వంతుగా స్నాక్స్ (అరటిపండ్లు ) అందివ్వడం జరిగింది. గెజిటెట్ ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి వేముల పల్లవిని, తల్లిదండ్రులను పాఠశాల తరపున అభినందించారు. ఇదే స్ఫూర్తితో అందరు విద్యార్థులు ఉండాలని , బాగా చదివి పాఠశాలను మండలంలో ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు తిరుమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వసంత, మనోహర్ మంజుల, త్రివేణి ప్రసాద్, రేవతి, మంజుల, పాల్వంచ హరికిషన్, శ్రీశైలం, సునిత, గాదె పారిజాత, అమరయ్య, విద్యార్థులు, పాల్గొన్నారు.



# అదును తప్పిన వానలు.. రైతుల కంట కన్నీళ్లు



### వరి వెన్ను విరిచి.. పత్తిని ముద్ద చేస్తున్న గాలివాన

### చేతికొచ్చిన పంట వర్షార్పణం .. దిగాలు పడుతున్న రైతాంగం

మిర్యాలగూడ, అక్టోబర్ 24,( ప్రజాజ్యోతి ): ఆరుగాలం శ్రమించి.. పంట చేతికొచ్చే వేళ, అదును తప్పిన గాలి వానలు రైతాంగానికి కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. ఖరీఫ్ సీజన్ మొదట్లో సరిగ్గా వర్షాలు కురవక కొన్నిచోట్ల గింజలు మొలకలు రాక... ఈ కారు పంటల సాగు ఎలారా దేవుడా అని మదన పడుతున్న జిల్లా రైతాంగానికి... ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక లలో కురిసిన భారీ వర్షాలతో వరద పోటెత్తడంతో జలాశయాలు నిండి సకాలంలో సాగునీరందటి ఊపిరి పీల్చుకున్నారు. శ్రమకోర్చి సాగు చేశారు. పంట చేతికొచ్చేవేళ అదునుతప్పి కురుస్తున్న వర్షాలతో పంట నేలపాలై రైతులు విలపిస్తున్నారు. పొట్ట దశలో ఉన్న వరి వెన్ను విరిగి నేల వాలిపోతుండగా, కోత దశలో ఉన్న పత్తి గింజల్లో నీరు చేరి తడిసి ముద్దయి అన్నదాతను వణికిస్తున్న పరిస్థితి జిల్లాలో నెలకొంది. మరో రెండు రోజులు వాయుగుండం ప్రభావంతో మరో రెండు రోజులు వర్షాలు ఉన్నాయి అన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో రైతాంగం మరింత దిగాలు పడుతుంది.

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సుమారు 5.42 లక్షల ఎకరాలలో వరి, 5.76 లక్షల ఎకరాలలో పత్తి సాగు చేశారు. వరి పొట్ట దశలో ఉంది, బోర్లు



బావులు కింద వేసిన పంట చేతికి అంది వచ్చింది. పత్తి కూడా మొదటి కోత దశకు చేరుకుంది.ఇక నేడో, రేపో కోత మొదలుపెట్టే పనుల్లో రైతాంగం ఉండగా, కొద్దిరోజులుగా కురుస్తున్న వానలకు గాలి తోడు కావడంతో వరి వెన్ను విరిగిపోయి బురదలో నేల వాలిపోతున్నాయి. ఇక పత్తి పరిస్థితి కాయపగిలి మొదటి దశ కోత పనులు మొదల పెడుతున్న తరుణంలో వాననీరు గింజల్లో చేరి పత్తి తడిసిపోయి నల్లగా మారిపోతున్న పరిస్థితి నెలకొంది. దీంతో దిగుబడి తగ్గిపోయి పెట్టిన సాగు ఖర్చులు కూడా వెళ్లే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మార్కెట్ నిబంధనలతో మరింత బేజారు :**

ప్రతికూల వాతావరణానికి తోడు మార్కెట్ నిబంధనలతో రైతులు మరింత బేజారవుతు న్నారు. జిల్లాలో కృష్ణపట్టే ప్రాంతాలతో పాటు నల్లగొండ,మునుగోడు, దేవరకొండ తదితర ప్రాంతాలలోముందస్తుగానే పత్తి సాగు చేశారు. పంటకు సరైన ధర రావాలంటే ఐకెపి, సీసీఐ కేంద్రాల నిబంధనల మేరకు పంటను విక్రయించాల్సి ఉంది. ఐకెపి సెంటర్లలో గ్రేడ్ వన్ రకానికి 2389 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుంది. కానీ 17శాతం తేమ ఉంటేనే గ్రేడ్ వన్ గా పరిగణించబడుతుంది. ఐసీసీ కేంద్రాలలో 12శాతం తేమ వున్న పత్తిని గ్రేడ్ వన్ గా గుర్తించి క్వింటాకు 8110 రూపాయల ధర పలకనుంది. ప్రస్తుత పరిస్థితిల్లో గ్రేడ్ వన్ ధాన్యం రావాలంటే రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకునే వెసులుబాటు ఉండాలి కాగా ప్రస్తుత పరిస్థితుల్లో అలాంటి పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని రైతులు ఆక్రోషిస్తున్నారు. కొన్నిచోట్ల ముందస్తుగా కోసిన వరి ధాన్యానికి మిల్లర్లు క్వింటాకు 17 నుండి 18 వందల ధర మాత్రమే చెల్లిస్తామని, లేనిపక్షంలో తమకు అక్కర్లేదంటూ అంటుండటంతో పంట సాగుకు చేసిన ఖర్చులు కూడా వెళ్లే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లావ్యాప్తంగా మరో 15 రోజుల్లో వరి కోతలు ఊపు అందుకోనున్నాయి. ఈ తరుణంలో కురుస్తున్న వర్షాలు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

**ఉప్పు ద్రావణం తో ఊరట -ఏవో ధీరావత్ సైదా నాయక్ :**

గాలివానకు నేలకొరిగిన వరి పైరు బురదలో తడిసి మొలకెత్తకుండా ఉప్పు ద్రావణం పిచికారి చేయటం వలన ఊరట చెందవచ్చని మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి ధీరవత్ సైదా నాయక్ తెలిపారు. దీనితోపాటు వాతావరణ



అనుకూల పరిస్థితులను బట్టి పంట కోతలు ప్రారంభించాలన్నారు. ఇప్పటికే ముందస్తుగా కోసిన పంటలను సమీప వ్యవసాయ మార్కెట్ యార్డులలోఆరబెట్టుకోవాలని సూచించారు.

## మదర్ డైరీ బకాయి పాల బిల్లులు వెంటనే విడుదల చేయాలి

### - నూనెగూడెం పాల కేంద్రం వద్ద పాడిరైతుల నిరసన

గుండాల అక్టోబర్ 24( ప్రజా జ్యోతి): మదర్ డైరీ రైతులకు బకాయి పడ్డ పాల



బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పాడి రైతులు శుక్రవారం నూనెగూడెం పాల కేంద్రం వద్ద ఆందోళన చేశారు.ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు హాజరై సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ-రంగారెడ్డి జిల్లాల పరిధిలోని మదర్ డెయిరీ పరిధిలో సుమారు 300 పైచిలుకుగా పాల ఉత్పత్తి సేకరణ కేంద్రాలలో ప్రతి రోజూ 65 వేల మంది రైతులు సేకరణ కేంద్రాలకు పాలు పోస్తున్నారని తెలిపారు.జూలై నుంచి పాడి రైతులకు ఏడు బిల్లులకు గాను సుమారు రూ.30 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు.రోజులు గడుస్తున్నా బకాయిలను చెల్లించక పోవడంతో రైతులు ఆర్థికంగా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం జిల్లా మంత్రి స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి సరిపడా నిధులు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.నూనెగూడెం గ్రామంలో 40 రైతులకు 7,36,787బకాయిలు ఉండగా సొసైటీలో నిల్వ 1,60,028 రూపాయలు ఉన్నాయని వాటిని విడుదల చేసేందుకు అధికారులు చొరవ చూపాలని కోరారు.మదర్ డెయిరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి పాలకవర్గం పాడి రైతుల బకాయి బిల్లులు వెంటనే చెల్లించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గన్న మాధవరెడ్డి,అండెం విష్ణువర్ధన్ రెడ్డి,రఘుపతి రెడ్డి,నేవూరి బానుప్రకాశ్ రెడ్డి,బత్తిని నాగరాజు,మద్దెపురం మల్లేష్,రాము,మలిపెద్ది కోటీశ్వర్ రెడ్డి,వేణు,కప్పరి దయాకర్ రెడ్డి,పద్మారెడ్డి,జిట్ట సత్తయ్య,కారుపోతుల యాదయ్య,మచ్చ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు

## రైతులు, గిరిజనుల కోసం రోడ్లు మరమ్మతు చేయించిన చలమల కృష్ణారెడ్డి

### సొంత నిధులతో 12 కిలోమీటర్ల రోడ్లుకు మరమ్మతులు

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చల్లమల్ల కృష్ణారెడ్డిని సన్మానించిన రైతులు

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 24, (ప్రజా జ్యోతి) : రైతులు తమ వ్యవసాయ బావుల వద్దకు,





గిరిజనులు తమ తండాకు వెళ్లడానికి వీలు లేకుండా మారిన మట్టి రోడ్డును రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు చలమల కృష్ణారెడ్డి తన సొంత నిధులతో మరమ్మత్తు పనులు చేయించారు. గత రెండు నెలలుగా



కురుస్తున్న వర్షాలకు మట్టి రోడ్లు పూర్తిగా నడవడానికి కూడా పనికి రాకుండా మారిపోయాయి. గుంతలుగా మారి రాళ్లు, రప్పలు తేలాయి. మట్టి కోతకు గురై రైతులు నడవడానికి వీలు లేకుండా మారిపోయాయి. వ్యవసాయ పనులకు వెళ్లడానికి రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. గిరిజన విద్యార్థులు పాఠశాలకు రాలేకపోతున్నారు. ఈ విషయంపై నెలరోజుల క్రితం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రోడ్లు మరమ్మత్తు చేయాలని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో రైతులు కాంగ్రెస్ నేత చలమల కృష్ణారెడ్డిని కలిసి రోడ్డు మరమ్మత్తులు చేయించాలనే కోరారు. దీనికి స్పందించిన కాంగ్రెస్ నాయకుడు చలమల కృష్ణారెడ్డి తన సొంత నిధులను వెచ్చించి గత 15 రోజులుగా జెసిబి యంత్రంతో మరమ్మత్తులు చేపట్టారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం నుంచి మేళ్లచెరువు, గిరిజన తండా, నేల్లాం పాడు గుట్టల పైకి అటు నుంచి రాచకొండ పెద్దమ్మ గుడి రోడ్డు వరకు రోడ్లను మరమ్మత్తు చేయించారు. శుక్రవారం మరమ్మతు చేసిన పనులను చలమల్ల కృష్ణారెడ్డి కాంగ్రెస్ నాయకులు, రైతులతో కలిసి పరిశీలించారు. రైతులతో కలిసి మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. తాము అడిగిన వెంటనే రోడ్ల మరమ్మత్తు చేయించిన చలమల కృష్ణారెడ్డిని రైతులు గిరిజనులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాసమల్ల యాదయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలువేరు నరసింహ, నాయకులు బిట్టు సత్యనారాయణ, హరి కృష్ణ, చెక్క నరసింహ, బైకని నరేందర్, మీనుగు గోపాల్, చిలువేరూ యాదయ్య, అబ్బనగోని వంశీ, మహేశ్వరం విఘ్నేశ్వర్, రైతులు చిలివేరు బాలరాజు, నరాల నరసింహ, పర్థం లింగస్వామి, ఎడ్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చలమల కృష్ణారెడ్డి మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్ మేనకోడలు పెళ్ళికి హాజరై ఆశీర్వదించారు.

## డ్రైవర్లను కఠినంగా శిక్షించే హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దుచేయాలి

రామన్నపేట అక్టోబర్ 24(ప్రజా జ్యోతి ) రవాణా రంగ డ్రైవర్లను కఠినంగా శిక్షించే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన "హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని సి ఐ టి యు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా 4 వ మహాసభ రామన్నపేట లోని ప్రతాప్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షుడు యండి పాషా అధ్యక్షతన జరిగింది.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సి ఐ టి యు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ "భారత న్యాయ సంహిత" చట్టం సెక్షన్ 106(1)(2 ) బిల్లు విషయంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలో అభ్యంతరాలు తెలియజేసిన పట్టించు కోకుండ రాజ్య సభలో, లోక్ సభలో మెజారిటీ ఉన్నది అనే మంద బలంతో బిల్లును కేంద్రం తీసుకువచ్చిందని




విమర్శించారు.రోడ్ ప్రమాదాలు జరిగిన సమయంలో డ్రైవర్లు ప్రాణ భయంతో రక్షణ కోసం స్పాట్ లో ఉండకుండా వెళ్లిపోతే "హిట్ అండ్ రన్" కింద 7 లక్షల వరకు జరిమానా మరియు 10 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ చట్టం తెచ్చారని ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. దేశ జిడిపి లో 7% పైగా వాటా ఉండి ప్రజల గమ్యస్థానాలు చేర్చడంలో, వస్తు రవాణాలో 80% రోడ్ రవాణా ద్వారా జరుగుతుందనీ జిల్లాలో 50 వేలమందికి పైగా ,రాష్ట్రంలో 20 లక్షల మందికి పైగా ఈ రంగంలో పనిచేస్తున్నారని తెలియజేశారు.ముఖ్యమైన రంగాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని గత ప్రభుత్వం ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ కి 5 లక్షల ప్రమాద బీమా చేసిందని కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 అక్టోబర్ 08 నుండి నేటి వరకూ రెనివల్ చేయలేదని వెంటనే రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేశారు.మహాసభకు ముందుగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు యండి పాషా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ మహాసభలో సి ఐ టి యుజిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు, జిల్లా కమిటి సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు,యూనియన్ రాష్ట్ర కమిటి సభ్యులు యస్ డి ఉమర్, అప్పం సురేందర్, జిల్లా సహాయ కార్యదర్శి నానచర్ల రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు జొన్నకంటి దేవయ్య, నాయకులు మాంద్ర కోటయ్య, పల్లె సత్యం,స్వామి , బైకాని నరసింహ, గట్టు ఉపేందర్ , జల్లెల మల్లేష్ , బర్ల స్వామి, సింగపంగ శ్రీదర్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

వలిగొండ(ప్రజాజ్యోతి): వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన మచ్చ నాగస్వామి అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులకు ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత సహకారంతో 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేచారు. కార్యక్రమంలో మొగిలిపాక మాజీ ఎంపిటిసి రమేష్,ఉక్కుర్తి బిక్షపతి, మచ్చ స్వామి, మచ్చ రమేష్, మచ్చ బిక్షపతి, కృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ గంగమ్మ గుడి నూతన నిర్మాణానికి భూమి పూజ




**గాంధారి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** గాంధారి మండల కేంద్రంలో గత రెండు నెలలుగా కురిసిన అకాల వర్షాల కారణంగా శ్రీ గంగమ్మ గుడి కొట్టు కోపోయింది. శుక్రవారం నూతన నిర్మాణం ప్రారంభానికి భూమి పూజ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గంగపుత్ర సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి హరలే తానాజీ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవ్ యాదవ్, పలువురు స్థానిక నాయకులు, గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొ న్నారు. కార్యక్రమ నిర్వాహకులు, భవిష్యత్తులో గుడి నిర్మాణానికి సంబంధించి మరిన్ని సంప్రదాయ కార్యక్రమాలను కూడా చేపడతామని తెలిపారు.

## కోన సంద్రంలో గాలి కుంటు వ్యాది నివారణటీకాలు



**కమ్మర్ పల్లి అక్టోబర్ 24, ప్రజాజ్యోతి :** కమ్మర్ పల్లి మండలంలోని కోన సంద్రం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్నిచౌట్ పల్లి పశు వైద్యాధికారి డాక్టర్ వసంత్ కుమార్ ప్రారంభించారు. గోజాతి గేదేజాతి పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాల వేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి పశు వుకు తప్పకుండా టీకా వేయించుకోవాలని అలాగే ప్రతి ఆరు నెలలకు ఒకసారి గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలని సూచించారు. జీవాలు గాలికుంటు వ్యాధి బారిన పడడం వల్ల నోటిలో పుల్లతో చొంగ కారడం, కాలి డెక్కలలో పగుళ్లు ఏర్పడి నడవలేకపోవడం, పాల ఉత్పత్తి తగ్గిపోవడం, చూడి పశువులు అబార్షన్లు అవడం, వంటి లక్షణాలు ఏర్పడతాయి. కావున రైతులు ముందు జాగ్రత్త కొరకు తప్పకుండా గాలికుంటు నివారణ టీకాలు చేయించుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులు మరియు పశు వైద్య సిబ్బంది, సత్యం, స్పరన్ గోపాలమిత్ర, పాల్గొన్నారు.

## 42% రిజర్వేషన్స్ అమలు చేయాలి



**మోర్తాడ్ అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** శుక్రవారం హైదరాబాద్ లోని బీసీ రిజర్వేషన్సుల సాధనకు సాగుతున్న మహాధర్నాకు కొనసాగింపుగా మోర్తాడ్ తాసిల్దార్ కృష్ణ బీసీ ఎస్సిలు నివేదిక సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అన్ని పార్టీలతో కలసి అఖిల పక్షంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 9 షెడ్యూల్ లో చేర్చేలా చేయాలనీ కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లు పార్లమెంట్ లో పెట్టి పాస్ చేయాలనీ బీసీ ఎస్సి సంఘాలు డిమాండ్ చేశారు. తెలంగాణ బీజేపీ నాల్గురు ఎంపీలు బీసీ రిజర్వేషన్ల కోసం పదవులకు రాజీనామా చేసి తాము బీసీలవైపు ఉన్నట్లు చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి నాయకులు నర్సన్న రాజకుమార్ ఏ పీతంబారి కె తిరుపతి తోట భూమన్న మహారాజ్ జంభావ చమార్ పేపర్ భూమన్న మహారాజ్ మామిడి సాగర్ రాజేందర్ మల్లూరి రాజారాం మామిడి రాజు టి ప్రవీణ్ కుమార్ మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్



**మోర్తాడ్ అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** మండలంలోని తడపాకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బడిగిరి శ్రీనివాస్ కు ఇటీవల గుండె ఆపరేషన్ కావడంతో విషయం తెలుసుకొని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ శుక్రవారం ఆ కుటుంబాన్ని పరామర్శించరు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సహదేవ్ ఇటీవల గుండెకు స్టంట్ వేయడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకున్నారు ఆయన వెంట కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ నిర్వహణ



**ఇందల్వాయి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోగల ఏకలవ్య హై స్కూల్ నందు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం విద్యార్థులకు ఎస్సే రైటింగ్ కాంపిటేషన్ ఇందల్వాయి ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కలిగిస్తూ మత్తు పదార్థాల నిర్మూలన విషయాలపై ఎస్సే కాంపిటేషన్ నిర్వహించారు. ఈ కాంపిటీషన్ నిర్వహణ ఎస్సై సందీప్ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగిందని సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ బాబోయ్ ఘటోత్కచుడు ఆ నా.... రెడ్డి

- ఒకేసారి 24 కాంబో ప్యాక్ బాహుబలి పర్మిషన్స్
- ఆ కాలనీలో ఏం జరుగుతోంది .ప్రభుత్వ స్థలం ఎక్కడ ?
- ఏడి సర్వే చేసిన రికార్డులు భద్రంగా ఉన్నాయా?
- అక్కడ 24జలధార బోరుబావులువేయడం రికార్డ్
- పట్టా భూమి అడ్డుపెట్టుకొని ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలను





**ఆర్మూర్, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కోటార్మూర్ ఆ కాలనీలో ఏం జరుగుతోంది? చెరువు స్థలంలో గత ఎమ్మార్వో ప్రభుత్వ అధికారులు కలిసి ఏడి సర్వేయర్ ద్వారా సర్వే చేసి ప్రభుత్వానికి సంబంధించిన సర్వేనెంబర్ 202/3లో ఒకే ఎకరం ఏడు




గుంటల ప్రభుత్వ స్థలానికి హద్దులు గుర్తించి ఇది ప్రభుత్వ స్థలం అని ఆక్కడ ఒక పెద్ద బోర్డును ఏర్పాటు చేశారు. దానికి పక్కనే ఉన్నపట్టాసర్వే నెంబర్లు199,200, లో 43 గుంటల అంటే ఒక ఎకరం మూడున్నర గంటల భూమి పట్టాదార్ కు చెందినది ఈ స్థలాన్ని ప్లాట్లు గామార్చి బిల్డర్ కు విక్రయించారు. కొనుగోలు చేసిన ఆ బిల్డర్ యజమానుల దగ్గర ధర కుదుర్చుకొని ఇల్ల నిర్మాణం చేయడానికి ముందుకొచ్చి ప్రభుత్వ భూమిని ఆక్రమించి మున్సిపాలిటీ నుండి అడ్డదారిలో ఒకేసారి 24 ఇళ్లకు ఆన్లైన్ ద్వారా అనుమతులకు దరఖాస్తు పెట్టాడు టిపిఓ ఎలాంటి పర్యవేక్షణ చేయకుండానే అనుమతులను చేశారు. నిర్మాణానికి అనుమతి రాగానే ఆగమే గల మీద పనులను మొదలుపెట్టారు. అంతా హడావిడిగా పనులు మొదలుపెట్టేసరికి కాలనీవాసులకు అనుమా నం రావడంతో అవక్కయ్యారు. ఒకేసారి 24 బోరుబావు లను తవ్వించేశారు. జల వనరుల శాఖ అనుమతులు కూడా పరిశీలించలేదు పర్యావరణ శాఖ అనుమతి లేదు మరి ఆ నా.. రెడ్డి, మాటే శాసనమ అధికారులు అతనికి అడ్డు చెప్పకపోతున్నారా? లేక ఆమ్యమ్యాలు ఏమైనా అందుకున్నారా? ప్రభుత్వ స్థలాల అక్రమనకు గురైతే బాధ్యత వహించాల్సిన ఆ..అధికారి మౌనం వెనుక మర్మమేమిటి, ఇలాంటి ఫిర్యాదులు ఎందరు ఇచ్చిన చర్యలు తీసుకోవడం లేదు అనే విమర్శలు అయితే ఆర్మూర్ లో గుప్పు మంటున్నాయి ఏదేమైనా అనుమతులు లేని ఆ నిర్మాణాలను వెంటనే ఆపివేసి ప్రభుత్వ భూమిని కాపాడవలసిందిగా కాలనీవాసులు కోరుతున్నారు. సామాన్యులకు ఒక లెక్క ఉన్నత వారికి ఒక లెక్క అనే ధోరణి కనిపిస్తుంది ప్రభుత్వ స్థలం స్వాధీనపరుచుకుని కంచె ఏర్పాటు చేయాలి ఒకవేళ ఆ రియాల్టర్ ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేస్తే గనుక మున్సిపల్ ఇరిగేషన్ చట్టం ప్రకారం ఆ నిర్మాణాలను తొలగించాలి అలా జరగకపోతే అధికారులపై పలు అనుమానాలు ఆరోపణలు ఎదుర్కోవలసిన పరిస్థితి ఎదురవుతుంది న్యాయప రంగా ప్రభుత్వ భూముల రక్షణ చట్టం ఒక విధంగా చాలా అధికా రులకు ఉపయోగపడుతుంది దానిని ఉపయోగించుకొని ముం దుకెళ్తే ఎలాంటి సమస్యలు రావు గనుక ప్రభుత్వానికి లాభదాయ కంగా ఉన్న భూములను కాపాడవలసిన బాధ్యత అధికారులపై ఉంది.

## మహిళ మండలి భవనాన్ని ప్రారంభించిన పోచారం, బాల్ రాజు





**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 24(ప్రజాజ్యోతి) :** బాన్సువాడ పట్టణ కేంద్రంలోఎస్ డి ఎఫ్ నిధులు 19 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన మహిళా మండలి భవనాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు, ప్రారంభించారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు,నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

## పక్కదారి పడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు: గోత్రాల శివశంకర్




- ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు పేదలకు అందడం లేదు
- లోపాన్ని పసిగట్టే వారు లేకుండా పోయారు

**భిక్కనూరు అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు గోత్రాల శివశంకర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు పక్కదారి పడుతూ... బడుగు బలహీన వర్గాలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. వివిధ శాఖలలో జరుగుతున్న అవినీతిని గుర్తించి లబ్ధిదారులకు న్యాయం జరిగేలాగా చూడాలని ఆయన డిమాండ్ చేశాడు. అదేవిధంగా ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఇండ్లు కూలిన వారికి ఎలాంటి ఆర్థిక సహాయం అందకపోగా, నిలువ నీడ లేని పరిస్థితిలో ఉన్నారని వారిని అధికారులు గుర్తించి ఆదుకొని వారికి తగిన సహాయాన్ని అందించాలని కోరాడు. అలాగే పంట నష్ట పరిహారాన్ని కూడా చెల్లించి రైతులను ఆదుకొని రైతు ప్రభుత్వం అని చెప్పుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వ పనితీరు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగలి నరసింహులు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం





**కమ్మర్ పల్లి అక్టోబర్ 24, ప్రజాజ్యోతి :** కమ్మర్ పల్లి మండలం లోని కొత్త చెరువు తాండా, కోనసమందర్, ఇనాయత్ నగర్, బషీరాబాధ్, గ్రామలలో ఐకేపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సయ్య, తహసీల్దార్ ప్రసాద్ ప్రారంభిం చడం జరిగింది. పాలెం నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వం మహి ళాల కు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని మహిళా సంఘాలకు అధిక సంఖ్యలో కొనుగోలు కేంద్రాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలు కొనుగోలు కేంద్రాలను సద్వినియో గం చేసుకోవాలని కోరారు. ఏ గ్రేడ్ 2389 మరియు బి గ్రేడ్ 23 69 ప్రభుత్వం ధర నిర్ణయించడం జరిగిందని రైతులు దళారులకు అమ్మవద్దని చెప్పారు. తహసీల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ తేమ శాతం 17 మించకుండా మైచ్చర్ వచ్చిన వడ్లలను మాత్రమే తూకం చేయాలని తాలు తప్ప లేకుండ చూడాలని అన్నారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, ఐకేపీ ఏపియం కిరణ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శరత్, ఏఈఓ స్వామి సిసిలు ఏడేల్లి రవి, పీర్య నాయక్,భాగ్య వతి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్నోల్లా రేడ్డి, గుడిసె అంజమ్మ, సంతోష్, అనిల్, బుమేష్ గ్రామ సంఘాల అధ్యక్షురాలు కమిటీ సభ్యులు, ఐకేపీ విఓఏలు గంగాధర్, గణేష్, నయన, లత, బాలమణి, రుచిత, భాగ్య, రేవతి మహిళా సంఘాల సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## శేట్పల్లీలో అంగన్వాడి పిల్లలకు కుర్చీలు వితరణ



**మోర్తాడ్ అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** మోర్తాడ్ మండలంలోని శెట్ పల్లి గ్రామంలో గల రెండు అంగన్వాడి కేంద్రాలలో చదువుతున్న పిల్లలకు పదవి విరమణ పొందిన ధర్మోరా గ్రామానికి చెందిన రాజన్న శుక్రవారం 24 కుర్చీలను వితరణ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు సుమలత ఇందిరా ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెగడ ముత్తెన్న,అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**రామారెడ్డి అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** ఇటీవల అనారోగ్య సమస్య తో మరణించిన ఉప్పల్వాయి గ్రామానికి చెందిన కాల శ్రీనివాస్ కుటుంబానికి 4000/- రూపాయల ఆర్థిక సహాయం అందచేసిన రామారెడ్డి మున్నూరుకాపు మాజీ మండల కమిటీ సిండికేట్ సభ్యులు ఈ కార్యక్రమం లో మండల మాజీ అధ్యక్షులు బండి ప్రవీణ్,మాజీ గౌరవ అధ్యక్షులు తోట భూమయ్య,మాజీ ప్రధాన కార్యదర్శి గోపు నర్సింలు, మాజీ ప్రచార కార్యదర్శి మద్దికుంట బండి ప్రవీణ్, ఉప్పలవాయి కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



**సదాశివనగర్ అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పద్మాజివాడి సొసైటీ చైర్మన్ గంగాధర్ అన్నారు. శుక్రవారం సొసైటీ ఆవరణలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ సంగ్య నాయక్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం చైర్మన్ గంగాధర్ మాట్లాడుతూ.. రైతులు పండించిన మొక్కజొన్నను కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని, దళారులకు అమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర క్వింటాలుకు 2400 రూపాయలు చెల్లిస్తుందని తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ దేవేందర్, పద్మాజీ వాడి ఏఈవో శ్రీలక్ష్మి, లింగంపల్లి ఏఈఓ గాయత్రి, సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు

## సేవే తన లక్ష్యం




**బిక్కనూరు అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** బిక్కనూరు పెద్దమ్మ ఆలయం వద్ద ఆగస్టు నెలలో కురిసిన అకాల వర్షాల కారణంగా ఆలయ ప్రాంగణంలో పరిసరాలను అభివృద్ధి చేసే దిశగా కౌసల్యాదేవి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పెద్ద బచ్చ గారి జ్ఞాన ప్రకాష్ రెడ్డి 50 వేల రూపాయలతో మరమ్మత్తు పను లను చేపట్టడం జరిగింది. అదేవిధంగా బిక్కనూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యా ర్థుల శ్రేయస్సు కొరకు సీసీ కెమెరాలను విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండి రాములు,దప్పు రవి,శంకర్, సిద్ధ రాములు,ప్రభుత్వ ప్రధానోపాధ్యాయిరాలు పాల్గొన్నారు.

## భవిత పాఠశాలలో ప్రత్యేక ఫిజియోథెరపీ క్యాంప్



**గాంధారి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** గాంధారి మండల కేంద్రంలోని భవిత ప్రత్యేక పాఠశాలలో శుక్రవారం రోజున ప్రత్యేక ఫిజియోథెరపీ క్యాంప్ నిర్వహించబడింది. మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వాతి పేషెంట్ల వ్యాయామ పరీక్షలు నిర్వహించారు. మండల కేంద్రం పరిసర గ్రామాల దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విద్యాశాఖ అధికారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయుడు పెంటయ్య, సాయన్న పాల్గొన్నారు. విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు దివ్యాంగుల ఆరోగ్య, సంక్షేమానికి మేలుగా ఉంటాయని, భవిష్యత్తులో మరిన్ని క్యాంపులు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## కామారెడ్డి జిల్లా నూతన సిపిఓగా రఘునందన్



**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 24. (ప్రజాజ్యోతి) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో స్పాటిపై ఆఫీసర్గా విధులు నిర్వహించిన రఘునందన్ పదోన్నతిపై కామారెడ్డి జిల్లాకు సిపిఓగా బదిలీ అయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆయన, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్కు నోటుబుక్కులు అందజేశారు. కొత్త బాధ్యతల్లో సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా ఉండాలన్నారు..

# విజ్ఞాన వినియోగంతో ఉజ్వల భవిష్యత్తు పొందాలి

**నూతన పరిశోధనలకు "కావేరి" దేశంలోనే ఆదర్శం కావాలి**

**పరిశోధనా ఫలాలు రైతులకు చేరువ చేయాలి**

**వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలి**

**గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

ప్రజా జ్యోతి వర్గల్ అక్టోబర్ 24: జాతీయ ప్రమాణాలతో కూడిన కావేరి విత్తన పరిశోధన కేంద్రం జాతీయస్థాయిలో ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ ఆకాంక్షించారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం గౌరారం శివారులోని కావేరి విత్తన పరిశోధన కేంద్రం, కావేరి విశ్వ విద్యాలయం పరిశీలించి ఇంటిగ్రేటెడ్ రీసెర్చ్ సెంటర్ ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగంలో



విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి వాటి పరిశోధనా ఫలాలను రైతులకు చేరువ చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా పరిశోధనా విద్యార్థులు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను పొంది మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు. నూతన సాంకేతికతతో అద్భుత వంగడాలు, ఆహార సంపద సృష్టించి దేశ పునర్నిర్మాణంలో కావేరి విద్యార్థులు భాగస్వాములు కావాలని కోరారు. యువ శాస్త్రవేత్తలకు అద్భుతాలు సృష్టించే సత్తా ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ముందుకెళ్లాలని చెప్పారు. ముఖ్యంగా దేశంలోనే మొట్టమొదటి అగ్రిటెక్ యూనివర్సిటీ కాగా, ఆధునిక సాంకేతికత జోడించి పరిశోధన విద్యార్థులు క్షేత్రస్థాయిలో విశిష్ట సేవలు అందించాలని అన్నారు. విద్యార్థులు సమాజ మార్పుకు దిక్సూచిలా ఉండాలని, విజ్ఞానాన్ని వినియోగించి ఉజ్వల భవిష్యత్తును అందిపుచ్చుకోవాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తు, ప్రాక్టికల్ నాలెడ్జ్ కి ప్రాధాన్యత ఇస్తూ విభిన్న రంగాలకు ప్రాధాన్యత ఇచ్చే విజన్ తో ముందుకు వెళ్తున్న కావేరి విత్తన పరిశోధన కేంద్రం చక్కటి ఫలితాలు సాధించి ఖ్యాతి గడించాలని ఆకాంక్షించారు. డ్రోన్ టెక్నాలజీ అభివృద్ధితో నిరంతర ఆవిష్కరణలు జరగాలని, దైనందిన జీవితంలో డ్రోన్



టెక్నాలజీ ముఖ్య భూమిక పోషిస్తుందని అన్నారు. అంతేగాకుండా పర్యావరణానికి హాని జరగకుండా సహజ సిద్ధంగా లభించే సేంద్రియ ఎరువుల వినియోగంతో భూసారం పెరిగి ఆరోగ్యకర ఆహార ఉత్పత్తులు సాధించాలని వివరించారు. కాగా మొదటగా కావేరి విశ్వవిద్యాలయం సాధించిన పురోగతి, క్షేత్రస్థాయి పరిశోధనలు, అధునాతన వసతులు, ఎంటమాలజీ, పాథాలజీ, బ్రీడింగ్ , ఫిజియోలజీ ల్యాబ్స్ తదితర పరిశీలించగా, విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ లో వివిధ రకాల డ్రోన్ టెక్నాలజీ, రోబో టెక్నాలజీ, 3డి ప్రింటింగ్, ఏఆర్ అండ్ విఆర్ మోడల్స్, అగ్రికల్చరల్ ఇన్నోవేషన్స్ తిలకించారు. అనంతరం వైస్ చాన్సలర్ ప్రవీణ్ రావు మాట్లాడుతూ కావేరి యూనివర్సిటీ అద్భుత పరిశోధనలతో దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. కావేరి సీడ్స్ కంపెనీతో సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు రాష్ట్ర వ్యవసాయ రంగానికి మనోబలం కలిగిస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హైమావతి, పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్, ఏసిపి నర్సింలు, ఆర్డీవో చంద్రకళ, ఎమ్మార్వో రఘువీరా రెడ్డి, కావేరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ శ్రీనివాసులు, స్టూడెంట్ వెల్ఫేర్ డైరెక్టర్ హర్ష పోలసాని, అగ్రికల్చరల్ డీన్ ప్రతాప్ కుమార్ రెడ్డి, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ కొండా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి

సిద్దిపేట అర్బన్ అక్టోబర్ 24(ప్రజాజ్యోతి): 2024 సంవత్సరం మార్చి నెల నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన రిటైర్మెంట్ బకాయిలను



వెంటనే చెల్లించాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (2024) సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పొన్నమల్ల రాములు అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పెండింగ్ బకాయి లను విడుదల చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పొన్నమల్ల రాములు మాట్లాడుతూ రిటైర్మెంట్ అయి 18 నెలలు గడుస్తున్న తమకు రావాల్సిన డబ్బులు చెల్లించకపోవడం దారుణం అన్నారు. పెండింగ్లో ఉన్న తమ రిటైర్మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించి మమ్మల్ని ఆదుకోవాలని అన్నారు.

## రైతులకు కిసాన్ కాపాస్ యాప్ గురించి అవగాహన

**- వ్యవసాయ అధికారి స్వప్న జాదవ్**

కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్24 మండల పరిధిలోని పీర్ల తండా గ్రామ పంచాయతీ లోపత్తి రైతులకు కిసాన్ కాపాస్ యాప్ గురించి అవగాహన కల్పించడం జరిగింది.అదే విధంగా పత్తి పంట సాగు చేసిన వారి యొక్క రైతుల వివరాలు గ్రామపంచాయతీ లో తెలపడం



జరిగింది . పత్తి పండించిన రైతులు తమ యొక్క పత్తిని సీసీఐ కు మద్దతు ధరకు అమ్మాలంటే ముందుగా ప్రతి రైతు వ్యక్తిగతంగా "కపాస్ కిసాన్" అనే మొబైల్ యాప్ ను ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకుని తమ యొక్క మొబైల్ నెంబర్ తో లాగిన్ అయ్యి, స్లాట్ బుక్ చేసుకుని, స్లాట్ బుక్ అయిన తేదీకి మరియు మిల్లుకు పత్తిని తీసుకుని వెళ్లగలరు. స్లాట్ బుక్ చేసుకోకుండా వెళ్తే పత్తి కొనుగోలు చేయుటకు అవకాశం లేదు. పత్తి వేసిన రైతుల ఫోన్ నెంబర్ యాక్టివేషన్ లేనివారు ఫోన్ నెంబర్ అప్డేట్ చేసుకోవడం కోసం మీ సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారుల దగ్గరికి వెళ్లి చేయించుకోగలరు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి స్రవంతి రైతులు గణేష్, ఫుల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు సమయపాలన పాటించాలి

- ప్రజలకు మెరుగైన వైద్యం అందాలి
- పీహెచ్సీలలో మందులన్నీ అందుబాటులో ఉండాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 24: వైద్యులు సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్





రాజ్ వైద్యులకు సూచించారు. శుక్రవారం హవేలీ ఘనపూర్ మండలంలోని సర్దన గ్రామం లో ఉన్న పీహెచ్సీ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్ హాజరు పుస్తకాలను, మందులను పరిశీలించారు. రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వైద్యులందరూ తప్పకుండా సమయపాలన పాటించాల న్నారు.పేదలందరికీ ఉచిత నాణ్యమైన వైద్యం అందాల న్నారు. అందుబాటులో అన్ని రకాల మందులు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారిగా రమేష్ అదనపు బాధ్యతలు

**కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రమేష్**

మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 24 : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తూప్రాన్‌లో ఫిసికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న జి.రమేష్ గురువారం జిల్లా యువజన మరియు క్రీడల అధికారిగా అదనపు భాద్యతలు స్వీకరించారు.కాగా జిల్లా విద్యాదికారి డి. రాధకిషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సుదర్శన్ మూర్తి, ఏఎంఓ తో కలెక్టర్ ను మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.



## సేంద్రియ ఎరువుల తయారీని సమర్థవంతంగా నిర్వహించాలి

**తడి పొడి చెత్తను వేరు చేయాలి**

**డంపు యార్డ్ లో వ్యర్థాలను దహనం చేయవద్దు**

**మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్**

దుబ్బాక, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి): దంప్ యార్డ్, డిఆర్సిసి కేంద్రంలో నిల్వ ఉంచిన తడి, పొడి చెత్తను ఎప్పటికప్పుడు వేరు



చేసి, తడి చెత్త, వ్యర్థాల నుంచి చేపట్టే సేంద్రీయ ఎరువుల తయారీ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ కె.రమేష్ కుమార్ అన్నారు.
శుక్రవారం రోజున దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట డంపు యార్డు మరియు డీఆర్సీసీ కేంద్రాన్ని ఆయన సిబ్బందితో కలిసి



పరిశీలించారు. ఈ సందర్భంగా తడి చెత్తతో తయారుచేసిన సేంద్రియ ఎరువులను పరిశీలించి, డంపు యార్డ్ లో వ్యర్థాలను దహనం చేయవద్దని సిబ్బందికి సూచించారు. అనంతరం ధర్మాజీపేట ఏడవ వార్డులోని అంగన్వాడీ కేంద్రాన్ని, నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ సిబ్బంది సహకారంతో అంగన్వాడీ కేంద్రంలో విద్యుత్ కనెక్షన్ ను పునరుద్ధరించినట్టు తెలిపారు. నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం వద్ద ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను, గడ్డిని పురపాలక సిబ్బంది తో తొలగించామన్నారు. అదే వార్డులో నూతనంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను పరిశీలించి, నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తయ్యేట్టు చొరవ తీసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. లచ్చపేట ఆదర్శ పాఠశాలలో 7 లక్షలతో చేపట్టి, పూర్తిచేసిన మురుగు కాలువ నిర్మాణాన్ని పరిశీలించారు.ఆయన వెంట వర్క్ ఇన్స్పెక్టర్ బుస్స ప్రవీణ్, శానిటరీ అధికారి శ్రీకాంత్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.

## పెద్ద శంకరంపేట్ లో పోలీస్ సంస్మరణ దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ..

**జెండా ఊపి ప్రారంభించిన సీఐ రేణుక రెడ్డి.**

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి: పోలీస్ సంస్మరణ దినోత్సవం సందర్భంగా పెద్ద శంకరంపేట







పట్టణంలో అల్లాదుర్గ సిఐ రేణుక రెడ్డి ,పేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో పలు పోలీస్ స్టేషన్ల సిబ్బంది తో విద్యార్థులు యువత పెద్ద శంకరంపేట పట్టణంలో సైకిల్ యాత్రను నిర్వహించారు.. ఈ సైకిల్ యాత్రను సిఐ రేణుకా రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి సేవ చేసిన సైనికులు వీర జవాన్ల త్యాగాల స్మరించుకునే రోజు అని ప్రతి పౌరుడు దేశ పతాకం పట్ల గౌరవం కలిగి ఉండాలి అని అన్నారు.. ఈ ర్యాలీలో పట్టణంలోని పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాలు చేతబట్టి దేశభక్తి నినాదాలు చేస్తూ పోలీస్ సిబ్బందితో సైకిల్ యాత్ర నిర్వహించారు.

## దళారుల నమ్మి రైతులు మోసపోవద్దు

**- దుబ్బాక నియోజకవర్గ ఆత్మా కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి**

**- తొగుటలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్**

తొగుట అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి): దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని



దుబ్బాక నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన తొగుట మార్కెట్ యార్డ్ లో కాన్గల్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించే మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్నలకు రెండు వేల నాలుగు వందల మద్దతు ధరను అందిస్తుందని, రైతులు దళారూలను నమ్మి మోసపోవద్దన్నారు. మక్కాలను కోనుగోలు చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని రైతులు అధైర్యపడొద్దని, రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూడాలని, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మోహన్, కాన్గల్ సొసైటీ సీఈవో గంగారెడ్డి, వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, మాజీ సర్పంచ్ పాగాల కొండల్ రెడ్డి, తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఊళ్లేంగాల సాయిముదిరాజ్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు చిక్కుడు బాలమల్లు, సంతోష్ నాయకులు కొంగరి నర్సింలు, మైపాల్ రెడ్డి, బూసనిరంజన్ రెడ్డి, ఎన్నం భూపాల్ రెడ్డి, మల్లారెడ్డి, బుర్ర నర్సింలు, బాలరాజు, భరత్, బర్రెంకల స్వామి, చిక్కుడు స్వామి, బీరయ్య, తదితరులు పాల్గొన్నారు,

## గోరక్షకులపై దాడులను సహించం

**-హిందూ వాహిని మండల అధ్యక్షులు పల్లె బాలాజీ రావు**

అందోలు, అక్టోబర్ 24, (ప్రజాజ్యోతి): ఎంఐఎం గుండాలైన గోహంతకులు గోరక్షక్ ప్రశాంత్ ను గన్నుతో కాల్చిన చర్యను తీవ్రంగా ఖండిస్తూ అందోల్ నియోజకవర్గ పరిధిలోని వట్టిపల్లి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా హిందూ వాహిని మండలాధ్యక్షుడు పల్లె బాలాజీ రావు మాట్లాడుతూ.. హైదరాబాదులోని ఘట్కేసర్ లో గోరక్షక్ ప్రశాంత్ పై తుపాకితో



దాడి చేసిన వారికి ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని విమర్శించారు. గోరక్షకులపై దాడులు జరిగితే ఎంత మాత్రం సహించేది లేదన్నారు. దాడికి పాల్పడ్డ వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై గోరక్షకులపై జరిగిన దాడిని ఖండిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసేందుకు పూనుకున్నామన్నారు. హిందూ వాహిని వట్ పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ సీఎం దిష్టి బొమ్మ దహన కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలను వట్ పల్లి ఎస్ఐ లవకుమార్ అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తీసుకెళ్ళగా పోలీసుల ఈ చర్యను ఖండిస్తూ అరెస్ట్ లతో అణచివేయాలనుకోవడం మంచిది కాదన్నారు. నిందుతుడిని కఠినంగా శిక్షించకపోతే తెలంగాణ వ్యాప్తంగా హిందూ సంఘాల ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో ఉద్యమాలు చేపడతాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల హిందూ వాహిని అధ్యక్షులు పల్లె బాలాజీ రావు, ఉపాధ్యక్షులు వంశీ కృష్ణ రెడ్డి, సుధాకర్ రెడ్డి, యువ వ్యాయామ్ ప్రముఖ్ వీరేషం, బీజేవైఎం సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అరవింద్, ఆంజనేయులు, ప్రశాంత్, తదితర హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే లక్ష్యం: నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి

కొల్చారం (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 24 : నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన సంకల్పంతో సంగాయిపేట గ్రామంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పిసిసి



లక్ష్యమని పిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని సంగారెడ్డి గ్రామాన్ని సందర్శించారు.దేశవ్యాప్తంగా ప్రజలను అవగాహన పరుస్తూ ఓటు చోరీ జరుగుతున్న విషయాన్ని జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన ఓటు చోరీకి మద్దతుగా ప్రతి గ్రామంలో నుండి 100 మంది సంతకాలు సేకరణ చేయాలని ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో సంతకాల సేకరణ ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమంలో మల్లేష్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆగంగౌడ్,మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, నాయకులు సంజీవరెడ్డి, నరసింహారెడ్డి ,యోహాన్, బాధ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.సంగాయిపేట కమ్మరి వెంకటేశం చారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.అదే గ్రామం లో నిర్మిస్తున్న ఇందిరమ్మ లబ్ధిదారుని ఇంటికి వెళ్లి ఇంటి నిర్మాణాన్ని పరిశీలించగా త్వరలో



గృహప్రవేశం రావాలని లబ్ధిదారుడు కోరారు. రంగంపేట,రాంపూర్ గ్రామానికి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి పంపిణి చేశారు. చిన్న గన్పూర్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గాయపడ్డ మల్లేష్ కుటుంబాన్ని ఆవుల రాజిరెడ్డి పరామర్శించారు.అలాగే అట్టి ప్రమాదంలో మరణించిన మంగలి దూరప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.అనంతరం నాయకులు ప్రభాకర్ రెడ్డి మాతృమూర్తి మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## సొంత ఖర్చుతో పొలాలకు దారిని మరమ్మత్తు చేయించిన నాగవర్ధన్





పరిగి, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి) : రైతులు పంట పొలాలకు వెళ్లడానికి దారి గత వర్షాలకు పాడవడంతో యువజన కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ తన స్వంత డబ్బుల తోపాటు తాను కూడ శ్రమ దానం చేసి మరమ్మత్తు చేయించారు. వర్షాకాలంలో అతి భారీ వర్షాలు పడడంతో భారీ ఎత్తున వరదలు వచ్చి శకరకంత వాగు శివారు ప్రాంతం లో ఉన్న మట్టి రోడ్డు కొట్టుకపోయింది. ఇరువైపులా నడవాలన్నా పండించిన పంటను వాహనాలలో తీసుకురావాలన్న రాకపోకలకు పూర్తిగా ఆగిపోవడంతో ఎన్నో రోజుల నుండి రైతులు ఇబ్బంది పడటంతో నాగవర్ధన్ తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి జెసిబి సహాయంతో రోడ్డు బాగు చేసి సమస్యను పరిష్కరించారు. అతి త్వరలో గ్రామం లో ఉన్న అన్ని మట్టి రోడ్లు రైతుల పంట పొలాలకు వెళ్ళే రోడ్డు మార్గాలు పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కృషితో సమస్యలు లేని గ్రామంగా తీర్చి దిదడమే నా లక్ష్యం అని యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ అన్నారు.

## గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**– ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్**



**కేశంపేట అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** దళారీల మాటలు నమ్మి ధాన్యాన్ని తక్కువ రేటుకు అమ్ముకోవద్దనే సంకల్పంతోనే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆరు కాలం ఎండనక వాననక కష్టం చేసి పండించిన పంటను దళారీల మాటలు నమ్మి మోసపోవద్దు దని ఆయన అన్నారు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం రై తులు పండించిన పంట గిట్టుబాటు ధరకు అమ్ముకునే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందస్తుగా ఏర్పాటు చేసిందన్నారు ధాన్యాన్ని ఎండబెట్టి మంచి రేటుకు అమ్ముకోవాల్సిందిగా రైతులను కోరు ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్ మాజీ జడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి ఎంపీ ఓ కిష్టయ్య ఏవో శిరీష మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప శ్రీధర్ రెడ్డి కరుణాకర్ రెడ్డి రాములు పర్వతాలు నాగేశ్వర్ ప్రేమ్ కుమార్ గౌడ్ ప్రకాష్ గౌడ్ గ్యార నరేష్ అల్లాటి కృష్ణయ్య రాజేందర్ రెడ్డి పల్లె ఆనంద్ కుమార్ దర్శన్ లతోపాటు నాయకులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.


## మంఖాల్ పారిశ్రామిక వాడ నుంచి పొల్యూషన్‌తో పెను ప్రమాదం

**– ఆయిల్ కంపెనీల నుంచి విషపూరితమైన కాలుష్యం విడుదల**
**– కలుషితమవుతున్న చెరువులు కుంటలు**
**– కాలుష్యంతో ఎండిపోతున్న పంట పొలాలు**
**– కెమికల్ వాటర్ తాగి మూగజీవాలు మృత్యువాత**
**– పట్టించుకోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు**
**– ఆయిల్ కంపెనీలపై చర్యలు చేపట్టాలని కోరుతున్న స్థానిక ప్రజలు**




**మహేశ్వరం, అక్టోబర్ 24, (ప్రజాజ్యోతి) :** మంఖాల్ పారిశ్రామిక వాడ విపరీతంగా దుర్వాసన వెదజల్లుతుంది. మహేశ్వరం మండలంలోని మంఖాల్ పారిశ్రామిక వాడ లోని ఆయిల్ కంపెనీలు విష పూరితమైన కెమికల్‌తో కూడిన నీరు బయటికి వదులుతున్నారు. దీంతో మొహబ్బత్ నగర్, ప్రాజెయ్, మంఖాల్,పరిసర ప్రాంతాల పంట పొలాలు పూర్తి నీటి కాలుష్యం అయుందాన్ని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.ఆయిల్ కంపెనీలు విషపూరితమైన కెమికల్ వాటర్ ను విడుదల చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని స్థానిక రైతులు పేర్కొంటున్నారు.శ్రీశైలం జాతీయ రహదారి నుంచి మహేశ్వరం గేటు నుంచి మహేశ్వరం మండల కేంద్రం వెళ్ళే ప్రధాన రహదారి పై దుర్వాసన విపరీతంగా వస్తుంది.నిత్యం ప్రయాణికులు కిలో మీటర్ దూరం ముక్కు మూసుకొని వెళ్లే దుస్థితి ఏర్పడిందాన్ని ప్రయాణికులు తెలుపుతున్నారు. మంఖల్ ఐడీఏ కంపెనీల నుండి వచ్చే కెమికల్ వాటర్ మహేశ్వరం మంఖాల్ చెరువు నుంచి తుక్కుగూడ మీదుగా రావిరాల పెద్ద చెరువులో చెరువులో కెమికల్ నీరు కలుస్తుంది.రావిరాల పెద్ద చెరువులో ఉన్న చేపలు కెమికల్ వాటర్ ను తట్టుకోలేక మృతి చెందుతున్నాయని మత్స్యకారులు చెబుతున్నారు.కెమికల్ వాటర్ నుండి వచ్చే దుర్వాసన భరించలేకపోతున్నామని ప్రయాణికులు తెలుపుతున్నారు.పలు ఆయిల్ కంపెనీలు ఎటువంటి నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా యాజమాన్యాలు కంపెనీలను నడిపిస్తున్నాయన్నారు.వలస కూలీలతో కంపెనీల యాజమానులు 24 గంటల పాటు దుమ్ములో పని చేయిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా నడిచే కంపెనీలు వాయు కాలుష్యాన్ని కల్తీ చేస్తూ కలుషితమైన పొగతో వాతావరణాన్ని దెబ్బతీస్తున్న కంపెనీల పై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రకృతిని పాడు చేస్తూ ప్రజలకు రైతులకు ఇబ్బంది కలుగుతున్నాయన్నారు.

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు పొల్యూషన్ విడుదల అవుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. కంపెనీల నుండి వచ్చే కెమికల్ వాటర్ చెరువులకు వచ్చే వర్షపు నీరు కాలువల ద్వారా కలుషితమై పంట పొలాలు నాశనం అవుతున్నాయన్నారు. ప్రకృతి హాని కలిగించే కంపెనీలపై వెంటనే చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు,అధికారులు కోరారు.








## అన్వేషిక - ప్రయోగ దర్శిని జీవశాస్త్రా రచనలో భాగమైన శాంత్ కుమార్










**● పుస్తక రచనలో రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న 32 మంది సబ్జెక్టుల నిపుణులు ● జిల్లా నుండి పాల్గొన్న జెడ్పిహెచ్ఎస్ దాదాపూర్ జీవశాస్త్ర ఉపాధ్యాయుడు శాంత్ కుమార్**

**పరిగి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలల్లో కృత్యాధార బోధనను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలకు పరికరాలను సరఫరా చేసింది. ప్రయోగ పరికరాల వినియోగం కృత్యాల నిర్వహణ విద్యార్థులకు సులభతరం చేయడానికి ప్రత్యేకంగా ఎస్.సి. ఈ.ఆర్.టి 6 నుంచి 10వ తరగతులకు అన్వేషిక – ప్రయోగ దర్శినిని రూపొందించింది. జీవ భౌతిక గణిత శాస్త్రాలకు సంబంధించిన ఈ ప్రయోగ దర్శనీయులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి పాఠశాలకు సరఫరా చేయబడుతున్నాయి. విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఉపయోగపడే విధంగా తయారు చేయబడిన ఈ పుస్తక రచనలు రాష్ట్రవ్యాప్తంగా 32 మంది సబ్జెక్టులు నిపుణులు పాల్గొన్నారు. అందులో వికారాబాద్ జిల్లాకు చెందిన జెడ్పిహెచ్ఎస్ దాదాపూర్ జీవశాస్త్ర ఉపాధ్యాయుడు శాంత్ కుమార్ పాలుపంచుకున్నారు. ఈ పుస్తకాలు కృత్యాదార బోధనలను సులభతరం చేస్తూ విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఉపయోగపడేలా ఉంటాయని తను ఎనిమిదో తరగతి జీవశాస్త్రానికి సంబంధించిన పుస్తక రచనలో పాలుపంచుకున్నట్లు శాంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయ బృందం శాంత్ కుమార్ కు అభినందించారు.

## విద్యాసంస్థల తరలింపుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టతనివ్వాలి



**● కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి కి కేడిపి జేఏసీ ఆధ్వర్యంలో మెమోరండం**
**● విద్యాసంస్థల తరలింపును వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తాం కేడిపి జేఏసీ**

**కొడంగల్ అక్టోబర్ 24 ప్రజాజ్యోతి :** మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలు తరలించవద్దని కెడిపి జేఏసీ కన్వీనర్ కోట్రికే లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ గంటి సురేష్ కుమార్, ఎరన్ పల్లి శ్రీనివాస్, రమేష్ బాబు లు అన్నారు, శుక్రవారం కోడంగల్ లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతిరెడ్డి హాజరు కావడంతో కేడిపి జేఏసీ ఆధ్వర్యంలో మెమోరండం అందించారు, అనంతరం శంకుస్థాపన చేసి బయటకు వస్తున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతిరెడ్డి ని కేడిపి జేఏసీ నాయకులు మీ వైఖరిని స్పష్టం చేయాలని కోరగా ఎటువంటి సమాధానం ఇవ్వకుండా బయలుదేరారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలుగచేసుకొవడంతో మాట మాట పెరిగి కొంత గందరగోళ వాతావరణం నెలకొంది, పోలీసులు కలగజేసుకోవడంతో గందరగోళం సద్దుమణిగింది,కేడీపీ జేఏసీ సభ్యులు మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపు పై కాంగ్రెస్ పార్టీ నాయకుల వైఖరి స్పష్టం చేయాలని నినాదాలు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడంగల్ లో నిర్మించనున్న మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపును ఆపాలన్నారు, మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను ఎందుకు తరలిస్తున్నారు ప్రభుత్వం స్పష్టత నివ్వాలన్నారు, మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపుతో ఈ ప్రాంతం నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోడంగల్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాడనే ఆలోచనతో కోడంగల్ ప్రాంత ప్రజలు ఉన్నారన్నారు, కోడంగల్ ఎడ్యుకేషన్ హబ్ గా ఏర్పాటుచేసి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలన్నారు, విద్య, వైద్యానికి ఈ ప్రాంతం నోచుకోలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతం విద్య, వైద్యానికి ఇతర ప్రాంతాలకు వెళ్ళరని భావించిన ప్రజలకు నిరాశ ఎదురయిందన్నారు, ఈ ప్రాంతం నుండి మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలు తరలిస్తే చూస్తూ ఊరుకోమని పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపు పై స్పష్టమైన వైఖరి చెప్పాలన్నారు, ఈ కార్యక్రమంలో కేడిపి జేఏసీ నాయకులు భీమరాజు. సూర్య నాయక్. మాసాని వెంకటయ్య. పవన్ లాహోటి. శాంత కుమార్. నర్మద కిష్టప్ప. ఉడిమేశ్వరం మధు. నవాజ్. పకీరప్ప. తుకారం. చిన్నయ్య. వికార్. తిరుమలేష్. భగవంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ భవన నిర్మాణానికి 50 లక్షల నిధులు మంజూరు

**– క్రీడాకారులకు క్రికెట్ కిట్లను అందజేసిన మంత్రి వాకిటి శ్రీహరి – తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**







**తాండూరు అక్టోబర్ 24 ప్రజాజ్యోతి :** తాండూర్ పట్టణ శివారు బైపాస్ రోడ్ మార్గంలో నూతనంగా నిర్మించనున్న ముదిరాజ్ భవనం నిర్మాణానికి రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమ,మత్స్య సంపద, క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ స్థానిక ముదిరాజ్ నేతలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టులను దశలవారీగా పూర్తి చేసి సాగు విస్తరణం పెంచుతామని చెప్పారు. అలాగే తాండూరు నియోజకవర్గంలోని ముదిరాజ్ లకు నూతంగా రూ 50 లక్షల నిధులతో ముదిరాజ్ భవన నిర్మాణం చేపడతామని చెప్పారు. యుతకు స్వయం ఉపాధి కోసం అన్ని నియోజకవర్గలలో సెట్విన్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. తాండూర్‌లో మైదానం (ఔట్ డోర్ స్పోర్ట్స్ స్టేడియం) నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులు కేటాయిస్తామన్నారు. యువత చెడు వ్యసనాలు వదిలి, మైదానం బాట పట్టాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే బీయంఆర్ మాట్లాడుతూ తాండూర్ లో బీసీలలో సంఖ్యాపరంగా కూడ ముదిరాజ్ లు అధికంగా ఉన్నారన్నారు. 2023 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ముదిరాజ్ ల పాత్ర కీలకమని గుర్తు చేశారు. 2023 నవంబర్ 24న వందలాది మంది ముదిరాజ్ బిడ్డలందరూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకై కదంతొక్కి తన గెలుపు కోసం అండగా నిలబడ్డారని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు ముదిరాజ్ భవన్ నిర్మాణంకోసం రాష్ట్ర మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్నామన్నారు. జనాభాలో సగభాగం ఉన్న బీసీలు, అదేవిదంగా బీసీలలో అధికంగ ఉన్న ముదిరాజ్ లు విద్య, ఉద్యోగాలు, రాజ్యాధికారం కోసం బీసీ, ముదిరాజ్ సంఘాలు అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర ఉందన్నారు. ఈ సమాజంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ సభ్యుడు రమేష్ మహారాష్, రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ సుజాత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, ఉత్తమ్ చంద్,దార సింగ్,హన్మంత్, లొంక నర్సిములు, తాండూర్ నియోజకవర్గానికి చెందిన ముదిరాజులు తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ బాస్ కేసీఆర్‌ను కలిసిన రవీందర్ యాదవ్

**– కేసీఆర్‌కు శాలువాను అందజేసిన రవీందర్ యాదవ్ – జూబ్లీహిల్స్‌లో విజయం సాధిస్తున్నామని రవీందర్ యాదవ్ వెల్లడి**
**– హర్షం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ – నాడు మున్సిపల్ మంత్రిగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన ఘనత కేటీఆర్ దే**
**– కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు**
**– శేరిలింగంపల్లి యువ నాయకులు, భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ స్పష్టం**





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ తొలి ముఖ్య మంత్రి, భారాస అధినేత కేసీఆర్ శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ కలిశారు. వ్యవసాయ క్షేత్రంలో కలిసి ఆయనకు శాలువాను అందించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్‌తో కేసీఆర్ కొద్ది సేపు సరదాగా ముచ్చటించారు. శేరి లింగంపల్లిలోని కార్యక్రమాలు, పార్టీ విధానాలపై అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలోని పరిస్థితులను రవీందర్ యాదవ్ కేసీఆర్ దృష్టికి తీసుకు వెళ్లారు. అలాగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార శైలిని చర్చించారు. జూబ్లీహిల్స్ లో భారాస బంపర్ మెజార్టీతో గెలవబోతుందని రవీందర్ యాదవ్ గులాబీ బాస్ కేసీఆర్‌కు వెల్లడించారు. అనంతరం కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. హైదరాబాద్ ను అభి వృద్ధి చేసిన ఘనత మాజీ మంత్రి కేటీఆర్ దే అన్నారు. నాడు మున్సిపల్ శాఖ మంత్రిగా జూబ్లీహిల్స్‌తో పాటు అన్ని ప్రాంతాల్లో ఫ్లై ఓవర్లు, రోడ్లు, డ్రైనేజీ, గ్రీనరీతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేసి చూపించారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌ను ఆగం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ప్రజల ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని రవీందర్ యాదవ్ వెల్లడించారు.

## ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్



**పరిగి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపాలిటీ పరిధిలోని తుంకుల్ గడ్డ లో నూతనంగా నిర్మించిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రజల భద్రత, చట్ట పరిరక్షణ అని తెలిపారు. నూతన ఎక్సైజ్ స్టేషన్ ప్రారంభంతో ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందుతాయని తెలిపారు. కల్తీ మద్యం విక్రయం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని, ఇటువంటి అక్రమాలను అరికట్టేందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీస్ శాఖ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గందోత్సవ పోస్టర్‌ను విడుదల చేసిన మైనారిటీ నాయకులు



**కొడంగల్ అక్టోబర్ 24 ప్రజాజ్యోతి :** కొడంగల్ పట్టణంలోని జామే మస్జిద్లో మహబూబ్ సుభాని దర్గా గంధోత్సవం పోస్టర్ను విడుదల చేసినట్లు మైనారిటీ నాయకులు ఎస్.ఎం.గౌసన్ తెలిపారు. ఈనెల 31న దర్గా గంధోత్సవం సందర్భంగా జామే మస్జీద్ నుంచి పోలీస్ స్టేషన్ సమీపంలో గల మహిబూబ్ సుభాని దర్గా వరకు ర్యాలీ నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా నవంబర్ 1న జామే మస్జీద్ లో అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, మత పెద్దలు అబ్దుల్ మన్నాన్ రహెబార్, అబ్దుల్ రషీద్, అబ్దుల్ కరీం, షేక్ ఆదిల్, సర్తాజ్ హుసేన్, సాబెర్ ఖాన్, అమీర్ హుసేన్, మొహమ్మద్ అజహర్, షేక్ శంశిర్, ఫెరోజ్ ఖాన్, మక్సూద్ బిన్ అలీ, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి, మొహమ్మద్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.


## గృహ నిర్మాణ తోటి మేస్త్రీకి ఆర్థిక ప్రోత్సాహం అందజేత



**తలకొండపల్లి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన గృహ నిర్మాణ తాపీ మేస్త్రీ కాకి లక్ష్మయ్య యొక్క అత్తమ్మ మీసాల జంగమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ పరమపదించారు.ఈ విషయం తెలుసుకున్న తోటి గృహ నిర్మాణ మేస్త్రీ సంఘం సభ్యులు గురువారం బాధిత కుటుంబ సభ్యులకు 50కేజీల బియ్యం,5కేజిల నూనెను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బోదాసు పెంటయ్య,బోదాసు జంగయ్య,మీసాల. రాములు, తిక్కల.శంకరయ్య, తిక్కల కృష్ణ, దొరుబాయి యాదయ్య,బోదాసు చెన్నయ్య, బోదాసు.నర్సింహ్మా, బోదాసు.శ్రీను, ఒర్సు.మహేష్,పబ్బ వెంకటయ్య, బోయిని లక్ష్మయ్య,అంతరం బాలయ్య,సొల్లు మల్లేష్ తదితరులు ఉన్నారు.

## చలో ఇంద్ర పార్క్ మహా ధర్నాను విజయవంతం చేయండి

**బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత**



**ఎల్బీనగర్, అక్టోబర్ 24 ప్రజాజ్యోతి ప్రతినిధి :** బీసీల రిజర్వేషన్ కోసం తలపెట్టిన చలో ఇందిరా పార్క్ మహాధర్నా లో భాగంగా ఈ రోజు ఎల్బీనగర్ బొమ్మ రఘురాం నేత ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ఇంద్ర పార్క్ మహా ధర్నాకు భారీ ర్యాలీతో వెళ్లడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. జనాభా తమాషా ప్రకారం 60 శాతం ఉన్న బీసీలు 42% చట్ట సభల్లో రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వేముల గౌడ్ పెద్ది జగదీష్ దుస్సా యాదగిరి నేత వ బత్తిని జ్ఞానేశ్వర్ దశరథ వాసు యాదగిరి బొంగు వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా బండారి మహేందర్ ముదిరాజ్ నియామకం



**సికింద్రాబాద్, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాష్ట్ర కార్యవర్గం, జిల్లా కమిటీలు, నియోజకవర్గ కమిటీలను ప్రకటించారు. ఈ క్రమంలో సికింద్రాబాద్ సీతాఫల్మండికి చెందిన సీనియర్ నాయకుడు బండారి మహేందర్ ముదిరాజ్ ను గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూ కవిత నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు త్వరలోనే హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా కమిటీలను ఏర్పాటు చేసి, భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తాం అని తెలిపారు. అదేవిదంగా నా మీద నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన పెద్దలకు, ముఖ్యంగా అధ్యక్షురాలు కవిత కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని బండారి మహేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయుత

- రూ.37,446 కుటుంబానికి అందజేత
- ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్ సేవలు అభినందనీయం
- జగిత్యాల స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఎండి.ఆరిఫ్ అలీ ఖాన్

బీర్ పూర్, అక్టోబర్ 24, (ప్రజాజ్యోతి)

అసలే నిరుపేద కుటుంబం రెక్కాడితే గాని డొక్కాడని జీవితాల్లో తండ్రి మరణం ఆర్థిక భారానికి చేరువైంది. వివరాల్లోకి వెళ్తే బుగ్గారం మండలంలోని గోపులాపూర్ గ్రామంలో కాంతయ్య అనే వ్యక్తి కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.



కాంతయ్యకి భార్య, కొడుకు ముత్యాల రాజు, కోడలు ఉన్నారు. కుటుంబ పెద్ద కాంతయ్య అనారోగ్యపలై ఇటీవల మరణించాడు. కాంతయ్య భార్యకి కంటి చూపు కనిపించదు, కొడుకు ఇటీవల కాలుకు ఇన్ఫెక్షన్ కవడంతో ఆపరేషన్ కాగా కోడలికి ఫిట్స్ రావడంతో కుటుంబం ఆర్థిక చేయూత కోసం ఎదురుచూస్తోంది. కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరికి అనారోగ్యం ఉన్నందున వారి ఇల్లు గడవడం కూడా కష్టంగా ఉందని ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్ నిర్వహిస్తున్నా వాసవి సేవాదళ్ జగిత్యాల లోని మూడు వాట్సప్ గ్రూపుల్లో వీరి విగాధ గాదని తెలుపగా దాతలు ముందుకు వచ్చి రూ.37,446 జమ అయ్యాయి. ఆ డబ్బులను జగిత్యాల స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఎండి. ఆరిఫ్ అలీ ఖాన్ చేతుల మీదుగా నిరుపేద కుటుంబానికి శుక్రవారం అందజేశారు. పోలీసు వృత్తిలో ఉండి సేవా కార్యక్రమాలను చేస్తున్న ఏఎస్ఐ శ్రీనివాసును చూసి ఎంతో ఆనందంగా ఉందని అభినందిస్తూ వారి సేవలను కొనియాడారు. సమాజం పట్ల శ్రద్ధతో, సేవా భావంతో మునందుముందు ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, అక్టోబర్ 24,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణం చింతకుంట మినీ ట్యాంక్ బండ్ వద్ద 15వ ఫైనాన్స్ నిధులు 40 లక్షలతో సెంట్రల్ లైటింగ్ మరమ్మత్తులు వెహికల్ మౌంటెడ్ స్కై లిఫ్ట్ లాడార్ ను ప్రారంభించి అనంతరం
చింతకుంట స్మశాన వాటికలో 10 లక్షల సాధారణ నిధులతో రోడ్డు నిర్మాణ



అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.
చింతకుంట స్మశాన వాటిక పరిశుభ్రత పాటిస్తు ఉత్తమ విధులు నిర్వహిస్తున్న సపాయి కార్మికుడు రాములు ను శాలువాతో సత్కరించి అభినందించారు.

# శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి చేయూత

జగిత్యాల టౌన్, అక్టోబర్ 24,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలో సొంత నివాసం లేని కుటుంబంలో ఎవరైనా మరణిస్తే వారి దహన సంస్కాలకు ఆర్థిక సహాయంతో పాటు నిత్యవసర కిరాణం



సరుకులు అందించిన సభ్యులు.శుక్రవారం రోజు పేద కుటుంబానికి బోగ రామకృష్ణ (కిట్టు) తల్లి భోగ రాధ మృతి చెందగా దహన సంస్కాలకు 7000 రూపాయలు ఆర్థిక సహాయం నిత్యవసర కిరాణసామాను అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవాసమితి వ్యవస్థాపకులు అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు మానపురి శ్రీనివాస్,పద్మశాలి సేవా సంఘం మాజీ కోశాధికారి (క్యాషియర్) కోమాకుల సుదర్శన్,భోగ రాజేశం వేముల శంకర్ (పోలాస) డైరెక్టర్ పద్మశాలి సేవా సంఘం తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం

చొప్పదండి, అక్టోబర్ 24(ప్రజా జ్యోతి)

చొప్పదండి సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం కుమ్మరివా



డలో వైద్య శిబిరం నిర్వహించారు. ఫీవర్ కేసులకి పరీక్షలు చేసి మాత్రలు పంపిణీ చేశారు. వైద్యాధికారి డాక్టర్ కీర్తన మాట్లాడుతూ ఫీవర్ ఉన్న ప్రతి ఒక్కరు ఆరోగ్య కేంద్రానికి వచ్చి అన్ని రకాల రక్తపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. డాక్టర్ సురేందర్, సిహెచ్ఓ వెంకటస్వామి, సూపర్వైజర్లు శ్రీదేవి, జకీర్ హుస్సేన్, ఏఎన్ఎం పుష్పలత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించారు...

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్..
కథలపూర్ తహసీల్దార్ కార్యలయం అకస్మాత్తుగా తనిఖీ...

జగిత్యాల ప్రతినిధి, అక్టోబరు 24,( ప్రజాజ్యోతి)...

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటదివెంట ఆర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కథలాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి,రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను తహసీల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు.
దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ, క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన జరపాలని ఆదేశించారు. అనంతరం మండల



కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ ,విద్యార్థులతో నేరుగా మాట్లాడి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగితెలుసుకున్నారు,పాఠశాల లో భోజన నిర్వహణను, వంట సరుకుల నాణ్యతను, స్టోర్ రూమ్ లో గల బియ్యం నాణ్యతను పరిశీలించి వంట నిర్వాహకులను ప్రభుత్వ ఆదేశానుసారం మెను ప్రకారంగా, శుభ్రమైన వాతావరణంలోనే విద్యార్థులకు వండి వడ్డించాలని సూచించారు.విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జీవాకర్ రెడ్డి,



డిఈఓ కే. రాము, తహసిల్దార్ వినోద్ కుమార్, ఎంపీడీవో శంకర్, ఎంఈఓ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 400చదరపు అడుగుల లోపు స్థలం ఉన్నలబ్ధిదారులకు జి ప్లస్ వన్ ప్రాతిపదికన ఇందిరమ్మ ఇల్ల కు అవకాశం..

ఇండ్ల నిర్మాణం నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి..
జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్...

జగిత్యాల ప్రతినిధి, అక్టోబరు 24,( ప్రజాజ్యోతి)..

జగిత్యాల జిల్లాలోని కథలాపూర్ మండలం దుంపేట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూమొదటి విడతలో మంజూరైన ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు గ్రౌండింగ్ చేసి పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
నిరుపేదలైన లబ్ధిదారులకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా రుణాలు అందజేసే విధంగా చూడాలని తెలిపారు.
ప్రభుత్వం 400చదరపు అడుగుల లోపు స్థలం ఉన్నవారు జి ప్లస్ వన్ ప్రాతిపదికన ఇళ్ల నిర్మాణం చేపట్టే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ప్రజలకు తెలిపాలని అధికారులకు సూచించారు.పనులు సకాలంలో పూర్తిచేసి బిల్లులు త్వరగా పొందాలని లబ్ధిదారులకు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఉచితంగా అందిస్తుందని, రవాణా ఖర్చులు కూలీల ఖర్చులు లబ్ధిదారులే పూర్తిచేసి బిల్లులు పొందాలని, నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు.ఈ పర్యటనలో ఆర్డీవో దివాకర్ రెడ్డి, ఎమ్మార్వో



చెల్లించాలని తెలిపారు.నాణ్యత లోపించకుండా సకాలంలో పనులు పూర్తిచేయాలనీ తెలిపారు. లబ్ధిదారులతో మాట్లాడి పనులు త్వరగా వినోద్ కుమార్, ఎంపీడీవో శంకర్ , మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

ధాన్యం కొనుగోళ్లు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలి.
వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలి.
జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

తంగళ్ళపల్లి అక్టోబర్ 24:(ప్రజా జ్యోతి)

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 17 తేమ శాతం ఉన్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండలంలోని మల్లాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం తనిఖీ చేశారు.
కేంద్రంలో ధాన్యం కుప్పలు పరిశీలించారు. ఇప్పటి దాకా ఎన్ని క్వింటాళ్ల



ధాన్యం వచ్చింది, ఎంత కొనుగోలు చేశారో ఆరా తీశారు.
ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ మాట్లాడారు ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని, టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. గన్ని సంచులు, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

**ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, డీసీఎస్ఓ చంద్ర ప్రకాశ్, తహసీల్దార్ జయంత్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ దినేష్, ఏపీఎంలు సిబ్బంది ఉన్నారు.**

# ప్రతి విద్యార్థిని తమ ప్రాంత పిల్లలకు స్ఫూర్తిగా ఉండాలి

- ఉద్యోగాలు, ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడి ఆదర్శంగా నిలవాలి.
- మెనూ ప్రకారం భోజనం పెట్టాలి.
- ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

తంగళ్ళపల్లి అక్టోబర్ 24:(ప్రజా జ్యోతి)

విద్యార్థినులు ఉన్నత విద్యను అభ్యసించి, వివిధ ఉద్యోగాల్లో, ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడి మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ పిలుపునిచ్చారు. తంగళ్ళపల్లి మండలం నేరెళ్లలోని తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయాన్ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ముందుగా విద్యాలయంలోని ఉద్యోగులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించి, ఎవరైనా సెలవులో ఉన్నారా అని ఆరా తీశారు. సెలవుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు. కిచెన్ లో మెనూ చార్ట్ ను పరిశీలించి, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే వివరాలను సిబ్బందిని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు.
స్టోర్ రూమ్ లో ఉన్న కూరగాయలు, కోడిగుడ్లు పరిశీలించారు. నాణ్యత సరిగా లేకపోవడంతో వాటిని సరఫరా చేసే కాంట్రాక్టర్లకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని జిల్లా విద్యాధికారిని ఆదేశించారు. అందుబాటులో ఉన్న సరకుల వివరాల రిజిస్టర్ ను పరిశీలించారు. విద్యార్థుల వసతి గదులు పరిశీలించి, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు.
ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యార్థులతో మాట్లాడిన ఇంచార్జి కలెక్టర్ మీ అధ్యాపకుల ఆర్థికంగా స్వతంత్రత సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థిని ఉన్నత స్థానాలకు ఎదిగితే తమ ప్రాంతంలోని మిగతా విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తారని స్పష్టం చేశారు. మెనూ లో అందించే పోషకాహారం




బోధన ఎలా ఉంది,పరీక్షలకు ఎలా సన్నద్ధమవుతున్నారు, ఇంటర్మీడియట్ పూర్తయ్యాక ఎవరెవరు ఏయే విభాగాల్లో విద్యను అభ్యసించడానికి ఆసక్తిగా ఉన్నారు, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా,అనే వివరాలను క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు.
ప్రతి విద్యార్థిని నిత్యం విద్యను అభ్యసిస్తూ ఉత్తమ ప్రతిభ కనబర్చి టీచర్, లాయర్, ఇంజనీర్, డాక్టర్, తదితర రంగాల్లో స్థిరపడాలని, ఖచ్చితంగా తినాలని సూచించారు. కష్టంగా కాకుండా ఇష్టపడి చదివితే మీరు నిర్దేశించుకున్న లక్ష్యం ఎంత పెద్దదైనా అది సాధించడానికి, ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి సులభతరం అవుతుందని, ఈ విషయాన్ని గ్రహించి చదవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.
ఈ తనిఖీలో తహశీల్దార్ జయంత్ కుమార్, ప్రిన్సిపాల్ రాధ, తదితరులు ఉన్నారు.

- జి ఎస్ టి తగ్గింపు తో రైతులకు ఒక్కో ట్రాక్టర్ పై 40 వేల నుండి లక్ష రూపాయలు ఆదా
- బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి

చొప్పదండి, అక్టోబర్ 24(ప్రజాజ్యోతి):

జీఎస్టీ తగ్గింపు రైతులకు వరంగా మారిందని ,ఒక్కో నూతన ట్రాక్టర్ కొనుగోలు పై ఏడు శాతం పన్నులు తగ్గడంతో ఒక్కో ట్రాక్టర్ పై నలభై వేల నుంచి లక్ష రూపాయల వరకు ధర తగ్గి రైతులకు మేలు కలుగుతుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు.
బీజేపీ నిర్వహిస్తున్న జీఎస్టీ సంబరాల మాసోత్సవం లో భాగంగా బిజెపి చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు చొప్పదండి పట్టణంలోని ట్రాక్టర్ షోరూమ్ ను శుక్రవారం సందర్శించారు. నూతన ట్రాక్టర్ కొనుగోలు చేసిన రాగంపేట గ్రామానికి చెందిన సింగసాని కనకయ్య ను శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి అతని అనుభవాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు జీఎస్టీ తగ్గింపుతో 19 వేల కోట్ల రూపాయల ఆదా కలుగుతుందని ,తెలంగాణ లో ఉన్న 84 లక్షల




కుటుంబాలలో సగటున ఒక్కో కుటుంబానికి ఏటా 10 వేల నుండి 30 వేల రూపాయలు జీఎస్టీ తగ్గింపు తో ఆదా కలుగుతుందని కృష్ణారెడ్డి వివరించారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, స్థానిక సంస్థల మండల కన్వీనర్ సింగిరెడ్డి భూమిరెడ్డి , జిల్లా కౌన్సిల్ సభ్యులు మాజీ ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, గన్ను నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విలాసాగరం అంజయ్య, రాపల్లి శ్రీనివాస్ , దామర మధుసూదన్ రెడ్డి, తాళ్లపల్లి రవి, గుండె వెంకటేష్, గొల్లపల్లి మునీందర్, మేకల రాములు, రాజేశం, సింగసాని నాగయ్య, కొమురయ్య, మల్లేశం, పోచమల్లు, సతీష్, ముత్యాల ప్రకాష్, కత్తెర్ల రాములు, కొమల్ల అంజయ్య,భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# విక్టోరియా పార్లమెంట్ ను సందర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):

ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం 'విక్టోరియా పార్లమెంట్'ను సందర్శించారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ గవర్నమెంట్ విప్ లీ తార్లామిస్, పార్లమెంటరీ సెక్రటరీ షీనా వాట్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లెజిస్లేటివ్ ప్రొసీజర్స్, పార్లమెంటరీ గవర్నెన్స్, పబ్లిక్ అకౌంటబిలిటీ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. శాసనాల తయారీలో పౌరుల భాగస్వామ్యం పెరిగినప్పుడే పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. తెలంగాణలో అమలవుతున్న ప్రోగ్రెసివ్ లెజిస్లేటివ్ ప్రాక్టీసెస్, గవర్నెన్స్ రిఫార్మ్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్ ను వారికి వివరించారు. ట్రాన్స్‌పరెంట్, టెక్నాలజీ–ఎనేబుల్డ్, సిటిజన్–డ్రివెన్ గవర్నెన్స్ మోడల్స్ రూపకల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తుందని చెప్పారు. తెలంగాణ – విక్టోరియా మధ్య



ఇన్‌స్టిట్యూషనల్ కొలాబరేషన్‌ను పెంపొందించేందుకు చొరవ చూపాలని కోరారు. ప్రగతిశీల విధానాలను అనుసరిస్తూ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలుస్తున్న తెలంగాణ లాంటి రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని లీతార్లామిస్, షీనా వాట్' తెలిపారు. తెలంగాణ– విక్టోరియా మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు తమ వంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# టేబుల్ టెన్నిస్ పోటీలలో సత్తా చాటిన ఐపీఎస్ పాఠశాల విద్యార్థులు....

సుల్తానాబాద్, అక్టోబర్ 24 ( ప్రజా జ్యోతి):

ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో గురువారం జరిగిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి 14,17 సంవత్సరాల బాలబాలికల టేబుల్ టెన్నిస్ పోటీలలో సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు 14 సంవత్సరాల బాలబాలికల విభాగంలో ఈ వర్షిత గోల్డ్ మెడల్,అభిజ్ఞ శ్రీ బ్రాంజ్ మెడల్, ఏం సంప్రీత్ బ్రాంజ్ మెడల్ సాధించగా,17 సంవత్సరాల బాలబాలికల విభాగంలో జి సుశాంత్ గోల్డ్ మెడల్, సిహెచ్ ఖుషి సిల్వర్ మెడల్, బి మణికంఠ బ్రాంజ్ మెడల్, ఎండీ అష్రఫ్ బ్రాంజ్ మెడల్ సాధించి సత్తా చాటారు.మెడల్స్ సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టేబుల్ టెన్నిస్ ఆడటం వల్ల విద్యార్థులలో ఏకాగ్రత పెరుగుతుందని, వేగంగా కదిలే బంతికి ప్రతి స్పందించడం వల్ల నిర్ణయం తీసుకునే సామర్థ్యం మెరుగుపడుతుంది. శారీరకంగా,మానసికంగా దృఢంగా తయారవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ సతీష్ మమత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ 14 కరాటే సెలక్షన్స్

సత్తుపల్లి అక్టోబర్24(ప్రజా జ్యోతి)



ఉమ్మడి ఖమ్మం జిల్లా స్కూల్ గేమ్స్ అండర్ 14 కరాటే సెలక్షన్స్ నవంబర్ 2వ తారీఖున సత్తుపల్లి బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎలక్షన్స్ జరుగుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీరుడు నాగేశ్వరరావు శుక్రవారం తెలిపారు. బాలురు,బాలికలు 14 సంవత్సరాల లోపు వారు ఈ కరాటే సెలక్షన్స్ లో అర్హులు అని, సెలక్షన్స్ లో పాల్గొనేవారు 2012 తర్వాత జన్మించిన వార్లె ఉండాలని, వారి ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్ ఒరిజినల్,3 పాస్ ఫోటో లు తీసుకొని నవంబర్ ఒకటవ తారీఖున తీసుకొని రావాలని సూచించారు. కరాటే సెలక్షన్స్ లో పాల్గొనేవారు ఎవరు కిట్టు వారే తీసుకురావాలని తెలిపారు. మిగిలిన వివరాలు తెలుసుకునేందుకు డాక్టర్ వై రామారావు ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ, వి.పిచ్చయ్య కరాటే అసిస్టెంట్ డిస్ట్రిక్ సెక్రెటరీ 9441201769, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు 9491891765, సిహెచ్ శ్రీదేవి ఆర్గనైజర్ సెక్రెటరీ 9848188402 అనే నెంబర్లకు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. ఇక్కడ సెలక్షన్స్ జరిగిన తర్వాత స్టేట్ కరాటే పోటీలకు అర్హులని అన్నారు. ఇలాంటి అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా కరాటే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరినారు.

# మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి ఏఎంసి దోమా

సత్తుపల్లి అక్టోబర్24(ప్రజా జ్యోతి)

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా ఆదివారం పట్టణంలోని వేంసూర్ రోడ్ లో గల రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయుచున్నారు.



ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. నియోజకవర్గం లోని నిరుద్యోగులు 10వ తరగతి పాస్ అయి ఆ పైన చదివిన వారంతా ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు తెలిపారు. ఇలాంటి ఇంటర్వ్యూలకు ముందుగానే శాసన సభ్యురాలు ఫ్రీ కౌన్సిలింగ్, ఇంటర్వ్యూ ఎలా సక్సెస్ చేయాలి,భయం పోయే విధంగా కెరియర్ పై అవగాహన కల్పించడం అభినందనీయమని అన్నారు. 50 కంపెనీలతో సుమారు 3వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించడం హర్షనీయమని, నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న ఎమ్మెల్యే దంపతులకు అభినందనలు తెలియజేశారు.

# సంస్థ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి కృషి చేయాలి

ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం మల్లయ్య

సత్తుపల్లి అక్టోబర్24(ప్రజా జ్యోతి)

సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి నిరంతరం కృషి చేయాలని ఖమ్మం



డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య కోరారు. శుక్రవారం సత్తుపల్లి డిపోను సందర్శించి రికార్డులను పరిశీలించిన అనంతరం డిపో మేనేజర్ కార్యాలయం నందు డిపో ఏడీసీలు, కంట్రోలర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రికార్డులను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించి,రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని కోరారు. ముందుగా డిపో గ్యారేజ్ పరిశీలించి, నిర్వహణపై తగు సూచనలు చేశారు.డిపో అభివృద్ధిలో ఉద్యోగులకు తిలక పాత్ర కాబట్టి వారితో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ ఈ పీకే, ఓ ఆర్ పెరిగే విధంగా చూడాలని ఈ సందర్భంగా కోరారు. కల్లూరు బస్టాండు, బంజర బస్టాండులను పరిశీలించారు. గతంలో మాదిరిగా డిపో అభివృద్ధికి ప్రత్యేక ఉద్యోగి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. డిపో అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై అధికారులు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఊటుకూరి.సునీత, అసిస్టెంట్ మేనేజర్ పి. విజయ శ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి, ఏ బీసీలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం నందు అన్నప్రసాద వితరణ

సత్తుపల్లి అక్టోబర్24(ప్రజా జ్యోతి )



సత్తుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బొంతు మాధవరావు శ్రీమతి హేమలత దంపతులు ఈరోజు ఆలయ ప్రాంగణంలో 340 మంది దీక్షా దారులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్న ప్రసాద కార్యక్రమంలో భాగస్వాములైన భక్తులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈనాటి అన్నప్రసాద దాతలకు ఆలయ గౌరవాధ్యక్షులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ గురుస్వామి అయ్యప్ప స్వామి శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఇమ్మనేని శ్రీనివాస్, పోలిశెట్టి శివకుమార్, బొంతు కృష్ణారావు, నాగళ్ళ ప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. విద్యార్థికి 2 లక్షల ఆర్థిక చేయూత

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ప్రమాదంలో తన తండ్రిని కోల్పోయిన తమ కళాశాల విద్యార్థి అప్పికట్ల సాయికిరణ్ కు ఆర్థికంగా చేయూతను అందించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. గత ఫిబ్రవరి నెలలో జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన అప్పికట్ల బాలకృష్ణ వ్యవసాయ పనులలో ప్రమాదవశాత్తు మృతి చెందటంతో విద్యార్థి చదువులకు ఇబ్బంది కలుగకుండా ఉండేలా నేషనల్ ఇన్సురెన్స్ ద్వారా 2 లక్షల రూపాయల చెక్కును శుక్రవారం కళాశాలలో విద్యార్థికి అందించారు.ఈ సందర్భంగా విద్యార్థి ని ధైర్యపరుస్తు, కళాశాల యాజమాన్యం ఎల్లపుడూ తోడుగా ఉంటుందని భరోసానిచ్చారు.ఏదైనా ప్రకృతి వైపరీత్యాలు,విపత్తుల వల్ల లేదా ప్రమాదవశాత్తు తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు తమ కళాశాల అండగా ఉంటుందని,ఆర్థంతరంగా విద్యకు ఆటంకం కలగకూడదనే సదుద్దేశంతో ఈ పథకాన్ని అవలంభిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు.



కళాశాలలోని ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, పి.జి.విద్యార్థులందరికి ప్రతి సంవత్సరం ప్రమాదభీమా పథకాన్ని కళాశాల యాజమాన్యం పునరుద్దిస్తున్నా రని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాస రావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే లైన్ భూ నిర్వాసితులకు మార్కెట్ రేటు చెల్లించాలి.

ఎకరం భూమికి రూ.91 లక్షలు,ఇళ్ల స్థలం గజానికి రూ.20 వేలు చెల్లించాలి.

కారేపల్లి,అక్టోబర్ 24,ప్రజా జ్యోతి:

డోర్నకల్ -భద్రాచలం రోడ్ రైల్వే లైన్ డబ్లింగ్ పనుల్లో వ్యవసాయ భూములు, ఇండ్లు



కోల్పోతున్న నిర్వాసితులందరికీ మార్కెట్ రేటు ప్రకారం రేటు చెల్లించి న్యాయం చేయాలని భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి కి కారేపల్లి భూ నిర్వాసితులంతా వినతి పత్రం అందజేశారు. సింగరేణి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం రైల్వే లైన్ డబ్లింగ్ భూ నిర్వాసితుల తో గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పాల్గొని భూసేకరణ నిబంధనలను వెల్లడించారు. భూ నిర్వాసితులు ఇచ్చిన విన్నపాలను కూడా ఉన్నతాధికారులకు నివేదిస్తానని గ్రామసభలో తెలిపారు. ఈ గ్రామసభలో పలువురు నిర్వాసితులు మాట్లాడుతూ సింగరేణి రెవెన్యూ గ్రామం నాన్ ఏజెన్సీ కాబట్టి వ్యవసాయ భూములకు ఎకరానికి రూ.91 లక్షల చొప్పున, ఇండ్లు కోల్పోయిన వారికి గజం ఒక్కింటికి రూ.20 వేల చొప్పున మార్కెట్ రేటు చెల్లించాలని భూ నిర్వాసితులు కోరారు. రెవిన్యూ రికార్డుల ప్రకారం మార్కెట్ వ్యాల్యూ చూసినా కారేపల్లికికి చెందిన భవనాసి గణేష్ సర్వే నెంబర్ 200/2/1/1 లో రూ .9148000 చూపుతోందని , గుండెబోయిన కోటేశ్వరరావుకు చెందిన సర్వేనెంబర్ 77ఆ/2 లో రూ .1125000 గా నమోద యిందని ,ఇదే గ్రామానికి చెందిన ముండ్ల సుధాకర్ సర్వేనెంబర్ 52అ/6 లో రూ.1125000 గా భూభారతిలో మార్కెట్ వాల్యూ నమోదయి ఉన్నదని పేర్కొన్నారు.ఈ ముగ్గురు రైతుల పేర్లు భూసేకరణ ఫైనల్ గెజిట్ జాబితాలో ఉన్నాయి. కాబట్టి ఈ మార్కెట్ వ్యాల్యూలను కూడా పరిగణలోకి తీసుకొని న్యాయం చేయాలని భూ నిర్వాసితులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను వేడుకున్నారు. ఈ గ్రామసభలో తహసిల్దార్ ఏ. రమేష్, ఆర్ ఐ శుభాకామేశ్వరి, ఏ ఓ బట్టు అశోక్,రైల్వే జేఈ శ్రీకాంత్, ఏవో అశోక్, సర్వేయర్ కిరణ్ పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల జోలికి పోవద్దు

-సిఐ వెంకటేశ్వరరావు

-ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

పినపాక, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఏడుళ్ల బయ్యారం సిఐ వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో "మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం" నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, యువతే దేశానికి భవిష్యత్తు అని, యువశక్తి ఆరోగ్యంగా, చైతన్యంగా ఉండాలంటే మాదక ద్రవ్యాల వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేస్తాయని, వాటి వలన వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం కూడా దెబ్బతింటుందని హెచ్చరించారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి సమాజంలో ఉత్తమ పౌరులుగా నిలవాలని, దేశాభివృద్ధికి తమ వంతు పాత్రను పోషించాలని సూచించారు.

భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవాలంటే విద్య, క్రమశిక్షణ, మంచి ఆలోచనలు అవసరమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాల్వంచలో గుంతల రోడ్డుపై యువకుడి వినూత్న నిరసన.

ఫైన్‌లు మేము చెల్లిస్తాం...

గుంతల రోడ్డుకు ప్రభుత్వం ఫైన్ కట్టాలా.....?

పాల్వంచ (రూరల్),అక్టోబర్ 24(ప్రజా జ్యోతి):

పాల్వంచ మండలం శ్రీనివాస కాలనీ రహదారి గుంతలతో నిండి ప్రయాణికులకు ప్రాణప్రమాదంగా మారింది.జరుగుతున్న చిన్న పెద్ద ప్రమాదాలతో స్థానికులు బాధపడుతున్నారు.అధికారులు ఎన్నిసార్లు అభ్యర్థించినా రోడ్డు మరమ్మతుపై చర్యలు తీసుకోకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.

గుంతల రహదారి – ప్రమాదాల బీభత్సం:

దమ్మపేట సెంటర్ నుండి ముల్లపల్లి వెళ్లే ప్రధాన రహదారికి కలిసే ఈ మార్గం పూర్తిగా గోతుల మయంగా ఉంది. వర్షాలు పడినప్పుడు రోడ్డు నీటితో నిండి, ప్రయాణం మరింత కష్టసాధ్యమవుతోంది. బైకులు జారిపడటం, వాహనాలు దెబ్బతినడం, పిల్లలు ప్రమాదాలకు గురవడం సాధారణం.

"ఫైన్ ఎవరు కట్టాలి?" – యువకుడి సవాల్:

ఈ పరిస్థితిపై జనసేన పార్టీ నాయకుడు దేవా గౌడ్ వినూత్న నిరసన చేపట్టారు. రోడ్డు మధ్య నిలబడి, "హెల్మెట్ లేకపోతే మాకే ఫైన్... ఇన్స్యూరెన్స్ లేకపోతే మాకే ఫైన్... కానీ గుంతల రోడ్డుతో జరిగే ప్రమాదాలకు ఫైన్ ఎవరు కడతారు?" అని ప్రశ్నించిన ప్లకార్డ్ పట్టుకున్నారు.

వాహనదారులు పన్నులు చెల్లించినా, ప్రభుత్వం రహదారి భద్రతలో విఫలమవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "మాకు కావలసింది మాటలు కాదు, ప్రాణ భద్రత" అని హెచ్చరించారు.

స్థానికుల మద్దతు, చర్యలకు డిమాండ్:

స్థానికులు కూడా ఈ నిరసనకు మద్దతు తెలిపారు. రహదారి పునర్నిర్మాణంపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. "ఇకనైనా రోడ్డు బాగు చేయాలి. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాం" అని హెచ్చరించారు.



ప్రజల భద్రతపై అధికారుల నిర్లక్ష్యాన్ని ఈ నిరసన స్పష్టం చేసింది. రోడ్డు మరమ్మతు కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ వెల్లడించారు.

# స్థానిక సంస్థలు వెంటనే నిర్వహించాలి.

గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించాలి.

పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల బానుచందర్ డిమాండ్

టేకులపల్లి,అక్టోబర్24,ప్రజాజ్యోతి:

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో వెంటనే నిర్వహించి, గ్రామాలను అభివృద్ధి బాటలు నడిపించాలని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న లోకల్‌బాడీ ఎన్నికలు నిర్వహించక పోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేకులపల్లి గ్రామపంచాయతీ, ట్యాంక్ బజార్ డ్రైనేజీ మురికి కాల్వలో ఈగలు,దోమలు ఉండడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆయన ఆరోపించారు.వెంటనే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కొంతకాలంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేక తీవ్రమైన ఇబ్బందులకు గురవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన రిజర్వేషన్ సమస్యను వెంటనే పరిష్కారం అయ్యే విధం ప్రయత్నం చేయాలి అని ఆయన అన్నారు.పాత పద్ధతుల్లోనే ఎన్నికలు వెంటనే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.గ్రామలు అభివృద్ధి చెందిన అప్పుడే దేశం అభివృద్ధి చెందు తుంది.అప్పుడే ఈదేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అయన అన్నారు.ఎన్నికలు నిర్వహించక పోవడం ద్వారా గ్రామ పంచాయతీ లకు రావలసిన రాష్ట్ర నిధులు,కేంద్ర నిధులు రాకపోవడం ద్వారా గ్రామాల్లో లైట్లు,బ్లీచింగ్,



కాలువ పనులు అనేక సమస్యలతో ఈ గ్రామాలు నెలకొన్న పరిస్థితి ఏర్పడింది.కానుక స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసి ఎన్నికలు నిర్వ హించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.స్థానిక ఎన్నికలు నిర్వహించిన పక్షంలో సిపిఐ ఎంఎల్,పివైఎల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన,రాస్తాకో కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# కర్నూలు బస్ దుర్ఘటనలో మృత్యుంజయుడుగా సత్తుపల్లి వాసి

సత్తుపల్లి అక్టోబర్24(ప్రజా జ్యోతి)



కర్నూలు వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో పలువురు సజీవ దహనం కాగా, సత్తుపల్లి పట్టణానికి చెందిన మన్నేపల్లి సత్యనారాయణ మృత్యుంజయుడిగా బయటపడినారని ఆయన తండ్రి రవి తెలిపినారు. డి ఆర్ డి ఓ లో హైదరాబాద్ లో విధులు నిర్వహిస్తూ, ఆఫీస్ పని నిమిత్తం బెంగళూరుకు వెళ్లే క్రమంలో ఈ ప్రమాదం జరగగా, మంటల్లో చాలామంది మృతి చెందటంతో సత్యనారాయణ మాత్రం కాలికి స్వల్ప ఫ్రాక్చర్ తో బయటపడటం ఆనందంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# టేకులపల్లి మోడల్ స్కూల్ ను సందర్శించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

పెనుబల్లి, అక్టోబర్, 24(ప్రజాజ్యోతి)

టేకులపల్లి మోడల్ స్కూల్ ను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం సందర్శించారు. పాఠశాల రికార్డులు, పనితీరు, ఫలితాలపై ఆరా తీసి జిల్లాస్థాయి ర్యాంకులు సాధించినందుకు ప్రిన్సిపల్ టీ బి



రూపస్ మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కొరవడిన మౌలిక వసతులు మరియు ఫర్నిచర్ గూర్చి ప్రిన్సిపల్ వారికి వివరించారు. తన ఎమ్మెల్యే నిధులతో వారంలో కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయిస్తానని హామీ ఇచ్చారు. DPR లు తయారు చేయించి సిద్ధపరచాలని, ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# బస్టాండ్ లో పనిచేయని నిఘా నేత్రాలు

దొంగతనం జరిగినప్పుడే సీసీ కెమెరాలు గుర్తొస్తాయా

కుర్చీలకే పరిమితం అవుతున్న ఆర్టీసీ అధికారులు

కొత్తగూడెం, అక్టోబర్24(ప్రజా జ్యోతి):

పిల్లి గుడ్డిదైతే ఎలుక ఎక్కిరిచ్చినట్టుగా దొంగలకు,సీసీ కెమెరాలు పని చేయకపోతే అలానే ఉంటుంది. జిల్లా కేంద్రంలోని ప్రధాన బస్టాండ్ అయిన కొత్తగూడెం బస్టాండ్ కు ఎలాంటి సదుపాయాలు ఉండవు. తరచూ ప్రయాణికుల వద్ద నుంచి పర్సులు, ఫోన్లు, బంగారం, ద్విచక్ర వాహనాలు చోరీ గురవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రయాణికుల వస్తువులకు భద్రత కరువైంది, ప్రయాణికులకు ఉన్న ఒకే ఒక అవకాశం సీసీ కెమెరాలు అవి ఏమాత్రం పని చేయడం లేదు. ప్రయాణికులకు సకల ఏర్పాట్లు చేస్తామని ఆర్టీసీ అధికారులు, నాయకులు హామీలకే పరిమితమవుతారు. ఆచరణలో అవి కనపడవు, నేరాల నియంత్రణలో మూడో నేత్రమైన సీసీ కెమెరాలు ముఖ్యమైనవి ఏదైనా దొంగతనం జరిగినప్పుడు అకస్మాత్తుగా






గుర్తొచ్చేటివి సిసి కెమెరాలు, కానీ కొత్తగూడెం బస్టాండ్ లో సీసీ కెమెరాలు ఉన్న,అవి సరిగ్గా పనిచేయవు, ప్రయాణికులతో రద్దీగా ఉండే కొత్తగూడెం బస్టాండ్ కు 11 ప్లాట్ ఫామ్స్ ఉండగా కేవలం నాలుగు సీసీ కెమెరాలు మాత్రమే ఉన్నాయి. అవి కూడా సరిగ్గా పనిచేయడం లేదు.ఆర్టీసీ అధికారులు వారి కుర్చీలకే పరిమితం అవుతారు తప్ప, వాటిపైన దృష్టి పెట్టి నేరాల నియంత్రణలో బాధ్యతగా వ్యవహరించడం లేదు. అధికారులు మారుతున్నారు కానీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టుగా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. బస్టాండుకు లక్షలాది మంది ప్రయాణికులు నిత్యం ప్రయాణాలు కొనసాగిస్తుంటారు. వరుస దొంగతనాలు జరుగుతు ఆర్టీసీ అధికారుల్లో ఏమాత్రం చలనం లేదు. చిన్నచిన్న దొంగతనాలు షరా మామూలే,అదే పెద్ద దొంగతనం జరిగితే దానికి బాధ్యులు ఎవరు అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై ఆర్టీసీ డిఎంని సంప్రదించడానికి (ప్రజాజ్యోతి) వెళ్ళగా వారి అనుమతి లభించలేదు.చరవాణిలో కూడా స్పందించలేదు.ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు సీసీ కెమెరాలపై దృష్టి పెట్టి నేరాల నియంత్రించుటకు బాధ్యతను తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం.

పాల్వంచ(రూరల్),అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం–జగన్నాధపురం గ్రామాలలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము(పెద్దమ్మగుడి)లో శుక్రవారం అమ్మవారికి పంచామృతాభిషేకం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా దేవస్థాన అర్చకులు, భక్తులు మేళతాళాలతో అమ్మవారి జన్మస్థలానికి చేరుకుని పంచామృతాలు,పసుపు,కుంకుమ, గాజులు



సమర్పించి హారతులు అర్పించారు.అనంతరం ఆలయంలో అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి,పంచహారతులు,నివేదన, నీరాజనం,మంత్రపుష్పార్చన వంటి పూజా కార్యక్రమాలు జరిపారు.

భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీక ుమారి,పాలకమండలి చైర్మన్,ధర్మకర్తల మండలి సభ్యులు, సిబ్బంది మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు.దేవస్థానంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని పాలకమండలి మరియు నిర్వాహకులు విజయవంతంగా నిర్వహించారని ఒక ప్రకటనలో తెలిపారు.

# మందు బాబులకు అడ్డాగా రెస్ట్ ఏరియా

**ఎన్‌ఎచ్ 161లో భాగంగా రాంసాన్ పల్లి వద్ద ఏర్పాటైన రెస్ట్ ఏరియా**
**అసాంఘిక కార్యకలాపాలకు నెలవు గా మారిన వైనం**
**పట్టపగలే దర్జాగా మందు కొడుతూ..**
**బర్త్ డే పార్టీల పేరుతో రాత్రుల్లోనూ యువకుల హంగామా**
**చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న పోలీసులు**
**నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా ఉపయోగంలోకి రాని రెస్ట్ ఏరియా**
**దూర ప్రయాణాలు చేసే వాహనదారులకు తప్పని తిప్పలు**
**ప్రయాణికుల ఇక్కట్లు పట్టించుకోని ఎన్ హెచ్ ఏ ఐ అధికారులు**
**ఉపయోగం లోకి రాని రెస్ట్ ఏరియా కోసం భూములు కోల్పోయిన రైతులు**



**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధనార్జనే ధ్యేయంగా మితిమీరిన మద్యం అమ్మకాలు సాగిస్తుంటే మందుబాబులకు అడ్డూ అదుపూ లేకుండా పోతుంది. అమ్మకాలు పెంచాలనే ఒత్తిళ్లతో బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారుల ఆంక్షలు కరువయ్యాయి. అర్ధరాత్రి కూడా బెల్ట్ షాపుల్లో మధ్యపానీయాల్లో అన్ని వెరైటీలు దొరుకుతున్నాయి. హైవేలపైనే అర్ధరాత్రి మందు పార్టీలు జరుగుతున్నా స్థానిక పోలీసులు పట్టించుకునే పరిస్థితులు కానరావడం లేదు. ముఖ్యంగా యువత మద్యం మత్తులో జోగుతోంది. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం రాంసాన్ పల్లి శివారులో జాతీయ రహదారి 161 కి అనుకుని ఏర్పాటైన రెస్ట్ ఏరియా మందుబాబులకు అడ్డాగా మారింది. పట్టపగలే దర్జాగా మందు కొడుతూ మత్తులో మునిగి తేలుతున్నారు. బర్త్ డే ల పేరుతో రాత్రిళ్ళలోనూ మందు పార్టీలు జరుగుతున్నాయి. ఇంత జరుగుతున్నా హైవేల వెంట అసాంఘిక కార్యకలాపాల నివారణ తమ పని కాదన్నట్లుగా స్థానిక పోలీసులు వ్యవహరిస్తూ పట్టణానికే పరిమితమవుతున్నారు. ఏవైనా సంఘటనలు జరిగితే తప్ప పోలీసులు హైవేల వెంట, పల్లెటూర్ల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు.**

అందోలు, అక్టోబర్ 24, (ప్రజాజ్యోతి): బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే అరికట్టే పోలీసులు జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న రెస్ట్ ఏరియాలో యదేచ్ఛగా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్న పోలీసుల నిర్లక్ష్య ధోరణి పట్ల ప్రజలు పెద్దవి విరుస్తున్నారు. ఎన్ హెచ్ 161 నిర్మాణం పనులు పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా రెస్ట్ ఏరియా వినియోగంలోకి రాకపోవడంతో సుదూర ప్రాంతాల నుండి ప్రయాణం చేసే వాహనదారులకు తిప్పలు



తప్పడం లేదు. 130 కిలోమీటర్ల ఈ హైవే ప్రయాణంలో ప్రయాణికులు రాత్రుల్లో బస చేసేందుకు, విశ్రాంతి తీసుకోవడానికి ఏర్పాటు చేయబడిన రెస్ట్ ఏరియా ఎందుకు వినియోగంలోకి రావడం లేదో ప్రశ్నార్థకంగా మారింది. మరికొన్ని కిలోమీటర్ల దూరంలో రెస్ట్ ఏరియా.! విశ్రాంతి స్థలానికి చేరుకోవడానికి యూటర్న్ తీసుకోండి.! రెస్ట్ ఏరియా కోసం ఎడమవైపుగా ప్రయాణించండి.! వంటి సూచనలు పాటించి ఇక్కడికి చేరుకున్న ప్రయాణికులు తెల్ల మొహం వేసుకుని బిక్కు బిక్కు మంటూ తిరిగి వెళ్లాల్సి వస్తుంది. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు విశ్రాంతి స్థలం వినియోగంలోకి వచ్చేలా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

### రెస్ట్ ఏరియా కోసం బువ్వ పెట్టే భూములు కోల్పోయిన రైతులు

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ మాలా లో భాగంగా సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటైన జాతీయ రహదారి 161 కి ఆనుకుని రాంసాన్ పల్లి శివారులో నిర్మించిన రెస్ట్ ఏరియా కోసం కొందరు రైతులు తమకు బువ్వ పెట్టే భూములను కోల్పోయారు. మెరుగైన రవాణా



సౌకర్యాల కల్పన పేరుతో రెస్ట్ ఏరియా కోసం మార్కెట్ ధర కంటే తక్కువ ధరకే కోట్ల విలువ చేసే తమ భూములు ప్రభుత్వం లాక్కుందని, అన్నం పెట్టే భూములు కోల్పోయి పని కోసం పట్టణాలకు వెళ్తున్నామని రైతులు వాపోతున్నారు. అన్నదాతల త్యాగం మందుబాబులకు నెలవుగా మారడాన్ని జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. రైతుల త్యాగాన్ని మందుబాబులకు అడ్డాగా మార్చిన పాపం ఎవరిదని ప్రశ్నిస్తున్నారు. స్థానిక పోలీసులు వెంటనే తగు చర్యలు తీసుకుని ఈ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని కోరుతున్నారు. ఒకవేళ ప్రభుత్వం రెస్ట్ ఏరియా ప్రాంతాన్ని ఉపయోగించుకునే ఆలోచనలో లేకపోతే భేషరతుగా తమ భూములు తమకు తిరిగి ఇప్పించాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## పత్తి అమ్ముకునే రైతుల కష్టాలు.. పల్లా బుర్జు రైతుల బాధలు

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి, 24 అక్టోబర్ (ప్రజా జ్యోతి): పళ్ళ బురుజు ప్రాంతానికి పత్తి అమ్ముకునే రైతులకు కేంద్ర ప్రభుత్వం పథకాలు నారాయణపేట వాసులకు అందడం పిఎం కిసాన్ గాని పీఎం ఈజిపి గానీ పత్తి పంట అమ్మాలన్న వ్యవసాయ కార్యాలయం నందు స్లాట్ బుక్ చేసుకున్న 20 మంది రైతులకు ఈరోజు నిరాశ ఎదురవడం జరుగుతుంది స్థానిక మండల అగ్రికల్చర్ అధికారి మరియు జిల్లా వ్యవసాయ అధికారి గారికి గత నాలుగు సంవత్సరాల నుండి భారతీయ కిసాన్ సాంగ్ ప్రతి సంవత్సరం వ్యవసాయ శాఖకు గాని రెవెన్యూ శాఖ గాని జిల్లా కలెక్టర్కు గాని ఫిర్యాదు చేస్తూనే ఉన్నాము ఈ ప్రాంత రైతులకు కేంద్ర పథకాలు నిరాశ జరుగుతున్నది పల్లాబురుజు లో నివసిస్తున్న రైతులకు అటు పట్టణంలోగానే ఇక్కడ గ్రామంలో గాని ఎలాంటి పథకాలు అందక కేంద్ర ప్రభుత్వ%శీ% అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకంలో కూడా ఎలాంటి లబ్ధి చేకూరే అవకాశం లేదు తమ భూములు సాగు చేసుకోవాలనుకున్న



ఏదన్నా కుంటలో చెరువులో నీటి కట్టలు కట్టాలన్న భూమిలో వరంసాళ్ళ కట్టలు కట్టాలన్న నిర్మించుకోవాలన్నా ఇలాంటి అర్హులు కారు వీరందరికీ ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డులు లేవు కావున ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఎన్నో మార్లు ఈ ప్రాంత ప్రజలకు రైతులకు అవకాశమున్న వ్యవసాయ పనిముట్లు వ్యవసాయ అనుబంధ పథకాలు అందుబాటులకు తీసుకురావాలని ఫిర్యాదు చేసిన ప్రభుత్వ యాప్ లో లాగిన్ కావడం లేదు అధికారులు కూడా ఏమి చేయనట్లు మా దగ్గర ఏముందండి ఈ యొక్క పథకాలు ఈ యాప్ లో రావడం లేదు కాబట్టి మేము ఏమి చేయలేము అని చేతులెత్తేయడం జరిగినది దయచేసి ప్రభుత్వ అధికారులకు వివిధ శాఖలకు తెలపడం ఏమనగా ప్రస్తుతము పత్తి అమ్ముకోవాలంటే కొనుగోలు కేంద్రంలో స్లాట్ బుకింగ్ అని కొత్త పథకం చేకూరడం జరిగింది కాబట్టి స్లాబ్ రైతుకు రానప్పుడు ఆ పత్తి ఎవరికి అమ్ముకున్నాలే దళారులను బట్టి తక్కువ ధర గమ్ముకొని నాశనం అయ్యే పరిస్థితి రైతు జీవితం ఏర్పడుతుంది ప్రభుత్వమేమో సిసిఐ ద్వారా ఎనిమిదివేల ఒక వంద పది రూపాయలు కొనుగోలు చేస్తే ప్రైవేట్ వారేమో 4000,5000, 6000 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు క్వింటల్ వెంబడి 3000 రైతు నష్టపోయే పరిస్థితి ఏర్పడ్డది ఈ యొక్క బాధ ఎవరికి చెప్పుకోవాలో ఏం చేయాలో అధికారులు గానీ అధికార పార్టీలు గానీ సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వహిస్తున్న సందర్భంగా రైతులు నష్టపోతున్నారు పరిష్కార మార్గం చూపించగలరని భారతీయ కిసాన్ సంగం నారాయణపేట శాఖ కమిటీ సభ్యులు డిమాండ్ చేస్తున్నది రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా, జిల్లా ఉపాధ్యక్షులు శాసమూల బాలప్ప, జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, జిల్లా సహకార దర్శి ప్రభు మిస్కిన్, జిల్లా ఉపాధ్యక్షులు శరణమయ్యప్ప స్వామి, జిల్లా సహకార దర్శి మల్లికార్జున్, ఓబులాపురం మైపాల్ రెడ్డి పటేల్ రంగారెడ్డి, నగర అధ్యక్షులు ఆకుల వెంకటప్ప, ఉపాధ్యక్షులు తగు విశ్వనాథ్ రెడ్డి, గొడుగు లక్ష్మీనారాయణ, పట్టణ కార్యదర్శి ఆంజనేయులు యాదవ్, సింగారం నరసింహులు, తింగనోల బుగ్గప్ప, సంద్రుక లక్ష్మణ్, బాపనపల్లి రాము, తదితరులు పాల్గొని జిల్లా కలెక్టర్కు గాని స్థానిక ఎమ్మెల్యే పరిణికా రెడ్డికి జిల్లా మంత్రివర్యులు వాకిటి శ్రీహరి గారికి జిల్లా వ్యవసాయ అధికారి కి గాని జిల్లా సీసీఐ అధికారులకు గాని పత్తి కొనుగోలు వ్యాపారస్తులకు గానీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అధికారులకు గాని ఫిర్యాదు చేస్తున్నారు.

## శిల్పారామములు చేనేత హస్తకళ కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శన

శేరిలింగంపల్లి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి): మాదాపూర్ శిల్పారామం లో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ 2025 సందడిగా సాగుతుంది. ఇండస్ట్రియల్ ఎక్స్టెన్షన్ కాటేజీ, గవర్నమెంట్





అఫ్ గుజరాత్ గుజరాత్ రాష్ట్రం నుండి విచ్చేసిన 80 చేనేత హస్త కళాకారులూ చేనేత హస్తకళా కళాకారులు తమ ఉత్పత్తులను సందర్శకుల కోసం అందుబాటులో ఉంచారు. అద్దాల సంచులు, బట్టలు, చీరలు, కాచ్వర్క్ చేసిన చీరలు,డ్రెస్ మెటీరియల్స్,చెక్క తో తయారు చేసిన గృహాలంకారాలు,మడ్ మిర్రర్ వర్క్, పటోళ్ల చీరలు,తంగలియా చీరలు,చున్నీలు, బ్లాక్ ప్రింటింగ్ మెటీరియల్స్ సందర్శకులకు పది రోజుల పాటు అందుబాటులో ఉంటాయి. కుమారి పూజిత బందులు బృందం భరతనాట్య ప్రదర్శన,వర్ష పాండా బృందం ఒడిసి, సుచిస్మితా బృందం దాండియా నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి.

## తెలంగాణ జాగృతి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా బండారి మహేందర్ ముదిరాజ్ నియామకం

సికింద్రాబాద్, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాష్ట్ర కార్యవర్గం, జిల్లా కమిటీలు, నియోజకవర్గ కమిటీలను ప్రకటించారు. ఈ క్రమంలో సికింద్రాబాద్ సీతాఫల్మండికి చెందిన సీనియర్ నాయకుడు బండారి మహేందర్ ముదిరాజ్ ను గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూ కవిత నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు త్వరలోనే హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా కమిటీలను ఏర్పాటు చేసి, భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తాం అని తెలిపారు. అదేవిదంగా నా మీద నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన పెద్దలకు, ముఖ్యంగా అధ్యక్షురాలు కవిత కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని బండారి మహేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు.



## రాజన్న హుండీ ఆదాయం రూ.2 కోట్ల 19 లక్షలు

మొదటిపేజీ తరువాయి..

ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్ గడ్ రాష్ట్రాల నుంచి వేలాది మంది తరలివస్తారు. ఆలయంలో స్వామి వార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. కోడె మొక్కులు చెల్లిస్తారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్?రెడ్డి 2024 నవంబర్? 20న శంకుస్థాపన చేశారు. తొలి విడతలో రూ.76 కోట్ల నిధులు మంజూరు చేయగా పనులు జరుగుతున్నాయి. అలాగే మూలవాగు బ్రిడ్జి నుంచి రాజన్న ఆలయం వరకు రూ.42 కోట్ల నిధులతో 80 ఫీట్ల రోడ్డు వెడల్పు పనులు చేపడుతున్నారు. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా డెవలప్? చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

## సీఎం రేవంత్‌తో నారా రోహిత్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

నారా రోహిత్.. శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తన వివాహానికి రావాలని సీఎంను ఆహ్వానించారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నారా రోహిత్ – శిరీషల వివాహం ఈ నెల అక్టోబర్ 30న హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ వివాహ వేడుకలను ఏకంగా నాలుగు రోజుల పాటు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు నారా కుటుంబం ఏర్పాట్లు చేస్తోంది. అక్టోబర్ 25న హల్దీ వేడుకతో పెళ్లి సంబరాలు మొదలవుతాయి. అక్టోబర్ 26న సంప్రదాయబద్ధంగా పెళ్లికొడుకు కార్యక్రమం జరగనుంది. అక్టోబర్ 28న మెహందీ వేడుక, 29న సంగీత్ నైట్ నిర్వహించనున్నారు. చివరగా, అక్టోబర్ 30న రాత్రి 10:35 గంటలకు శుభ ముహూర్తాన రోహిత్, శిరీష ఒక్కటవ్వనున్నారు. ఈ వేడుకకు సినీ, రాజకీయ రంగాల నుంచి పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు – భువనేశ్వరి దంపతులు పెద్దలుగా ఈ వివాహ వేడుకలో పాల్గొననున్నారు. రోహిత్, శిరీషల పరిచయం వెనుక ఒక ఆసక్తికరమైన నేపథ్యం ఉంది. వారిద్దరూ కలిసి నటించిన 'ప్రతినిధి?2' సినిమా షూటింగ్ సమయంలోనే స్నేహం ఏర్పడింది.

## అంగన్‌వాడీ కేంద్రాలకు సక్రమంగా సరుకులు

మొదటిపేజీ తరువాయి..

సమావేశం నిర్వహించారు. పాలు, గుడ్లు, పప్పు, మంచి నూనే, బాలామృతం, మురుకులు, బియ్యం



సరఫరాపై జిల్లాల వారిగా మంత్రి సీతక్క సమీక్ష చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో అమలవుతున్న పథకాల ప్రగతిని మంత్రి సీతక్క సమీక్షించారు. పలు జిల్లాల్లో సరకుల సరఫరా ఆశించిన మేర లేకపోవడంపై కాంట్రాక్టర్లపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో మాదిరిగా సరకుల సప్లైయర్స్ వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సరకుల సరఫరాలో అలసత్వం వహిస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆజ్ఞాపించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకారం అందించడంలో రాజీ పడేది లేదని మందలించారు. లబ్దిదారులకు అసౌకర్యం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హుకుం జారీ చేశారు. చిన్నారుల సంరక్షణ విషయంలో అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క దిశానిర్దేశంచేశారు. చిన్నారులు అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన సమయం నుంచి వారు వెళ్లే వరకు సిబ్బంది బాధ్యత వహించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్ కనెక్షన్, తాగు నీటి సదుపాయం, టాయిలెట్ సౌకర్యాల కల్పన పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని మార్గనిర్దేశర చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య, హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెల కనీసం ఒక చిన్నారి చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు మంత్రి సీతక్క. ప్లే స్కూళ్లకు ధీటుగా అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయనే భరోసాను త ల్లి ద ం డ్ ు ల క ు కల్పించాలని మంత్రి సూచించారు. జిల్లా అధికారులు ప్రతి నెలా ప్రోగ్రెస్ రిపోర్టులు ప ం ప ి ం చా ల ని ఆ జ్ఞా ప ి ం చా ర ు. అంగన్వాడీ సిబ్బందికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణ ఉండాలని సూచించారు. ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి బాల్య వివాహాలు జరగకుండా చూడాలని దిశానిర్దేశర చేశారు. ఈ సమీక్షలో మంత్రి సీతక్కతోపాటు ఆ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా, తదితరులు పాల్గొన్నారు.

## సాహితీ ఇన్‌ఫ్రా ఆస్తులు ఈడీ అటాచ్

మొదటిపేజీ తరువాయి..

డైరెక్టర్ పూర్ణచందర్‌రావుతో పాటు కుటుంబ సభ్యులపై మనీ లాండరింగ్ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ సంస్థ ప్రీ లాంచ్ ఆఫర్ పేరుతో బాధితుల నుంచి రూ.842 కోట్లు వసూలు చేసినట్టు అధికారుల దర్యాప్తులో తేలింది. రెరా, హెచ్ఎండీఏ నుంచి ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టినట్టు వెల్లడయింది. రూ.216.91 కోట్లు నగదు లెక్కల్లో చూపలేదని అధికారులు తెలిపారు. కస్టమర్ల నుంచి వసూలు చేసిన డబ్బుతో.. కంపెనీ డైరెక్టర్లు స్థిరాస్తులు కొనుగోలు చేసినట్లు ఈడీ గుర్తించింది. ఇప్పటివరకు ఈడీ161.50 కోట్ల ఆస్తులు సీజ్ చేసింది. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతుందని.. లక్ష్మీనారాయణ, పూర్ణచంద్రరావు జైలులో ఉన్నారని అధికారులు వివరించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industri
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967